శ్రీగురుభ్యోన్నమః

గురుధర్మసారావళియను

అద్వైతకీర్తనలు.

ఇది

శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి

శిష్యపరంపరలో నొకరైన

చుండూరు రాఘవయ్యగారిచే

రచియింపబడిన

తత్వకీర్తనలుకొన్నియును

తొల్లింటి పెద్దలచే రచియింపబడిన

తత్వకీర్తనలుకొన్నియును

రాగతాళములతోడ

చక్కగా పరిశీలించి

వె. నా. జూబ్లీముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపబడియె.

మొదటికూర్పు ౧౦౦౦-కాపీలు

౧౮౯౧-సం॥ డిశంబరునెల ౧౪-తేది

దీనివెల ౩-అణాలు.

సద్గురుశిష్యపరంపర.

నందిమండలక్షేత్రం కందిమల్లయపల్లెగ్రామనివాసరూపులయిన శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకున అవతారస్వరూపులయిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి పుత్ర పౌత్రులయిన శ్రీ యీశ్వరమ్మవారి శిష్య గురిమెళ్లగ్రామనివాసులయిన తిరుపిదిబాబయ్యగారు శిష్యులు పొదిలెసీమలోచేరిన గుండ్లసముద్రగ్రామనివాసు అనేక చైతన్య సంరక్షకులయిన శ్రీవేమా లక్ష్మణాచార్యస్వాములవారు వారిశిష్యులు అనగా శేవానశేవకుండు . రుజిల్లా-వంగవోలుతాలూకా సంతనూతలపాటి గ్రామసులయిన చుండూరు రాఘవయ్యగారిచే రచియించి ప్రపంబడెను.

ప్రకటన.

ఈమోక్షగ్రంథమును మోక్షాపేక్షగలిగి వలయువారలు చెన్నపట్టణం వరదాముత్తియప్పవీధిలో నెం.౧౧ గృహములో సదా విక్రయింపబడును.

విషయసూచిక.

శ్రీగురుభ్యోనమః.

గురుధర్మసారావళియను

అద్వైతకీర్తనలు.

—*(యాగంటి లక్ష్మప్పగారుజెప్పిన కీర్తనలు)*—

౧—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఎంతపాపికర్మినో యేపూర్వమునశివ -
చింతశాయనికర్మిజీవుండనైతిఁ ॥

చరణములు.

మొదలుకష్టంబైనమురికిగర్భమునందు - ఉదయించినాదేహమిదియెగాద । వదగిమలమూత్రముల ఉనికిపట్టైనట్టి - ఇదియెప్రత్యేక్షనరకంబులివియుగాద ॥ ఎంత ॥ నెట్టణంబునసతులు నెలనెలకు నొకసారి - ముట్టురక్తముజూచిముట్టరోసి । అట్టియాచండాలిశుక్లరక్తంబలసి । ఇట్టైననాదేహమిదియెగాద ॥ ఎంత ॥ ఒడలు బహుయోనికూపములందు - ఎడలిచేదుఃఖములకుడచికుడచి । కడకర్మినైతియాగంటి నండయదేవ - ఎడబాయకనన్నుయేలుకోస్వామీ॥ ఎంతపాపకర్మినో॥

౨—రాగంకేదారగౌళ.

పల్లవి.

పోయకాలమువృధపోకలైజనులారపవుపాయమునశివునెరిగెదరుమీరు॥

చరణములు.

కలిమిలేములచేతఘనచింతనలచేత - కలహమ్ములచేత హంకారంబుచేతఁ । కులమదంబులచేతకూహకంబులచేత - చలముచేతను కుజనసంగంబుచేతఁ ॥ పోయ ॥ ఒట్టియాశలచేతవైభవంబులచేత - పట్టుపసలేనిదుర్భామినులచేతఁ । చుట్టపక్కముచేత సుఖదుఃఖములచే

త - గట్టైనమోహాంధ కారంబుచేతఁ ॥ పోయు ॥ బలుమతంబులచేత బహుచింతనలచేత - బలమైనసంసారబంధంబుచేతఁ । దలపయూర్ధం టిగురుతత్వయుక్తంబైన - దెలియగాలేనిసందేహంబుచేతఁ ॥ పోయు కాలమువృధపోకలై జనులార ॥

౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఏటిశైవముమరియు యేటివైష్ణవ మతము ।
ఏటిఆచారంబు యేటిమార్గములు ॥

చరణములు.

బొంకకనుసత్యంబుపోనియ్యకెప్పుడును - అంకింప జిహ్వకును అదియెశుద్ధి । శంకలేక దానంబు జేయుటకుతగినట్లు - బొంకకను చేతికిని బూన్పుటేశుద్ధి ॥ ఏటి ॥ పరసతులనుచూచిపట్టరాదనిహెచ్చి - స్థిర ముగనిలచినదెహశుద్ధి । నిరతమునుచాడియునునిందయును శాయకన స్థిరకాలమున్న దేచిత్తశుద్ధి ॥ ఏటి ॥ పంచేంద్రియములనుపారనియ్య ప్పుడును - మంచితనముననిలుపుమనసుశుద్ధి । ఎంచియాగంటీశు నెన శ్రీపాదాంగమున - అంచెరిగిపూజింప ఆత్మశుద్ధి॥ఏటిశైవముమరియు ।

౪—రాగం కేదారగౌళ.

పల్లవి.

సతుల మోహముచేత సతమతముగాకఁ ।
మతముదెలసినయట్టి మనుజుడెయోగి ॥

చరణములు.

చందనగందులమెరుపుజిమిరికుచములచూపు - కుందనపుబ గారుకుండలనబోక । కందువతోఅవివృమ్మిత్తెకాయలుగభావించి - పొ దుకోరకయున్న పురుషుడేయోగి ॥ సతు ॥ బెదరిచూపులచెలియపె విమాంసపుతునక - తుదలేనిమధురంపుదొండపండనక । గడుముకొ అవివేపకాయలుగభావించి - చదరకుండినయట్టిసరసుడెయోగి॥ సత కలికికిన్నెరస్త్రీకాంచివాటముచూచి - కలనైనఅవితెల్లకలువలనబా

కులహీను అవినత్తగుల్లలుగ భావించి చెలగియాగంటి గుహచేరు జెయోగి ॥ నతుల ॥

౫—రాగం ముఖారి రూపకతాళం.

పల్లవి.

మంటిదిరయిదిబొమ్మ - నీమనసు దెలసుకొమ్మ ।

అనుపల్లవి.

ఎంచకపంచభూతములై దుయేపుచున్నవియంత వారికిని ॥మంటి॥

చరణములు.

ప్రపంచమంతయుజెందె పరమాత్మునిమదిలోనమ్మి - విపరీతముగవిరూపాక్షునిగని అపరంఅపరంఅపరాధనుడీ ॥ మంటి ॥ నిత్యముగాదిదినుమ్మి నిటలాక్షునిమదిలోనమ్మి - సత్యముతప్పకచానక్రబతికెవు నిత్యసంపదనిలకడకనుమి ॥ మంటి ॥ గురుపుత్రులగనుగొనుమి మదిగుకుతెరిగిశరణనుమి - విఠివిగశరణులపొడకనినప్పుడె శరణు శరణు శరణార్తియనుడీ ॥ మంటి ॥ నవదరవాజులపేట నిటలాక్షుడు నిలచినకోట-వాటముగ శ్రీయాగంటీశుడు నేటుగనిలచిననిర్మలబాట ॥ మంటిదిర॥

౬—రాగం భైరవి అటతాళం.

పల్లవి.

చెలిమిచెప్పెదబుద్ధిచేకొనినీదు చలనముడిగింపవేచిలుక ।

అనుపల్లవి.

కులములో వైరంబుకొరగాదుమిక్కిలి గూడువెళ్లకయుండుచిలుక ॥

చరణములు.

చింతలన్నియుమానిచెలరేగియాశివ చింతమీదనెయున్నచిలుక । వింతచదువులుచదివి విడువకనుయామీద వేదాంతములుచదుపుచిలుక ॥ మంతనంబుననుండిమతిచెడియిలబుట్టి మరులుకొనిపోకువే చిలుక । పంతగాండ్లనుగూడిప్రతియాశలకుబారి పట్టుబడిపోకువేచిలుక॥ చెలిమి॥మెట్టుమెట్టుననుండిమీదులకు మీదైనమీదికొమ్మలనున్నచిలుక । గుట్టుతోయామీదకుదురుకొనియాదిగువ కొమ్మలకురాకువేచిలుక । పట్టిముట్టగరానిబట్టబైటను తేనె పండుపండిననోర చిలుక । పట్ట

పసలేనిదుర్భాగ్యములకెమ్మోవిపండ్లకునురాకువెచిలుక ॥చెలి॥ పరికించి పంచశరుపట్టులనుబడకయా గురితోడనేప్రొద్దుచిలుక। భరితముగవెన్నెలబైటపంజరములోప్రాణపదమైయ్యున్నచిలుక । గురుడైనయాగంటిగురుపాదములునమ్మియాగురిగడచిరాకువెచిలుక । సిరులుమాయనితెలసిజీవగుణమనియెరిగిమరుమేతలకురాకుచిలుక ॥చెలిమి॥

౭—రాగం ధన్యాసి తాళం రూపకం.

ప ల్ల వి.

సంసారైతెమాయనుతనలో సంశయముడిగుంటె ।

అ ను ప ల్ల వి.

హంసస్వరూపంబాత్మలోగూర్చి ఆనందముతోనుంటె ॥

చ ర ణ ము లు.

సాధకమునగురుబోధకుతిరుగుచు గాధలబడకుంటె । మోదముతోమృదునాదంబనితాక్రోధరహితుడైతె ॥సం॥ మధురామృతపానముచేయుచుమనసుపదిలమైతె। చదరకదహారాకాశమందుగుణశాంతమొందియుంటె ॥సం॥ సుగుణముభజియించుచుతనలోత్రిగుణములుడిగుంటె। అగణితశివయోగానందాబ్ధిలో ఆడుచునెపుడుంటె ॥సం॥ నిగమ గోచరునినీరజయుగమం దభినుతింపుచుంటె । తగులుడిగీషణత్రయములనంటక తనుతాదెలసుంటె ॥సం॥ ఎడబడకెప్పుడుషడులింగార్పణ మెఱుకగలిగియుంటె । కుడియడమనుశివపంచాక్షరములునుడువుచుతావుంటె॥సం॥ తడయకపవనుడునడిత్రోవనుజనితస్మయమందుంటె । కడువేగమె శ్రీయాగంటీశుని కరుణగలిగియుంటె ॥సంసారైతెమాయనుతనలో॥

౮—రాగం భైరవి అటతాళం.

ప ల్ల వి.

సతతంబుమదిలోనశాంభవిముద్రచే శంభునారాధించుచిలుక ।

అ ను ప ల్ల వి.

ప్రతిలేనికైవల్యపదవిసిద్ధించునె ప్రతిదినానందమైచిలుక ॥

చ ర ణ ము లు.

భువిమీదజీవుడై పుట్టుచునుఅదియానకవగూడబోకువెచిలుక।

భవములనుపొందక పరమాత్ముడగుగురుని పదపద్మములునమ్ముచిలుక ॥ సత॥ సవిశేషత్రివిధప్రసాదమంత్రముగ్రోలి సాధించిమనవలెనెచిలుక। అవిరళంబుగఆత్మఆకాశమునగూర్చి అన్నిచింతలుమానుచిలుక ॥సత॥ పరగడెబ్బదిరెండువేలనాడులలోన పంజరంబుననున్నచిలుక । అరయు దీనికితొమ్మిదైనరంధ్రంబులై అన్నిటికివకతలుపుచిలుక ॥సత॥ గురుతైనసర్వాంగకోలదిముప్పదిమూడు కోట్లరోమంబులేచిలుక । దరులురెండైనట్టిదంతవజ్రపుతలుపు తలవాకిటలోనుచిలుక ॥సత॥ నిరతమునునిమిళితానేత్రముననాసాగ్రనిష్టపెనుగుచునుంచుచిలుక । గరిమెచంద్రార్కులరగంటిసద్భావమున కదలకనుమెలగవెచిలుక ॥సత॥ పరగనంతర్లక్ష్యబాహ్యదృష్టికమై పరగతేజోరాశిచిలుక । భరితుడగుయాగంటిపతిదయనుఆనందపదవిచేనొందవేచిలుక ॥సతత-బుమదిలోన॥

౯—రాగము అసావేరి ఏకతాళము.

వాడవాడచెలియలెల్లజోడుజోడుకూడుకొని మంచినీళ్లభావిలోనుముంచులాడగ ॥ మంచినీళ్లభావిలోనుయెంచరానిచెట్టుబుట్టె యెంచిచూడుచెలియలారయేమిచోద్యము ॥ కొంచమైనకోరకరాదులక్షలైన విరువరాదు పంచనున్నబల్లిపిల్లబండిమ్రింగెర । పంచనున్నబల్లిపిల్లబండిమ్రింగెనంటచూస్తె పొలముతిరిగెపెద్దమేకపులినిమ్రింగెర ॥ పొలముతిరిగెపెద్దమేక పులినిమ్రింగెనంటజూస్తె కాంతతిరిగెకోడిపుంజు రోలుమ్రింగెర ॥ కాంతతిరిగెకోడిపుంజురోలుమ్రింగెనంటజూస్తె వూరుతిరిగెపందికూనగమినిమ్రింగెర ॥ వూరుతిరిగెపందికూన గమినిమ్రింగెనంటజూస్తె వూరివెనకరావిచెట్టుపుడతమ్రింగెర ॥ వూరువెనకరావిచెట్టు పుడతమ్రింగెనంటజూస్తె కాకులరచిచుక్కలన్నికలియమ్రింగెర ॥

౧౦—రాగము కల్యాణి చాపుతాళము.

పల్లవి.

తల్లికినినివునుతుడవందురుధరణిలోప్రఖ్యాతిగ ।

అనుపల్లవి.

తల్లికినినివుమొగుడవందురుతత్వమెవరికితెలియదు ॥

చ ర ణ ము లు.

తల్లితండ్రివి లేనివాడవు దైవమేనీవందురు । కల్ల గాదిదినిజము గ యాగంటిరాయకృపానిధే ॥తల్లి॥ కొడుకుకొడుకుకుబుట్టి లేదట కొడుకు గురు తేమెరుగవు । కొడుకుతల్లికిమొగులుఆర్గురుకోరిమి సేవింతురు । కొడుకుతండ్రికిపుట్టలేదట కొడుకులోనె వుంటివి । కడు చిత్రమిదేవి యాగంటిరాయకృపానిధే ॥తల్లి॥ తల్లితండ్రికిసుతుడవై మొగనాలివై పడినుంటివి । ఆలికొరకై క్రిందుమీదుగ అదనుచేతన పడితివి । ఆలు మొగనికి యెగ్గులేదని అర్థమెవరికితెలియదు । కామితె ఫలదాయకా యాగంటిరాయకృపానిధే ॥తల్లి॥ మామకును పెండ్లామని స్తివి మామ కల్లుడవైతివి । మామకూతురుచేసుకొంటివిమంచివికనీ వావులు । మామబంటుగ చేసుకుంటివిమామకునుబంటైతివి।కామితఫలదాయక యాగంటిరాయకృపానిధే ॥తల్లి॥ వరుసపంచాష్టకముచెప్పిన వానినర్థమునడిగిన । వరుసతోనెరజాణతెలశితెవాడెలిష్టవధానిర । స్థిరముగయు నుగుభావన తెలశినతడెధీరుడు । కరుణకోరికలిత్తురట యాగంటిరాయ కృపానిధే ॥తల్లికిని॥

౧౧—రాగము కల్యాణి అటతాళము.

ప ల్ల వి.

రాల్లకుమ్రొక్కే రు-క్రమముతప్పి-రాల్లాకుమ్రొక్కే రు ॥

అ ను ప ల్ల వి.

రాల్లకుమ్రొక్కే రు-వరుసదప్పి-రాల్లాకుమ్రొక్కే రు ॥

చ ర ణ ము లు.

మెదలేటిలింగమునుడివిదెలియలేక - మెదలనిలింగముమెడగట్టుక । కదసినాదుబిందుకళలచెలంగేటి - కదలికప్రాణలింగాముగానక ॥రాల్లాకు॥ జీవుడాడుకడతేరిచేరినచోటేది జీవుడెప్పుడుయుండుభావమేది । జీవాత్మపరమాత్మజేసినప్రకృతియె తావునయుండేటితత్వాముగానక ॥రాల్లాకు॥ వస్తువుతనలోనవనరొప్పుచుండగ విస్తరించిచాలవెతకినట్లు । మత్తులైజనులెల్లమాయకులోనైరి వస్తువుయాగంటివరయోగిగానక ॥రాల్లాకు॥

అద్వైతకీర్తనలు.

౧౨—రాగము నాదనామక్రియ అటతాళం.

పల్లవి.

౦టెనడుమసూటున్నదిదాటేవారికి - నదిదాటేవారికి

చరణములు.

రెండుసంగడికాయలుగట్టుక రేవుకుతిరిగేదేమిటికి । రెండుజ్యోతులుముట్టించుకొని మెలుగుచుపదరఆవలికి ॥రెంటి॥ చీకటిచింతలలో పలదొంగలభయమున్నదిమనకందరికి । గురుసూత్రంబనెగుదపదీసుకొని గదము పదరఆవలికి ॥రెంటి॥ లింగంపల్లెపాలిమేరదాటితెదొంగభయములేదందరికి । సంగతిగమనయోగంటీశుడుసర్వముదెలిపెమనందరికి॥ రెంటెనడుమసూటున్నదిదాటేవారికి ॥

౧౩—రాగము నాదనామక్రియ చాపుతాళము.

పల్లవి.

దినమెమరణమనితెలియుడి ।

అనుపల్లవి.

మనుజులతనువుకుజీవికితగులాయగాక - తానెవ్వరోతనవారెవ్వరో॥

చరణములు.

పుట్టెబూరగమానుపూచికాచిలెస్స - పువ్వులుకొమ్మలుకదలగను । కొట్టనగాలికితొడిమిప్రూడిపోతె - చెట్టుతోవకమాటచెప్పిపోయెన ॥దిన॥ నెట్టానఅడవిలోరట్టుగుట్టులనడుమపెట్టెనెవకయోగప్రేమతోను । గట్టిగయోగలుతేనెతాగిపోతతెట్టెతోవకమాటచెప్పిపోయెన॥దిన॥ వత్తితోడనూనెవనరొప్పగబోశి - వత్తికైనజ్యోతివెలిగించగ - వత్తితోనెనూనెవడశిపోవుటెకాని - వత్తితోవకమాటవరుసదెలిపెనా॥దిన॥ గాలికంపదెచ్చి గూడెంటనేబెట్టి గూటిలోపలరెండు గుడ్లుబెట్టి । గుడ్లు అలసిపిల్లలెగశిపొయ్యేవేళ గూటితోవకమాటచెప్పిపోయెన ॥దిన॥ కాలకారణమునకాలుడుగొన్పోగ యీలాగుయేగంటియోగునితో । వాలాయముగనుసదిలిపోవుటెకాని ఈలాగుబొందికియెటులుగెల్పెనా॥దినమె॥

౧౪—రాగం ధన్యాసి అటతాళం.

పల్లవి.

వాశిగయిలలో రేచక పెద్దల దూషించకయుంటె ।

అనుపల్లవి.

శేషశయనకుసతతముప్రియముగ సంధ్యసలిపినట్టె ॥

చరణములు.

దోషపుచ్చిపరహింసలుజేయక ఆశపడకయుంటె । దేశములో శబాసనిపొగడిన కాశికిపొయినట్టె ॥వాశి॥ వెసగదప్పికొనివచ్చినవారల కసురుకోకయుంటె వసుధలోపలను వేయుసలింద్రలుపోసగబెట్టినట్టె ॥ వాశి॥ అసులుసులై యాకలిగొన్నర్థుల కసురుకోకయుంటె । షడ్రసాది బహురాజాన్నంబులుచాలబెట్టినట్టె ॥వాశి॥ భక్తిభావమునబాగుగమనసునబంధించుకయుంటె ॥ ముక్తిమార్గమునపేక్షకులతివిరక్తుడైనట్టె ॥ వాశి॥ సతులజూచికనుసైగలుచేయకమతిగలిగియుంటె । వ్రతలుమానిదుర్వ్యసనములుడిగి యతీశ్వరుడైనట్టె ॥వాశి॥ సతతముయోగంటీశునిపాదాశ్రితుడై తావుంటె।అతులితముగబహు అనంతభూషణములలంకరించినట్టె ॥వాశి॥

౧౫—వచనము.

వ్రతమేవిధమునఆచరింతురో యేవ్రతమునకుశంభుడుప్రియుడో। వ్రతశబ్దంబునకర్థంబెటువలె వ్రతులునుమాకికదెలుపరయా ॥ మంత్రపిండమేవిధమునఆయును మాంసపిండమేవిధమునగతిబాశను । మంత్రరాజనంకర్థంబెటువలె మంత్రచింతనంబేలాగో।మంత్రంబేరీతినజపియింతురొ మంత్రార్పణఅభవునికెట్లాయనో । మంత్రసిద్ధులై మహిలోవెలసినమాన్యులుమాకికదెలుపరయా ॥ వ్రత ॥ ఇష్టముప్రాణముభావముదెలసిన - హృదయంబెచ్చటబాయుకనుండును - అష్టదళకమలంబెక్కడ ఆనందంబేరీతినగలుగునో - అష్టాంగంబులలక్షణములనుసర్వాలింగసంధానత్వంబును - అష్టతనుపుగుణములుయెడబాశిన అరుహులుమాకికతెలుపరయా ॥ వ్రత ॥ అక్షరములకుమొదటిఅక్షరం - ఆరురేకుల మంత్రం - మందాహోజ్యోతిస్వరూపం - ఆరారులుమీరినశివతత్వంబ

ధికులుమాకిక దెలుపరయా ॥ ప్రత ॥ వేదాంతంబులలోనిరహస్యమువే యుకేకు శ వెలిగెటిపద్మము - నానుబిందుకళలుండేతావులు నవచక్ర స్థానంబులను-ఆదిత్యానలచంద్రమండలము ఆత్మత్రయమును కుండలి విధమున - భేదంబెరిగిశివైక్యత నొందిన పెద్దలుమాకిక దెలుపరయా ॥ ప్రత ॥ శైవసప్తకంబనగనెటువలెషడుస్థళంబులు అవియెవ్వనంటివి - షడుర్మ్యులనగ అవియేవి - శైవంబులలోనిరహస్యము - సద్వివేకులై శ్రీయోగం శిగురుకృపచే - భావసిద్ధులెభువిలోవెలసిన ప్రజ్ఞలుమాకికదె లుపరయా ॥ ప్రత ॥

౧౭—మేలుకొలుపు.

శివశివమోసపోతిని ॥ మోసపోతిసదాశివుని నే మోదమలరగ పూజసేయుకశివపడియీషణత్రయముల అంటిదిరుగుచునూ ॥ శివశివ మోసపోతిని ॥ మనసునను పంచాక్షరనియోతి మంత్రమలవడ లేకజన్మా కు - ఎనసియేహ్యాంఖు వగలపలుకుల స్నేతలుబెట్టుచునూ ౹ దినదిన బి లాగుజపపు మడీనరసికునాత్మనమ్మక - మునసిమోహావార్ధిలోపల మును సగపాలాయెర్ ॥ శివశివమోసపోతిని ॥ నిష్ఠతోనీపాదయుగళము నిర తమునుమదినమ్మనేరక - అష్టపాశముల నెరిప్రకృతియు ఆశ్యలమెచ్చుచు నూ ౹ కష్టపడియీమోహాశీవుడు కాలమానముకొలది దెలియక - నష్ట మగుశత కాలమెల్లనునడి పంయోగతినా ॥ శివశివమోసపోతిని ॥ ముద లుముప్పాప్రాణభావము మోదమునతా దెలియకుండిన - పొదలుచేష్టరి వర్గములుతమవరుసవాయువుకు ౹ విదితముగయోగంటిరాయుని విభుని యెప్పుడుదలపనేరక - చెదరియీమోహాబ్ధిశోజనియింపపాలాయెర్ ॥ శివశివమోసపోతిని ॥

౧౮—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఇదిగో భవరోగముల కిలనవుషధములు ౹
ప్రవిమలంబైన శివభక్తులకునెల్లర్ ॥

చరణములు.

శరణునంగముపూర్ణచంద్రోదయమెలిసగ - పరివశమెఆనంద

భైరవంబు । చరమూర్తిపదసేవసంజీవనంబున - ద్గుణనాథుకృపయెుజ
రాంకుశంబూ ॥ ఇదు ॥ కమనీయరుద్రాక్షకనకసింధూరంబు - అమిత
ముగభసిత అగ్నికుమారకంబు । విమలమైనదివ్రతము వీరవిక్రమ రస
ము - రమణీయపంచాక్షరియురసభూపతియు ॥ ఇదు ॥ సతతదాసోహ
నిశ్చయమెుచింతామణి - అతిశివధ్యానమెుఅభ్రకంబు । మతిలోన గు
రునుతియుమండూరమేగంటి-పతిశంభుసేవయేపరమామృతంబు॥ ఇదు॥

౧౫ — మేలుకొలుపు.

శివశివశరణుశరణూ ॥ శరణుశరణుపురాతనులకుశరణుశైవసు
మార్గులకును - శరణునాపవిదూరులకు శివశరణులకునెల్లర్॥ శివశివ॥
మేదరాచన్నయ్యగారికి మల్లికార్జునపండితయ్యకు - నూదరదూడయ్య
మడివలమాచదేవునకీ । పాదతీర్థప్రసాదమందెదు ప్రాణలింగముతా
నునుకభై - మోదముతో శివునందుగలసినమవుళిగయ్యకునూ॥శివశివ॥
కిన్నరబ్రహ్మయ్యగారికిఘనుడుకుమ్మరగుండవిభునకు - కిన్నెరబ్రహ్మయ్య
గారికికేశరాజుకునూ । పన్నగశివవెంకమంచన పండితయ్యకు వడయ
నంబికి - ధన్యుడగు గురుబసవశంకరదాసమయ్యకునూ॥ శివశివశర ॥
పరమశివగురుభక్తవడయలపాదతీర్థప్రసాదమందెదు - పరమశివకవివ
గులకెల్లనుపాదసేవకుడర్ । అరుదుగఆనందముగబసవయ్యకును దాసో
హమార్గము - కరుణనొసగినయట్టియాగంటిగురునకునూ॥ శివశివశర॥

౧౬ — రాగం కేదారగౌళ.

ప ల్ల వి.

అనుదినముపరమకళయెుందులీనంబైన ।
ఘనులకేగాక నినుకననొకరివశమా ॥

చ ర ణ ము లు.

సతతనిర్మలబుద్ధిసమరక్తులరుగూడి-హితపరాత్పరము తామేలె
గుగిపలెనూ । ఇతరమంతటమెులగిఇష్టలింగముజేర - గతిత్రోవనావం
టికర్మికగుపడునా ॥ అను ॥ సకలభువనములందుసంచారియైమనసు -
వికసించిపశ్చమవీథిచొరదు।సుఖదుఃఖములబొందిసోలసియుండుటకాని
అకలంకభక్తినాకలవియేదానా ॥ అను ॥ హరిషించిపంచేంద్రియాస

ర్తిచేబా రలి - మరుకేళి త్రిగుణములుమరచియిపుడు । గురుధ్యానయోగం టిగురు జేరకయున్న - మరిపలుకుఓంకారగురుజేరగలనా॥అనుదినము॥

౨౦—రాగం - కేదారగౌళ.

పల్లవి.

బీజమిడివృక్షంబుపెంపుచేసినయెట్లు ।
తాజేయుసుఖఫలముతాననుభవించురా ॥

చరణములు.

సతులందు శుక్లంబు సంయుక్తమైనపుడె - కితకర్మఫలమజుడు కెరలిరాసెరా । మతముగానకజీవిమగ్నుడై చెడిదేహి - సతతంబుకలిమికినిచాలచింతించురా ॥ బీజ ॥ హేతుగతకారణముహీనమైతనలోన- భూతాదిపంచకముబుద్ధిచదర । భ్రాంతిపడిపరధనభ్రాంతిప్రపంచునకు - ఏతీరునాగురుడుయొసగుసౌఖ్యములూ ॥ బీజ ॥ నీతుమార్గమునడదునీరజాసనుకైన - వాటమగుస్వర్గంబువచ్చుపోవు । పాటించిహృదయాబ్జపంక్తులనువిహరించు - నాటకుడుయాగంటినాథుగనుమనసా ॥ బీజ ॥

౨౧—రాగం-కేదారగౌళ.

పల్లవి.

ఇదినమ్మరాదుమనమెన్నటికినీ । పదిలంబుగాదు యీపాతకిఫుకొంప ॥

చరణములు.

ఎనసిక్రీడించేటి ఎముకలెవాసాలు - పెనుగొన్ననరములె పెండెకట్లు । పైనున్నచర్మంబుపైకప్పడంబిదియు-మొనసికట్టిన మలమూత్రముల కొంపా ॥ ఇది ॥ వాకిండ్లుతొమ్మిది వరుసతోదీనికి - ఆకండ్లుదప్పలు అనుదినంబు । మూకలై కొలిశేటి ముచ్చులేడ్గురుసుమ్మి - చేకొన్నజీవికిచరసాలకొంపా ॥ ఇది ॥ సారంబులేనిసంసారమెసంకిళ్లు - భారంపుకర్మమేపై కావలి । ఈరీతియాగంటి యీశుగానగలేక చేరకనుతిరిగేటిసిద్ధాలికొంపా ॥ ఇదినమ్మరాదుమనమెన్నటికీ ॥

౨౨—రాగం కేదారగౌళ.

పల్లవి.

అనుదినముపరమకళ్యాణవిశ్వామంతయును ।

కను తేజయిన్నలింగము తానెకాదా ॥

చ ర ణ ము లు.

కలితచిన్మయమగుచుకమలంబునందుని - ర్మలసోమసూర్యాగ్ని మండలమునన్ । అలరుతత్త్వపరమాణుసూక్ష్మద్వార - జనితజగము లకుప్రకాశంబుతానెకాదా ॥అను॥ అదెకదనీలతోయదమధ్యమనెడిక శ - అదియువిద్యుల్లేఖయనగబరగున్ ।అదియునీవారశూకాదిసూక్ష్మం బగుట - ఉదితమాహాజ్యోతి ఓంకారమనగన్ ॥అను॥ తలపోశి శృతివి శ్వతఃశ్చక్షుబుతియనుట-గలుగువిశ్వంబెల్ల కన్నులనగన్ । వెలుగులం దులలోన వెలిప్రకాశంబైన కలితమేగంటి గురుకరుణకళతానెకాదా ॥

౨౩.—రాగం కేదారగౌళ.

ప ల్ల వి.

అని తెలియగము క్తిశ్రేష్ఠుడగును।పదియూరుకూటములుంబరగినట్లుండున్ ॥

చ ర ణ ము లు.

ఆధారమగుమూలమాదిత్యవర్ణమై-వేదసంఖ్యలతోడ వెలయు నొకపద్మం । పాదుకొనినందులో పవనాఖ్యుఁడుదయించి - మీదనొక భ్రమరంబునాదరసమీనెన్ ॥అది॥ లింగదేహమునందు బంగారువర్ణ మై - పొంగుచునుఆరింటపువ్వుగలిగుండున్ । రంగుగనందులో చంగ ల్వకోలనుండు - ఇంగితంబుగహంసచెంగుననటించున్ ॥అది॥ మాణిక్య కాంతిచే మణిపూరకమునందు - పూనిపదిరేకుల పువ్వుగలిగుండున్ । కాననములోనొక్క కప్పకాకినిమ్రింగె - మీనములురెండెగసి భానుని హరించెన్ ॥అది॥ పిండాండదేశమున బ్రహ్మాండపురముండు-దండిగపం డ్రెండుమండువులతోడన్ । అండజేరుకఅచటనిండుతేజంబుండు - పం డువెన్నెలబైటకుండలినటించున్ ॥అది॥ గంహ్వారంబైనట్టిజిహ్వాగ్రదే శమున - ముమ్మూలకోనలోయిమ్ముగలదు । హమ్ముకొనిపదహారు తమ్మి రేకులమీఁగ - ఘుంఘుమనుచుపకయింతి సమ్మతినటించున్ ॥అది॥ జోడు కొండలనడుమమూడుద్రోవలుగలవు - జాడదెలిశితెనొక్క మేడగల దు । నాడచూడగనచటమూడుపకటయ్యెను - నీడగనిపకకోతిమూ డునుహరించెన్ ॥అది॥ పాలసాగరములోపరిశిమేడయుగలదు - చాలు

వెయు స్తంభాలచవికెలోపలనూ । కోలాహలంబైన కోదమసింహము గలదు - మేలుయేగంటిగురుమూలమెరిగించెరా ॥అది॥

౨౪—రాగము కేదారగౌళ.

పల్లవి.

ఇగియఖేచరిముద్ర ఇదినిత్యమగును ।
వదిలముగసాధించ బ్రహ్మాంబెయౌను ॥

చరణములు.

చూపునిలచినయపుడె రూపంబుగనుపించు - చూపురూపౌక్యైటితే నాపగనుపించురా । పాపమధ్యమునందు పరంజ్యోతిరూపమై - దీపంబు నుపించుదివ్యపురుషులకూ ॥ఇది॥ అయినమగుచిత్తంబులయము జేసినయపుడె - బయిలులేనట్టినిర్బయిలుగనుపించురా । బయలులోపల వున్నప్రణవంబురంజిల్లు - వేయురేకులకమలవీధిగనుపించురా ॥ఇది॥ సత్తుయనియెంచివత్తిసరసత్వముగజేసి-చిత్తమనెసమురుచేవత్తిముట్టించి । చిత్తమలినముబాపు శ్రీగురునికృపగాను - ప్రత్యేకమేగంటిపతిగానుపించురా ॥ఇదియు॥

౨౫—రాగము కేదారగౌళ.

పల్లవి.

ఏటికేలముప్రతముఏటిసుఖము।మాటనిజముగజిహ్వామరియుండవలదా ।

చరణములు.

అవిరళంబుగపరిపాకవర్జితమైన - వివరింపబొంకుమరివిడువవలదా । భవిచూడరాదనుచుభావమందున్నట్లు - నవిశేషమునపరసతిరుండవలదా ॥ఏటి॥ ఎదటియవగుణములకుయేహ్యాబుట్టినయట్లు - మదికోర్కెలుడిగినెమ్మదినుండవలదా । కొదదీరరతికేళికొల్లలాడినయట్లు - కదసిలింగముమీదకనుగొనగవలదా ॥ఏటి॥ రోసిమలమూత్రములరోతబుట్టినయట్లు - ఆశపరద్రవ్యములఅట్లుండవలదా । కానుమీదనువాంఛకలిగినాయేగంటి - యీశుమీదనుధ్యానమిపుడుండవలదా ॥ఏటి॥

౨౬ — మేలుకొలుపు.

హరహర తేరుఇదుగో॥ తేరయిదుగో ప్రకటముగ తన దివ్యహృదయమునందు ద్వాదశ । నీరజంబున మ్రోగు ప్రణవమునిండియుండగను॥ హర॥ అలరుతనునను తేరుయెందు ఆరుచక్రములందుయిరుసాక - బలిమిగలకుండలియుమీదను పాదుకొనియడిని । నిలచిడెబ్బదిరెండు వేలా నిగమనాడులసంతనంబది - చెలువమమరుగ ప్రాణవాయువుజీనసూత్రమునూ ॥హర॥ పట్టువిడుపులయెందుయింద్రుడు పరగిమనసున వుండు చంద్రుడు - నెట్టుకొనికన్నులనుసూర్యుడు నెళవుమీరగనూ । మింటి వాయువుబ్రహ్మగమనముమీనకేతనుతండ్రిగలడట - ఇట్టిదేవతలుండు స్థళములుయిదిగో దెలియగను ॥హర॥ చెవులుశ్రోత్రముచేతనంబులుచక్షుమధ్యసుషుమ్నాళము - రవియుమించినస్ఫటికవర్ణము రంగమంటపము । స్తవముచేయనువశముగాదిది చాలయూర్ధ్వమండలంబుల-భవుడుయాగంటీశుమెలగే భావపుష్పకమూ ॥హరహర తేరుఇదుగో॥

౨౭ — రాగం ముఖారి-ఆటతాళం.

పల్లవి.

అరయగపూర్వాచార్యులునడచిన అదియెమతముమాకు ।

అనుపల్లవి.

గరిమెతో గురుడొసగిన శివదీక్షకారణంబుమాకు ॥

చరణములు.

దేవులకెల్లను దేవగుపార్వతి దేవితల్లిమాకు । కావుననుమహేశ్వరుడగురుద్రుడుకన్నతండ్రిమాకు ॥ అర ॥ నిరతముభూతిత్రిపుండ్రముదాల్చుటనీమకంబుమాకు । పురహరునేత్రోద్భవరుద్రాక్షలుభూషణంబుమాకు ॥ అర॥ ప్రతిదినమునుశివతత్వవిచారముపరమార్థముమాకు । ప్రవిమలషడ్విధస్తుద్రవ్యముభావార్పణమాకు ॥ అర ॥ అవిరళలింగనివేదితద్రవ్యముఅతిశయమునుమాకు-కువలయముగ యాగంటీశ్వరుడు గురుదేవుడుమాకు ॥ అరయగ ॥

గురువైన యాగంటి లక్ష్మప్పగారు శిష్యులైన చిట్టప్పగారు అరిక్యాకొండ గృహకు తపస్సుకు వెళ్లగ వకనాడు భోజనకాలమందున వీరి మనోనిశ్చయము కనవలెనని యాగంటి ఈశ్వరుఁడు వ్యాఘ్ర రూపముగ వచ్చియున్న సమయంబున లక్ష్మప్పగారు కనురెప్ప చలించి తావు విడిచి వెళ్లగ శిష్యులైన చిట్టప్పగారు పరాకు దెలుపుట.

౨౦—రాగం కేదారగౌళ.

పల్లవి.

అదియేమిగురుడనీవట్లపురికెదవు ।
కౌరవునదిపులిగాదు దేవుడితడనుమీ ॥

చరణములు.

స్నానసంధ్యయునిష్ఠనీమంబులేమాయ - పాయకనునీలోనుపలుకులేమాయరా । మాయకట్టైనునమ్మిమనసులోతెగలేక - అతడువచ్చినయపుడె యట్లపురికెదవూ ॥ అది ॥ మొదటినీమాటేమాయమూలంబులేమాయ - సదమలక్రియలన్నిజాడలేనూయరా । చదివినందుకుమూడులక్షలయాభై వేలు - గ్రంధములుయిలలోనుకొదవుందిగురుడా ॥అది॥ అంగశుద్ధేమాయలింగశుద్ధేమాయ - అంగజపమేమాయలింగమేమాయరా । అంగజుడుయాగంటిఅయ్యవచ్చినయపుడె - అంగకట్టైననమ్మి అట్లపురికెదవు ॥అదియేమిగురుడనీవట్లపురికెదవు॥

౨౧—రాగము పూరికల్యాణి అటతాళము.

పల్లవి.

నేనుపోతానాకుసెల్విమ్మి-ఓలక్ష్మప్ప-నేనుపోతానాకుసెల్విమ్మి॥

చరణములు.

మట్టిలో సిల్వలేకగట్టిజేసుకోనినీవు - అట్టెనిల్వలేకనీవుపారిపోతివి । గట్టిగనీప్రాప్తిగ్లుఘనమోహములచేత - చట్టవిడచేకాలమాయ యేమిచేతుగురుడ ॥నేను॥ గట్టిగనీప్రాప్తిగ్లుఘనమాయమూడులక్షల - ఏభై వేలగ్రంధములుకొదువవున్నవి। ఎల్లనీవుఅల్లజెప్పిఆధారమైయ్యుంటె - మళ్లివచ్చినిన్నుకొంచపోతానుగురుడా ॥నేను॥ రూపములోరూప

మైయ్యితద్రూపమయ్యితానువచ్చి - రూపములోపలివలెవచ్చితాను। రూపములోయాగంటిపతిరూఢినందీశు - ఏపుమీరిన్ను కొంచపోతానుగురుడ ॥నేనుపోతానాకుసెల్విమ్మి॥

గురువైన లక్ష్మప్పగారు పలుకుట వచనం.

౩౦—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఏడవున్నావనుచుఎతుకుదురచిట్ట । మాయలోపడవేరిపోతివిరకొడకా॥

చ ర ణ ము లు.

వట్టిసంధ్యలువార్చివర్లివర్లుచునేను - దిట్టమనెగురునాథుదృష్టిగినవైతిరా । అట్టెఓంకారమనెఐదింటిలోదిరిగి - దిటముదప్పినకుక్కచందమాయబ్రతుకూ ॥ఏడ॥ మూడుసంధ్యలువార్చిమునిగినేపోతినే - వకసంధ్యవార్చితావైపుగపోయెరా । మతితెలసిసుజ్ఞానమండలాపతికలసి - హితవుదప్పితిరిగేటివెతలునాకేలే ॥ఏడ॥ అష్టదళమునలేదు ఆకారమునలేదు - త్రికూటమార్గమునలేదుదివ్యమునలేదు । చపలముగకనురెప్పసోకినప్పుడెనీవు - ఉపముగయాగంటిపతిజూడలేద ॥ఏడ॥

యాగంటిలక్ష్మప్పగారిచెల్లెలు చెప్పినది.

౩౧—రాగం ముఖారి అటతాళం.

ప ల్ల వి.

ఓరిపంచబాణనిన్ను వులికిపాలుజేసినా-నిన్నగ్నిపాలుజేసినా ।

అ ను ప ల్ల వి.

నాటశివుడునాకుప్రాణనాథుడౌటయెఱుగవా ॥

చ ర ణ ము లు.

చిగురుటిల్లుచెరుకుటిల్లుపువ్వుటంబులువెయ్యగా । భోగినీకువెఱచుగానిశివయోగినీకువెఱచునా ॥ఓరి॥ అంగసంగనిన్నుజూచిఅల్కుచుందునుమన్మథ । లింగసంగినిన్నుజూచిలెక్కచేయవచ్చునా ॥ఓరి॥ స్వామిసద్గురుమూర్తియాగంటిరాయునికొల్వగ । వేయుమాటలేలనీకుపలజూడవచ్చున ॥ఓరిపంచబాణ॥

—*(బనగానపల్లె - పూదోట వీరప్పయ్యగారి శిష్యులు)*—
లింగావధూతగారుజెప్పిన కీర్తనలు.

౩౨—రాగం కేదారగౌళ.

పల్లవి.

అమితముగపూతోటనాత్మరామునిపదము।
విమలభక్తినిపూజవెలయజేసితినీ॥

చరణములు.

జనియించిఅవుకులోసంచరింపుచునంత - బనగానెపల్లెలోపల భక్తిమెరతుఁ। చనివీరక్షేత్రమునసద్గురునిగనిమ్రొక్కి - గుణరహితననుముక్తికృపసేయమంటిఁ॥ అమిత॥ గోవునిడచినయట్టి కుబ్జవరలినరీతి - అవనిపతినెడబాసి అలపరచగ। వివరించి నామొరవినితీవ్రముగవచ్చి - శివయోగినన్ను కృపజేసిరక్షించెఁ॥ అమిత॥ హరుడు తనకునుదివ్యఅభయహస్తంబిచ్చె - గురుడు తీర్థాదులును కృపజేయుచుఁ। విజెవైనపూదోటవిభుడుమోక్షముతనకు - కరతలామలకముగకరుణించినాడు॥ అమితమగుపూతోట॥

౩౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

అమితమగుశివయోగమభ్యసించియునేను।
అమనస్కమైబైట ఆటలాడుదును॥

చరణములు.

అట్టైహంసలమీాటి అబ్ధిమధ్యంబునను - గట్టిగస్వర్ణమగుకమలాంతమునను। పట్టైనఓంకారప్రణవాక్షరమునతా - ద్రష్టనైగూర్చినే తేజరిల్లితిని॥ అమిత॥ సోమసూర్యులమించిసొంపుమెరయుచునెపుడు - సామగానముచేసిసంతోషమునను। ఆముకొనిసర్వమునునట్టినిగమాంతమున - హేమద్వయంబగుచుయేనువెలగుదును॥ అమిత॥ మితిలేనిఅర్కులునుమెరసికూడినయట్లు- ప్రతిదినములోబైటప్రబలుచుండుఁ। అతితుర్యమగుతోట నాత్మరామునిగలసి - సతతమునునిర్భీటసంచరింపుదును॥ అమితమగుశివయోగమభ్యసించియునేను॥

౩౮—రాగం కేదారగౌళ.

పల్లవి.

నేనెనన్నియుగాక నెరనిరామయుడనై ।
నేనెనిరాలంబ నిజవస్తువగుదు ॥

చరణములు.

జగములనునిర్మింతుసంపూర్ణముగ నేను - జగములకు వెలిలోన చాలప్రబలుడను । జగములకుదూరమైసర్వసాక్షినగుచు - జగములునునాశూన్యజఠరమున వెలుగగ ॥ నేనె ॥ ఒనర నేనున్నతావునమహాగూఢమగు - కన లేరుసురులుమునులుత్రిమూర్తులును । వినఃడిశ్రుతిశాస్త్రములవిమలగాయత్రినా - ఘనసస్వరూపంబుకని కానలేరు ॥ నేనె॥ పరమసాకారతత్వదమనెమిగిలితుద - కరతలామలకముగకనుపడుదునెపుడగ । నరయనిర్లేపులకునిజభక్తవరులకును - పరికించపూదోటపై ప్రకాశింతుగ ॥ నేనెనన్నియు ॥

౩౯—రాగంకేదారగౌళ.

పల్లవి.

నిజగురునికృపను నేనిశ్చలానందమున ।
సుజనవృత్తినిబైటసొంపుమెరయుదును ॥

చరణములు.

చుట్టితలక్రిందైనసూక్ష్మకుండలిరేచి - పట్టిబిందునుదివికిశారజిమ్ముచును । అట్టైనయనాగ్రమునఅగ్ని నేత్రముదెరసి - గట్టిగసర్వామునుగాల్చిమెరయుదును ॥ నిజ ॥ తలచిచూడగబైటతరుచు మెరుపులతోడ - బలసిశతకోటిరవిప్రభల వెలుగుచును । అలరునాషోజ్యోతి అంతరంగమునందు - నిలచిసుజ్యోతిమైనిండి వెలగుదును ॥ నిజ ॥ అరయశాంభవితుదనునతిసూక్ష్మపదమగుచు - నిరతమునుసద్గురుడునిండి మెరయగను । తరుచైనపూదోటధర్మాత్మునంటినే - నరయలోవెలిమరచినతితుర్యమగుదుగ ॥ నిజగురుని ॥

౩౬—రాగం కేదారగౌళ.

పల్లవి.

మృత్యువునుదరిఖియర్మిలిమూలకందమున ।
నిత్యశాంతుడనగుచునేనెవెలుగుదును ॥

చరణములు.

పరమహంసనై నేనుపరమాణుముఖముననను - నరుదుగజన్మించి యమృతకరమగుదుఁ । మరియునాపోజ్యోతిమధ్యనద్భుతముగ - పరమమృతజ్యోతినై ప్రజ్వరిల్లుదును ॥ మృత్యు ॥ త్రివిధశృంగములకడది నకరునిమధ్యమున - వినరించసహస్రదళవిశదగృహముననను । సువర్ణమెరుపులదివ్యజ్యోతిపుంజముతుదను శివరూపమైనేనుచెలగిక్రీడింతుఁ ॥ మృత్యు ॥ సగుణనిర్గుణమగుచుసర్వభూతములలో- సుగుణవృత్తినినేనుచొచ్చివెలుగుచును - నిగమగోచరమగుచునిలచిదీపింపుచును - అగణితంబగుతోటనాత్మరాముడనై ॥ మృత్యు ॥

౩౭—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఉన్మనిలోనిలచిఓంకారరహితమై ।
తన్మయానందమునతానెనిజమగుదుఁ ॥

చరణములు.

అందిబంధించియును అనిలుపరమటజొచ్చి - పొందించిప్రణవమునబిందుసమగూర్చి । చందపుచిదాగ్నిచే చేతన్యములుజెరచి । బిందుమధ్యనుచిదాబింబమైమెరతుఁ ॥ఉన్మ॥ దృష్టితుదనిలచితనుదినకరునిగలిప్రబలి.- అష్టప్రకృతులుజొచ్చిఅంటిమెరయుదును । ద్రష్టనై సహస్రదళపద్మముననేనెపుడు - ఇష్టలింగముయగుచు యేనువెలగుదును ॥ఉన్మ॥ అజపాక్షరనిమొదలు గానంతవేదములు - భజియింపరానట్టిపరమాత్మయగుదుఁ । విజయమైపూదోటవిభునిరూపైనేను - అజపదంబైతానుఅతితుర్యమగుదుఁ ॥ఉన్మనిలోనిలచి॥

౩౮—రాగం కేదారగౌళ.

పల్లవి.

కలసిసర్వేంద్రియములకలియక నుసుజనులును ।
నిలచియైక్యమునవిండి వెలుగుదురు ॥

చరణములు.

తలచగురుపుత్రులునుధరణిపైజన్మించి - కులగోత్రములుగలిగి కులరహితులగుచుౝ । వెలయుస్థూలాంగమునవిజ్ఞానపురుషులల - జలధిలోరవియుఅంటెంటనట్లుౝ ॥కల॥ కుజనసంసారులలోకూడివర్తింపుచును - సుజనసంసారులై సొంపుమెరయుచును ।.నిజస్థానమునవారు నిలచినిర్వాణులై - అజపదంబైబైటనంటివెలుగుదురు ॥కల॥ గురునికరవీర్యముననరుడుగనయోనిలో - ధరబుట్టినీసుతులుశరజనేత్రులునై । సురచిరంబగుతోటసుగుణరామునిగలసి - పరమపదమునయెపుడుబలసి ప్రబలుదురు ॥కల॥

౩౯—రాగం కేదారగౌళ.

పల్లవి.

పట్టైనపూదోటపరమాత్మకృపనునే ।
కోట్టైకర్మలతుదనుగోచరింపుదును ॥

చరణములు.

విజ్ఞాననేత్రంబువిదితముగదెరచియును - అగ్నిముఖమునగాల్చి ఆనందమునను । సుజ్ఞానమైనట్టిజ్యోతిస్వరూపమై - ప్రజ్ఞతోసహస్రదళపద్మమునమెరతుౝ ॥పట్టై॥ అష్టదిక్కులుపృధివి అంబరముఆముకొని - ద్రష్టగుచులోబైటతరలకనుప్రబలుౝ । ఇష్టమగువేదాంత యేకాక్షరుండనై - నిష్ఠతోఅమృతపదనియతమైయుండుౝ ॥పట్టై॥ సుగుణమైయ్యున్నట్టిసుజ్ఞానకరముపై - సగుణనిర్గుణమైనసద్గురునిగనుచుౝ । అగణితంబగుతోటనాత్మరామునిగలసి - నిగమగోచరమగుచు నిండివెలుగుదును ॥పట్టైనపూదోట॥

౪౦—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఇన్నిభ్రాంతులదిరుగు ఇలమీాదజ్ఞానులకు ।
ఎన్నివిధములమోక్షమేలసిద్ధించు ॥

చరణములు.

చెరువుకుంటలఆశ క్షేత్రములపైయాశ - గురుతువనములఆశ కూపములఆశ । వరదేవళములాశవసుధవేల్పులఆశ - సురపూజనములాశశుచినిపైఆశ ॥ఇన్ని॥ బలిమిరాజ్యములాశపరసతులపైఆశ - చలనచుట్టములాశపడ్డచులఆశ । మెలగుచేలములాశమెరుగుసొమ్ములఆశ- మలినకులములఆశమాయపైఆశ ॥ ఇన్ని ॥ ఎనయుస్నేహములాశయిల్లాలిపైఆశ - ఘనసుతులపైయాశకలిమిపైఆశ । జననిజనకులఆశజనభోగములఆశ - ధనధాన్యములఆశతనువుపైఆశ ॥ఇన్ని॥ ఉపవాసములఆశఉపనయనములఆశ - నిపుణయజ్ఞములాశనిధినదులఆశ । జపతపంబులఆశ మన్మంతంబులఆశ - కపటశాస్త్రములాశ ఘనశ్రుతులఆశ ॥ ఇన్ని॥ తనరయోగములాశధ్యానధారణలాశ - మునివేషములఆశ ముక్తిపైఆశ । వనరపూదోట కేవలశూన్యమునగూడి - మనసు తన్మయముజెందినఆశలణుగుగా ॥ఇన్నిభ్రాంతులదిరుగు॥

౪౧—రాగం భైరవి ఆటతాళం.

పల్లవి.

పలువన్నె గురువంచనలుచేయుక్రూరులనుయిలపైననిలబెట్టిరామ ।

అనుపల్లవి.

చిలుకుటంబులువేశిచించిమేనులుచాల చీకాకుజేతురోరామ ॥

చరణములు.

బలుక్రొవ్విగురుసుతులపరిహాసకముజేయుభ్రష్టులనుమహిలో నురామ । చలముచేబంధించి చనువెంటచరులలో చావుడనిద్రోతురో రామ ॥పలు॥ స్వామిద్రోహులబట్టి జర్జరిభూతముల యమభటులుమొత్తుదురురామ । సామజంబులచేతనలియద్రొక్కించినను చచ్చిచావనిజెడులు రామ ॥పలు॥ తామసులకుదయించితరుచుయాతనలందుదయలేక

ద్రోతురో రామ । ఏమిజెప్పుదునయ్య యిట్టిజీవులదుఃఖ యీశపరమేశ
వ్వారామ ॥పలు॥ కులగర్వులై దేశకునిమీదకోపించిగుడ్లెఱ్ఱజేసినను రా
మ।పలువరించక నేత్రములుగోరుగండ్లచేపట్టివెగరింతురోరామ ॥ పలు॥
కెలిమిముక్కునుచెవులుకీచిపారగకోశికిలకిలనునగుమను చురామ । మొ
రలుబెట్టగగోశిమురికిభక్షించుడనిముసలముల మొత్తుదురు రామ ॥పలు॥
తులువలును పెద్దలనుదూషించెజనులను జిహ్వాముకోయించురామ ।
ప్రళయమునకైనయీపాపాత్ములకుసుఖముప్రాప్తించదయ్యాప్రారామ ॥
పలు॥ నీపదాబ్జములుమదినెరనమ్మియున్నట్టి నిజభక్తవరులకును రామ ।
ఆపదలులేకచిదానందులై యెపుడుఅమృతులై యుందురోరామ ॥పలు॥
పరికించిశిశుహత్యబ్రహ్మహత్యగోహత్య మరియుస్త్రీహత్యలకు రామ । ధర
పైనప్రాయశ్చిత్తముగలదుయని శృతులుమొరసిసాటింతురోరామ ॥ప
లు॥ గురునినరుడనిజూచిగురునిపై ద్వేషించికుజనులకుమీరెగతిరామ ।
అరయప్రాయశ్చిత్తమవనిపై లేదయ్యా స్థిరమైనపూదోటరామ ॥పలు॥

౪౨—రాగము నాదనామక్రియ - అటతాళం.

పల్లవి.

౦ దరిజేర్చుకడతేర్చుధాతనై తివిమాకు భీతులేటికియెఓరామా ।

అనుపల్లవి.

ఈతనేర్పినవీరగురుడుమాతలిదండ్రి-నూతనముజేసెనోరామా॥

చరణములు.

తండ్రిగర్భములోనుదాహామాహారమై - తగిలుంటికొన్నాళ్లురా
మా । మాతృగర్భముజొచ్చిమన్నమొదలుగ బీజమాయగా కొన్నాళ్లు
రామా ॥ దరి ॥ చిప్పలోముత్యంబు చినుకువలెకొన్నాళ్లు చిక్కబడినే
నుంటిరామా । మలమూత్రములగుంటమాయనేగయిలోను మాతల్లి
గర్భమునరామా ॥ దరి ॥ తల్లిగర్భములోనుతగుతొమ్మిదినెలలు దాహా
మేమెరుగనోరామా । మురికిగర్భములోనుముద్దయైకొన్నాళ్లు - ము
నిగితేలుచునుంటిరామా ॥ దరి ॥ తల్లిగర్భమువెడలిధరణిలోకొన్నాళ్లు
తపసినైనేనుంటిరామా । తెక్కలిరిగినపక్షివలెనేనుకొన్నాళ్లుదుఃఖమే
మెరుగనోరామా ॥ దరి ॥ పాలువెన్నలుద్రాగిపారాడెనాడువృధాప్రా

యమునకొన్నాళ్లురామా। మలములోఁబొరలుచును మరికొన్నిదినములు మర్యాసనేనెరుగరామా ॥ దరి॥ పదునైదుయేండ్లనై పలువనై నేబహు తులువనైనేనుంటిరామా - అదుగోముప్పదియేండ్లువంటిభామలతగిలి శుంఠనై నేనుంటిరామా ॥ దరి ॥ వన్నెవాసియులేకవసుధలోఁగొన్నాళ్లు మసలనబడియుంటిరామా - మనయనేసంసారమత్తుండనై నేనుహింసతెలియకపోతిరామా ॥ దరి ॥ హింసలోఁయీవుపముయీసారిదొరికె మరిహింసచేఁజిక్కితినిరామా - తలిదండ్రులెందరోదెలుపతరముగాదు తారకముయెఱుఁగనోరామా ॥ దరి ॥ వారసేయకవీరగురుడుమాతలిదండ్రినూతనముజేసెనోరామా ॥దరిజేర్చు॥

౪౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఘనకోవెలస్వరముకాకులకుగానట్లు ।
చనటులకుసుజనాళిశబ్దములుచొరవు ॥

చరణములు.

గర్వించికర్మటులుఘనులమనిచెలగుచును - పరికించమహిలోన పలువలగుచుఁ । పరమయోగులచూచిపలుమాటలాడుచును - సారదిసూకరముగతిసొంపుమెరయుచునూ ॥ ఘన ॥ కలకాలమునువిషయశాంతులనుదిరుగుచును - చెలగివిత్తాపేక్షచెయిజాపుచుఁ। లలనయోనికినెపుడులలితముగనాసించి - మలినులై యమపురికిమరలిపోవుదురు॥ ఘన ॥ పట్టిసర్వేంద్రియములబంధించనేరకను - పట్టుబడిసంసారభ్రాంతులనుచిక్కి । గుట్టైనపూదోటగురుమూర్తిదెలియకను - మిట్టిమృత్యువుచేతమిడిసిపోవుదురు॥ఘనకోవెల॥

౪౪—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఎంతచిత్రితమొయిది ఎనసిచూడగమదిని ।
సంతముగురుమూర్తిసదయుడై వెలుగుఁ ॥

చరణములు.

పడియున్నకుండలినిపవనమునునెగయించి- కుడియెడమబంధిం

చిగూర్చిననిలుచే । నడిమివాకిలిదెరచినడచిపశ్చిమవీధి-గడచితూర్పున పరునికదసిచూడగనూ ॥ ఎంత ॥ సత్త్వవర్ణముకళలుసర్వమునుఆము కొని- మొత్తముగముమ్మూలమొనసిప్రబలగనూ । చిత్తపీఠముమధ్య చిత్కిరణములతోడ-హత్తిపరంజ్యోతియైయమితమైపుండుఁ॥ ఎంత ॥ అకలంకమైనట్టిఅద్భుతజ్యోతిపై-సకలాత్ముడై గురుడుసంచరించగనూ । ప్రకటముగపూదోటపరమాత్మునంటినే- సుఖయగుచుఆనందపూంపుమె రయుచునూ ॥ ఎంతచిత్రిత ॥

౮౫—రాగం కేదారగౌళ.

పల్లవి.

అరయశునకములకు ఆజ్యమిందనియట్లు ।
గురువాక్యములుదుర్మార్గులకుహితవెట్లు ॥

చరణములు.

మరిమనోచలనములమాయయోనులనెపుడు - తిరిగిజీవులుప్ర కృతిదేహవాసనలఁ । అరసికర్మములబడిఅంధులైదిరుగుచును- గురు సుతులమహిమతముకోరితెలియకనూ॥ అర॥ బలిమిచేకాలసర్పముచేత కాటుపడి-తెలివైనతనపూర్వదేహంబుమరచి। సొలశిజాగ్రస్వప్నసుషు ప్తులనుదిరుగుచును - పలువరింపుచుకర్మపాశబద్ధులునై ॥అర॥ గ్రామ సూకరముగతిగర్వించిదిరుగుచును-యేమరకపాపములు యెపుడుచేయు చునూ । కోమలంబగుతోటగురునిగూడకగద- పామరంబునయముని బారిపడిమెదరూ ॥ అరయ ॥

౮౬—రాగం - కేదారగౌళ.

పల్లవి.

గాలినెగసినపోగుడుగతినిదిరుగుచుజనులు ।
మూలమెరుగకయోనిముఖములనుదిరుగుఁ.॥

చరణములు.

చెడిజీవిపూర్వవాశితజన్మమునుమరచి- చెడుగూపమగుప్రకృతి జన్మమగుచుఁ । కడలేనిసంసారకారడవిలోచిక్కి—వెడలినిజగురునెరిగి వెలయుటెట్లగును ॥గాలి॥ పంచమహాపాతకముపరికించిజేయుచును-ఎం

చిపరవిత్తములహితవుకోరుచునూ । కొంచమగుదుర్జనుల కూడిచౌర్యం పుచును వంచించిపరసతులవడసిపట్టుచును ॥ గాలి ॥ తలచిసుజ్ఞానులను దయలేక తిట్టుచును- కలకలనగివారిగాసిపెట్టుచునూ । బలిమైనపూదోటప్రభువనంటకగదా-మలినులై యిలలోనుమడిసిపోవుదురూ॥గాలి॥

౪౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఏమిజేతునుధరలోహీనమనుజులబ్రతుకు ।
క్షేమమునసద్గురునిచేరుకెట్లగునూ ॥

చరణములు.

కామవ్యసనములధరకరుగుచునుపురుషులును - పామరతసతుల వెంబడివిరుగుచుండ్ । కోమలాంగులముఖముకోరికముజూచినను- ప్రేమమయమగుగురునిమొరుగుటెట్లగునూ ॥ఏమి॥ మదముతోసతులమల మూత్రద్వారముదూగి-తుదమొదులెరుంగకింతులచేతనగుచుండ్ ।అధిక మోహమునసతినధరపానముజేయ - పదిలుడైతానమృతపానియగుటెట్లుండ్॥ఏమి॥ దుర్గంధంబులమరుసిచూపులచలాత్ములై - కర్మమతులై సతులగవసిరతిచేయఁడ్ । ధర్మమగుపూదోటధాతనంటకజనులు - నిర్మలానందముననిలచుటెట్లగునూ॥ఏమి॥

౪౪—రాగం కేదారగౌళ.

పల్లవి.

హితవుజెప్పదమనసయొఱుగవెనీలోన ॥
అతితుర్యమణులింగమంమునిపుగలనే ॥

చరణములు.

మరియునాశివకరముమధ్యనిజగురుపదము - గురిమీరినామన సుకూడుండమనినన్ । పరిపరివిధములనుపరువులెత్తిసబ్రహ్మ- మొసపనెటిచౌకుననుమెదిపెదనునిన్ను ॥హిత॥ ఎన్నిజెప్పిననీవుయెఱుకమగపెరుగకను-కన్నుగానకనీవుఅన్నిటరిగెడవూ । యిన్నాళ్లవలెగాదుయిపుడురాముని సెలవు-నిన్నుగుదువులినోటనేడువేసెదనూ ॥హిత॥ అష్టపాశముల నేబంధాములిడిపించి - దుష్టాత్ముడనీవుహెలగనేమనసా । యిష్టమెరిగి

ప్రకృతిచేష్టలెచేసినను - నిష్టతో ముమ్మూలనిలిపెదనునిన్ను ॥ హిత॥ అజ్ఞానమనియేటిఆవరణమెడలించి - సౌజ్ఞతో గురుపదముఁ గాడ తెలియకను । ప్రజ్ఞతోనినుబట్టిపంచభూతములదర - సుజ్ఞానఖడ్గమున చూర్ణమును జేతుర్ ॥హిత॥ మట్టుబెట్టియుమనసమర్పినీదినతీసి - దిట్టమై తుదనమృత తేజమునముంతుర్ ।పట్టయినపుడోటపరమాత్మపదమునను - గట్టిగా వల్యం బుకడువేట్కనుంతుర్ ॥ హితవు ॥

౪౯—మంగళహారతి.

పుండరీకాక్షునకు భువనాంతరంగునకు - చండిదానవమత్తఖండితునకు । కుండలిశయనునకుఘోషస్వరూపునకు - వెండివెలిగెటితోటనిజరామునకు ॥జయమంగళం॥ మంగళముభక్తజనమందిరనివాసునకు మంగళమువిలసద్రుమమాధునకును । మంగళముశతకోటి మార్తాండతేజునకు - మంగళముపూర్ణోటలింగమునకు ॥జయమంగ॥ ఓంకారపురుషునకుదధిసంచారునకు - పొంకముగభక్తజనపూజితునకు । శంకరస్వరూపునకుసర్వజనమునకును । అంకితోటపరమాత్మునకును ॥జయమం॥ పంచభూతాత్మునకుపరిపూర్ణచంద్రునకు - పంచముఖునకు జగత్పరితునకును । పంచాగ్నినేత్రునకు పరమదయాళునకు - పంచాంగముగతోటపరశివునకు ॥జయ॥ అక్షరాకారునకుఅమృతస్వరూపునకు - లక్ష్యములగుపక్షోలలక్ష్యమునకు । అక్షరాతీతునకు అతిసూక్ష్మరూపునకు - గక్షోమమముతోటరామునకును ॥జయమంగ॥

౫౦—రాగం ముఖారి త్రిపుటతాళం.

పల్లవి.

రామరామనగనెటులమ్మెద - నీలో రామునిగనగానెటులమ్మెదా ।

అనుపల్లవి.

రాముపాదమునమ్మితిమ్మెద భక్తప్రజలులగినిద్రమొక్కుటుమ్మెద ॥

చరణములు.

మూలమంత్రమును తెలుమ్మెద । తోట మొనసివిస్తరిల్లుతుమ్మెద । పూలుపింగెలుపసతుమ్మెద । భూతపుంజమునింపునతుమ్మెద ।రామ॥ పట్టుగమ్ముగ్గినగుమ్మెద । తోటగునులునశి వారుచుమ్మెద । చుట్టుగుజగ

తిరుగుచు న్మేద । ముక్తిపట్టువాకిట కాపుతు న్మేద ॥ రామ ॥ అష్టదళము
మీదను న్మేదా । నీవు అంటి చెరించ వెతు న్మేద । దృష్టాంతము జూడు తు
న్మేద । నీలో దివ్యమై యుండు నెతు న్మేద ॥రామ॥ అజ్ఞాన వల దాటితు న్మే
ద । వ గాడు ఆరు పువ్వులు మీరితు న్మేద । సుజ్ఞాన శల నెగసితు న్మేద । చం
ద్రసూర్యగిరులు దాటితు న్మేద ॥రామ॥ మండలత్రయమున తు న్మేద।మా
ర్తాండ బింబము రీలిను న్మేద । దండిజగములంటితు న్మేద । పువ్వునిండి వ
లుకు టను న్మేద ॥రామ॥ తోమ్మిగోస్థళమున తు న్మేద । హ్వాతో లగక
నిలుచ వగు న్మేద । ఘుమ్మున షడ్రుచులు న్మేద । నీవు గ్రోలి మేను మరువు
తు న్మేద ॥రామ॥ జల్లన సుధరము తు న్మేద । సహస్ర రేకులజారు తు
న్మేద పూ న్మేద । చాల యేటుఘుమికి పారుతు న్మేద॥రామ॥
ముక్త గువనునిలచి ను న్మేద । నీ వురిక్కి చూడ వెతు న్మేద । చక్క-
గ నీ నుటను న్మేద।చంద్రచాయ పుష్పించుచు నెతు న్మేద ॥రామ॥ వాక్య
మైన తితు న్మేద । గు గ్రిక్కి నవిలగి తు న్మేద। ఎక్కు వపూరోటను
న్మేద । గురుని యోగ పదమంటు నెతు న్మేద ॥రామ రామనగి బె॥

౫౧—మేలుకొలుపు

మేలుకోన వేపిరయో, - మేలుకోను పూచోట గి । మేలుకో నునా తెలివి మస్వైను మేలుకోన సయ్యా ॥గురుపతీ మేలుకోన ॥ కిళిలుతుబ ప టేమేను గూడగ - గగనమున నుదయించె చంద్రుడు । చెలగి చకోరములు మెగనెను కలుపలికరించె - కిలికినగుముఖకా లినిండను కనకగిరిపై చుక్క పొడిచెను । చెలగి పుష్పములు రాకలరు చేలును మేల్కొనరే॥ గురుపతీ॥ మేటిగూటిలో దివ్యపుంజము మీద యనుచు గూనను - టచెలి పెనువృగముమాయను తెలిసి । మేటిగేగి మెపాము లేవగపుట్టపై నెరమంట తెగిలను - మే సర్పము ఊర్ధ్వముఖమై మెరసి ఆడగనూ ॥గురుపతీ॥ చలువగాలియు విసరసాగను జలసిరాములు ంచను - జలజపత్రము మీదహంసము చెలగ నటియించె । కలువలును ముకుళించ కాంతియు కదసి ఘన నానాంతరము నిండెను - పిచ్చుక మై తుదదివికి మెగయగను ॥గురుపతీ॥ సువర్ణ పూనను దసలు గానములు ।

తీవ్రమెరుపులనాత్మజ్యోతియుత్రికూటగిరిపై ఉదయమాయను - శ్రవణతోనిర్ణయించిదాభాస్కరుడుప్రబలెర్ ॥గురుపతీ॥ కుసుమస్వాదులు కదసితుమ్మెదగుంపులునుపూదేనెగ్రోలెను - పలిడియింకెలచిలుకలునుషట్ఫలములకుమెగలెర్ । మసలుచునుమరియష్టగజములు మేరుశిలతుదగిరికివురికెను - పొసగసాగసులుయిచ్చిమయూరముపొదలియాడగనూ॥గురుపతీ॥ కలయకాలంబెరిగివిప్రులుకాశిలోస్నానములుజేయుచు - తెలివిభూతియునిండుమెరుపులదివ్యశేలములర్ । నిలచికర్ణికపీఠమధ్యనునిండివెలిగెడులింగమూర్తికి - చెలగిభక్తులునాత్మపూజలుచేయవచ్చెదరూ ॥గురుపతీ॥ అరసిచిత్కళలంటగూర్చిననంతముఖములజ్యోతిబైటను - పరమగురుపూదోటరాముని పదమునంటియునూ - పరమజ్వాలగునమృతశిఖయైస్పర్శమగు ననభూతలింగము - అరయపరమజ్యోతితుదపరమాణువై మెరతుర్ ॥గురుపతీ మేలుకోనవే॥

౫౨—రాగము కేదారగౌళ.

పల్లవి.

పరిపూర్ణజ్యోతితుదపరమాణురూపమై ।
నిర్వికారంబుననునిశ్శబ్దమైతిర్ ॥

చరణములు.

అదిగోనిటలాంతమునఅగ్నికర్ణికమధ్య - పదినూరుకోట్లరవిప్రభలతోడర్ । కదసివెలిగెడిహృదయకమలాంతరంగమున - మదిప్రణవమునగూర్చిమహిమమెరయుదునూ ॥పరి॥ శిరసునడుమనఖండచిత్కళలమెడతెగక - వురువడిసుధారసమువరిషించగా । అరసి అమృతము గ్రోలిహంసచిప్పనమెగలి-మరియునాపోజ్యోతిమధ్యనిలువగనూ ॥పరి॥ అచ్ఛమానందకరమైనిండివెలుగుచును - స్వచ్ఛమగుజ్యోతిపై సంభ్రమంబుననూ । ముచ్చటతోపూదోటమూలమూర్తినినంటి - సచ్చిదాత్మకుడనై చాలవెలుగుదునూ ॥పరి॥

౫౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

అదిజూచికలియరా ఆనందపదమగును ।

అదియుతానై మెరసు అగణితముగాదా ॥

చ ర ణ ము లు.

అదిగో వేదాంతముననణుతుల్యమై చెలగు - అదినజుడునదివిష్ణు నదిరుద్రుడగునూ । అదిబిందుసమరసము అభ్యంతరాళమున - అది నీటివ ధ్యమునఅమృతజ్యోతగును ॥అది॥ అదిత్రియజ్ఞులుమీరి యాకా శము ద్రదలో - అదిప్రణవలింగమై నదిగోచరించుగా । అదిలోను వెలి నిండి కముకొనిసర్వమును - అదియుఅంతర్జ్యోతిఅంటిమెరయగను॥అది॥ అది ిరసునకు ద్వాదశాంగుళముపైనుండు - అదినాదుబిందుకళలంటి వెలుగుగా । అదిదివ్యతేజమునఅదినిరాటంకమగు - అదియునిర్గుణతో టఅజపతై వెలుగుగా ॥అది॥

౫౮—రాగము నాట కురంజి ఏకతాళము.

ప ల్ల వి.

వెలయనేలకలుగుముక్తి విమలజ్యోతిమధ్యగురుని ।

అ ను ప ల్ల వి.

కలసితన్మయమునబైటనిలచివెలగకా ॥

చ ర ణ ము లు.

గుట్టువామమడిమెచేతగుహ్యమునుమొత్తిఅనిలు - గట్టిగపీడిం చిచెలగికలయప్రాణపానుగూర్చి । చుట్టియున్నభుజగిరేచి మట్టుబెట్టిచ క్రపులను - అట్టెబిందుబ్రహ్మముఖము నంటినిలవకా ॥వెల॥ ఉరికి జీవ హంసదివికెఉత్తరదక్షిణములుమించి - పరమటద్వారమునజొచ్చి ప్రణ వనేత్రమునుదెరచి । మెరసిప్రకృతులంటగాల్చిఉరిమికాలునోడుపరచి మెరసిమేరువెక్కిపూర్ణమేటిగురునిజూడక ॥వెల॥ అదిగోనాదుబిందుక శలకవలమించితేజమధ్య - మధికమించియుండునట్టియంతర్జ్యోతిపైననిల చి । సదమలంబైనతోటసద్గురుస్వరూపమంటి - పదిలుడై నిర్బయిటప రబ్రహ్మమైనిలువక ॥వెలయనేల॥

౫౯—రాగం కేదారగౌళ.

ప ల్ల వి.

నిరతమునుసద్గురునినిలిపితనమదిలోను ।

పరమతారసుమనసుబంధించవలెనూ ॥

చ ర ణ ము లు.

పరమంకుతారమునప్రచరించుమారుతము - పరికించిదివికి పావకునిరేచి । విరివిడెబ్బదిరెండువేల నాడులలోను - తిరుగుపవనముతీవ్రగరిమెపూరించీ ॥నిర॥ నవరంధ్రములుమూసి దవశిఖననిలునిగూర్చి-దివికిఅహితీవ్రముగధృతితో నెగయించి । పవనభూతేంద్రియములబంధించిమనసుతో - చివునకంఠంబునను చెలగినిలువగనూ ॥నిర॥ నడిమియింటనుఘంటనాదంబుమ్రోవగను - జడిగొనసుధామృతముసారెగ్రోలుచునూ । కుడియెడమదృష్టులునుగూర్చినయనాగ్రమున - ఎడతెగనిధ్యానమునతడవి గురుగనుచుండ ॥ నిర ॥ అసదైన గాలిచే అంతరాళముచించి - ఉరికిబింమవుజొచ్చిఊర్ధ్వనాకిటనూ । శిరమునను బంధించిచెలగినాదజ్యోతి - పరమునను యెపుడుసద్భావంబుజేసీ ॥నిర॥ ప్రకటముగసహస్రదళపద్మమధ్యను వెలుగు- అకలంకమైనజ్యోతాంతరంబునను । సుఖమైనపూదోటసుజ్ఞానగురునంటి - సకలజీవులతుదనుసాక్షియైయుండుండ ॥నిరతమునుసద్గురునినిలిపితనమదిలోను॥

౫౬—రాగము కేదారగౌళ.

ప ల్ల వి.

మరియునాపోజ్యోతిమధ్యవెలుగుచునేను ।
గురురూపమైనభర్గోరూపముగుదుండ ॥

చ ర ణ ము లు.

పంచాంగమునశక్తిపంచకమునిర్మించి - పంచవింశతితత్వ ప్రకృతిరూపముగుచుండ । పంచవర్ణములతుదప్రణవస్వరూపమై - ఎంచిసర్వమునంటి యేనువెలగుదును ॥మరి॥ దృష్టిద్వయములపైని త్రివేణిసంగమున - అష్టదళములమధ్య నమృతతోయమునండ । ఇష్ట లింగంబై నయేకపదమైనేను - షష్టకుక్షులనుహంసమునచెరియింతుండ ॥మరి॥ త్రివిధపదములజగతి తీవ్రముగనడుపుచును - త్రివిధవేదములకడ స్థిరముయగుచుండ । త్రివిధనేత్రములతుద దివ్యనేత్రుడనగుచు - త్రివిధాక్షరములంటితీవ్రముగతుదను ॥మరి॥ స్థిరభూతిరసముతన దేహమునొనె

లగిగను - పరిపూర్ణసహస్రబాహువులప్రబలి । పరంజ్యోతిశిరసుపై
పరిపూర్ణవిధములను - పరమతారకనేత్రపరునిగనుగొనుచుండే ॥మరి॥
పండువెన్నెలబైటపరమహంసనైనేను - నిండుచిత్కిరణములనిలచివెలు
గుచును । దండితేజోమధ్యతారకజ్యోతినైయె - మండుచునుపూతోట
మహాలింగమంటిరే ॥మరియు॥

౫౭—రాగము ఆనందభైరవి అటతాళం.

పల్లవి.

నిలువలేనురాధరను నిలువలేనురా ।

అనుపల్లవి.

నిలువలేనుశీఘ్రముగనునీవుయేతెంచినన్ను ।
అలనిరాలంబపదమునందునిలుపవలెనుస్వామి॥ నిలువ॥

చరణములు.

దేహభ్రాంతులేలత్రివిధదేహవాసనేలజీవ - దేహమాగిగాను
పంచదేహములనుచి । దేహమనుచునిర్వికారదేహమరసిజూచివి- దేహ
ముక్తికోరిజ్ఞానఘట్టడగుచునిదిగోతంద్రి॥ నిలు ॥ రాగమునవిరాగమేల
లలితనాల్గుపదవులేల - యోగములనుగుందనేలవుచితధ్యానధారణము
ల। భోగమేలనఖిలసంయోగమేలముక్తికన్య - భోగమేలనామనోత్యా
గమైనపిమ్మటను॥నిలు॥ వాదభేదమేలసర్వవర్ణాశ్రమాదులేల-వేదమా
దిగానుశాస్త్రనిఖిలవిద్యలేలయిలను - మోదమేలతనకునట్టిభేదమేల
నేకమదినిపాదుకొన్నపూదోటబ్రహ్మపదవిజేరకీకనూ ॥ నిలువలేనురా ॥

౫౮—రాగం కేదారగౌళ.

పల్లవి.

కటకటమగ్జనులుగర్వించిజ్ఞానులను ।
కుటిలులై దూషించికూలుదురుధరనూ ॥

చరణములు.

అరుదుగనుజ్ఞానిఅవనిపై వెలగుచును-అరయబిత్తొన్నమునుఆర
గింపుచును । పరగబాలోన్మత్తపిశాచవృత్తితో-చెరియించనతనియిల
నపలుదిట్టెదరూ॥కట॥పరమహంసైయతమప్రజలకునుభృత్యుడై-గును

సుతులయిండ్లలోగుణరహితుడగుచునా । మెరసిక్రీడించగనుమేదినిలో
జనులు-గర్వించినతనిగనిగాళిపెట్టెదరూ॥ కట॥ అరయుశరణులచేతనత
దుపూజలుగొనుచు - మరివారికిని మోక్షమతముదెలుపుచును । గురు
యోగియైతోటగురునిపదమైనిలచి - నిరుపమజ్యోతియై నిండివెలగగ
ను ॥ కటకట ॥

౪౯—రాగము కేదారగౌళ.

పల్లవి.

ఈరాజయోగమగుయనసిచూచినమదిని ।
ఇదిదివ్యపుంజమై ఇదిప్రకాశించునా ॥

చరణములు.

నాసికాగ్రముతుదనునటియించుమారుతము- వాశిగదివిచితను వహ్నికిందికినీ । గాళిపెట్టుచురెంటికలియపూరించిఘటి-కాళిఊర్ధ్వము జేశికడమూతదెరను ॥ ఈరాజ ॥ నవరంధ్రములుగట్టినాసాగ్రమునజొచ్చి-తివిరికంజముతానుదివికిజిమ్ముచును । దివరాత్రులును మీరిత్రికూటమునిలచి-వివరించిలోబైటవెదకిచూడగను॥ఈరాజ ॥ జలమధ్యసహస్రదళచక్రంబుపైనెపుడు - నిలచినంతర్జ్యోతినిండిప్రబలగను । తలచజ్యోతాంతపరతారకంబగుగురుని - కలియపూదోట నిజఘనయోగియగును ॥ ఈరాజ ॥

౫౦—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఇలనునిర్గుణముక్తియీవేషధారులకు ।
తెలసిచూచినలేదు స్తిరభక్తులారా ॥

చరణములు.

లేదుషణ్మతములను లేదుబహునిధినదుల - లేదుస్నానంబులను లేదుదానములనా । లేదుమహివేల్పులకు లేదుఅర్చించినను - లేదుతపజపములను లేదుస్తోత్రములనా ॥ఇల॥ లేదు రేచకముచే లేదుపూరకముచే లేదుకుంభకముచే లేదుయిూభ్రమలనా । లేదు కేవలకుంభకాదిక్లేశములచే - లేదు లంబికముచే లేదు చిత్పదము ॥ ఇల ॥ లేదు అష్టాం

గయోగాదిసిద్ధులకైన - లేదుధరమంత్రసాధకులకైనన్ । లేదుహఠరాజయోగాదిమార్గములచే - లేదుకైవల్యంబులేదువినరయ్యా॥ఇల॥ లేదుఆసనక్రియలలేదుఓంకారముల-లేదువ్రతశీలములలేదుఅపవర్గం। లేదుబహులక్ష్యములలేదుధ్యానంబులను । లేదుభక్తినగానిలేదుసత్పదమూ ॥ఇల॥ లేదునిజస్వాములనులెస్సగనమ్మకను-లేదు భవఛేదనము లేదుసుస్థిరమూ । పాదుకొనిపూదోటపైగురిజూడకను - లేదుతన్మయసుఖములేదుజనులారా ॥ఇలనునిర్గుణముక్తి॥

౬౧—రాగం కేదారగౌళ.

పల్లవి.

సర్వోపనులికదీరెచాలుధరపై చర్య।నిర్విషయులారయికనిలుతుసత్పదమై

చరణములు.

తలపకేవలశూన్యతత్వమైకదలకను - ఇలకుయేతెంచినేమలినదూరుడనై । అలరుఅఖండైక్యమహావచనరత్నముల - బలిమిముల్లోకములప్రబలజేసితినీ ॥సర్వ॥ గురుకృపనునిర్లేప కుడనై చెలంగినే - సరిలేనియవధూతచక్రవర్తినినై ।పరమభక్తులకుసుస్థిరమోక్షమొసగినే - అరుదగునిరాలంబమగుదుయిదిసత్యం ॥సర్వ॥ వినుడినామరణంబు వివరింతునుసుతులార - అలగునాపోజ్యోతియనుజలధిజొచ్చి । తనుత్రయము చట్టాడ్చితారకజ్యోతెనెడి-ఘనతకాయంబెడలికడుచిన్మయుడనై ॥సర్వ॥ తెలసినేనతితుర్యదేహమువిసర్జించి - కలితనిర్మలనిరాకారమైతుదను। బలసినిర్బయిటసత్ప్రభునిరంజనుడనై - అలరుమహాద్వైతమైప్రకాశింతుఁ ॥సర్వ॥ నేనిరాశ్రయుడనై నిర్వికారుండనై -అరుదగుఆదిమధ్యాంతశూన్యుడనై । పరికించిపూదోటపై సర్వసాక్షినై - నిరుపమానందమైనేనెవెలగుదునూ ॥ సర్వోపనులిక ॥

౬౨—రాగము అసావేరి- అటతాళము.

పల్లవి.

మన్నేరనేలదుమ్మేర-వానికి-మన్నేరనేలమట్టిరా॥

చరణములు.

అంతరానిమెరుకపదవిరెంటిలోనతెగువలేక। కంటిలోనుతారక

యోగము రెంటిసందు దెలియనివారికి ॥ మన్నేర ॥ స్నానసంధ్యానిమముని ధానము దెలియలేక । జ్ఞానయోగులమనిమూలము దెలియనివారికి ॥మన్నేర॥ వుత్తభూతిబూసుకొనిబిత్తలై తిరిగేటివ్వారికె । సత్తుగపారిగిండ్ల కూడునిత్యమనివిన్నవారికి॥ మన్నేర॥ ఒల్లునిండభూతిబూసుకపల్లజడలు దాల్చుకోని । కొల్లలముగపెద్దలముఅనియిల్లిల్లుతిరిగేవారికి ॥మన్నేర॥ నాలుగువేదాలుచదివినారాయణ్ణతెలియలేక । వాదభేదములచేతవాదించితిరిగేవారికి ॥మన్నేర॥ గోళ్లుగుత్తగబెంచుకొని రాళ్లుమెడనువేసుకొని। కాయలింగము తెలియలేకమాయపూజలుజేసేవారికి॥ మన్నేర॥ పచ్చనామముసాదుకొనియెచ్చరిస్తువీధులెంబడి। విస్తారముగరామానుజులమనియిల్లిల్లుతిరిగేవారికి ॥ మన్నేర ॥ అల్లచదువుచదువుకొని మొల్లచదువుచదువుకొని । వల్లెపప్పివీధులెంబడిఅల్లోయనిదిరిగెవారికి॥మన్నేర పద్దుగపూదోటలోనవర్ధికతోనేనెయున్న । ముద్దులలింగావధూతఅంటితెనాకేమిభయము॥ విన్నరామీరువిన్నరా- మీరువిన్నరాగురునికన్నరా ॥ మన్నేర ॥

౬౩—రాగం కేదారగౌళ.

పల్లవి.

అతడుబ్రాహ్మణుడుసుమ్మి అవనిపైజనులార ।
సతతమునువేదాంతసారమై వెలుగుచు ॥

చరణములు.

నాసాగ్రతుదనయోనిసంభవుడగుచు - కాశిలోపలదివ్య కాయమైపెరుగుచు । వాశివుపనేత్రుడై వహ్నిశిఖమధ్యమున - పాశరహితంబుననుపరమాత్మయగుచు॥ అతడు ॥ పంచకోశముమధ్యపద్మాంతరంగమున- సచ్చిదానందసిశ్చలతమెరయుచును । పంచశిఖలునుపైప్రకాశించగను - పంచవర్ణములతుదప్రణవమైమెరతుచు ॥అతడు ॥ సప్తకుతులుత్రివిధచరణములుగలిగియును - దృష్టిద్వయములపై తీవ్రదీప్తులను । అష్టప్రకృతులనంటిఆదిమధ్యాంతమున- యిష్టమైమదిని తాయినునిగతిప్రబలుచు ॥అతడు॥ లవిలిత్రియుపహితధారణము మేనిపై -అవిరళముగనుపెనగి అంటిమెరయగను । త్రివిధవర్ణములకడదివ్యజ్యోతై

ప్రబలి-వివరించగానతడువిశ్వాత్ముడగుచుర్ణ ॥అతడు॥ అజపదంబునజం టహంసలనుసంధించి - సుజనుడై విజ్ఞానజ్యోతియగుచుర్ణ । అజపదంబ గుతోటనాత్మరామునిగలసి - భజియింపగనతడుపరమాత్మయగును ॥ అతడుబ్రాహ్మణుడుసుమ్మి ॥

పోతులూరు వీరబ్రహ్మంగారిభార్య గోవిందమ్మగారు గ్రామములో పోలేరుపాటకములు కనుపించు సమయంబున పుత్రవాత్సల్యతకలదై మా కొమారులు అయిదిగురి తెరువురాకుండ వుంటె తరవాత గ్రామస్థుల పదుగురితోటిపాటు సద్దిపెట్టి ప్రార్థనచెల్లిస్తాను అని చెప్పుకొని వీరబ్రంహ్మంగారు సమీపగ్రామమునకు వెళ్లియుండగ వారులేని సమయము చూచుకొని సిలుబెట్టి పసపుకుంకుమబెట్టి పూజచేయు సమయంబున బ్రహ్మముగారువచ్చి గోవిందయని పిలచి యే దేవతకు పూజచేయుచున్నావుయని అడిగినంతట స్వామి మనగ్రామములో పోలేరు పాటకములు వచ్చినసమయము మన కొమారులకు పాటకము యేమి లేకయుంటె సద్దిపెట్టి ప్రార్థన చెల్లిస్తామని యీదేవత కార్యము చెల్లిస్తూవున్నాను అని జెప్పగ బ్రహ్మముగారు ఆపలుకులు విని పోలేరుకు భయపడి యింతకార్యము చేస్తువున్నావ అని పోలేరునుచూడుమ అని ప్రసన్నము జేయించు సమయంబున గోవిందమ్మకు ధైర్యపలుకులు జెప్పినకృతి.

౬౮—రాగం సౌరాష్ట్రము చాపుతాళము.

కుక్క—కూనకరిశెననికొనుమవనీకేలే ॥ఏనుగనెక్కి।పెద్ద యేనుగనెక్కి॥ పట్టిపిల్లినిదెచ్చిసాలునెయ్యిపోశి ఇంటివారుచాకిరీరీతిన । ఎగసివుట్ల మీదవెన్నదినెటిదాన్ని ఎలుకగరిశెనని వెఱపునీకేలే ॥ఏనుగనెక్కి॥యజ్ఞమూర్తులనేవెలుగుచేతబట్టికాలవేశినకట్టె కూలగను।మితిలేనిఆకట్టె మింగికాలిపోగమిడతపడెననిమెడపునీకేలే ॥ఏనుగనెక్కి॥ సప్తకోటిమంత్రసారముదీసుకసత్యపాతాళముసాధించుక । గుత్తమైనగురుని శేవపాముని బట్టితుట్టెపురుగులెఖ్ఖపెట్టనీకేలే॥ఏనుగనెక్కి॥వృక్షలపత్తులు యీరీతినుండంగమలియాజమున్నది వనములోన । వెలయుకోవెలస్వరము

లారాములై నీకు । కాకులకూతలభీతునీకేలే ॥ఏనుగనెక్కి॥ బలిమిగు రజ్ఞానప్రహారిగోడబెట్టిబృందావనమేళిచిందుద్రాక్షి । అందు మాపో తులూరుఆటలాడంగాను । సందుదొంగలతోటిరుద్దుపునీకేలే॥ఏను॥

—*(శ్రీపోతులూరు వీరబ్రహ్మంగారిశిష్యులు)*—

దూదేకుల సిద్దయ్యగారు చెప్పిన కృతులు.

౭౫—రాగం నాదనామక్రియ - ఆటతాళం.

ప ల్ల వి.

అయ్యవీరబ్రహ్మానంద ఈశపరాకయేమయ్యా ।
అయ్యారామబ్రహ్మానంద రాజపరాకయేమయ్యా ॥

అ ను ప ల్ల వి.

ఏమయ్యాయేమయ్యాయేమయ్యానమ్మితి ।
ఏమోనామనవియేమాయనయ్యాయేమయ్యా ॥అయ్యా॥

చ ర ణ ము లు.

రాత్రిపగలుయీరీతిగయేవేళ - ఖ్యాతిగయెపుడుప్రఖ్యాతిగానునిన్ను । నిత్యపలుకునాతోనిలచిమాటాడవు-అయ్యాస్వాతిమెరుపువలెజారేవదేమోయేమయ్యా॥అయ్యా॥ పండినపనసకుప్రజలాశపడినట్లు - స్పర్శముసోకినుముబంగారమైనట్లు। కొండవంటిఆశగొడుగువంటినీడ-యుంటివనుచునిండిపండినేనుంటిగదయ్యాయేమయ్యా॥అయ్యా॥ కుదురుగగురుసేవగురినమ్మియుంటేను - కదలకుండగంగగిడచినరీతి । చదరకుండపద్దుచిదిరముగాకుండ - ముదురువెన్నెలబైటముక్తియనియుంటిఅయ్యానదులుగూడినచోటనమ్ముంటినయ్యాయేమయ్యా॥అయ్యా ॥ దలచినచోటనునిలచిమాటాడావు-పలుచనగాకుండపదుగురిలోన । కలసిమాటాడనికారణమేమి-తలచుట్టితిరిగినతనకన్నలేరు । అయ్యాతల్లిలేనిపిల్లనైతిగదయ్యాయేమయ్యా॥అయ్యా॥ చెప్పరానిపద్దుచేకూడెనయ్యా-ఎప్పుడుగురుసేవతప్పకయుంటిని । నిప్పువంటివీరప్పయ్యవైతేను - ఇప్పుడునామాటఒప్పకవిడువను-అయ్యాచప్పిడిగాకుండజెప్పిపోరాదయేమయ్యా॥అయ్యావీ॥

౭౬—రాగము నాదనామక్రియ అటతాళం.

ప ల్ల వి.

ఈపలుకులోపండువెలయుంగనేవుండు వెన్నెలాలో ।

అ ను ప ల్ల వి.

పండఃభావముదెలసుపరమయోగులకెల్ల వెన్నెలాలో ॥

చ ర ణ ము లు.

ఆదినారాయణునకు అందమైనపండువెన్నెలాలో - ఇందుశేఖరునికియిష్టమైనపండువెన్నెలాలో ॥ఈప॥ కమలగర్భునికాపాడెదీపండువెన్నెలాలో - కమలనాభునికికావలసినపండువెన్నెలాలో ॥ఈప॥ ముగ్గురుమూర్తులకుమూలమైనపండువెన్నెలాలో ॥ఈప॥ ముందుగగురుశేవమోగించుటీపండువెన్నెలాలో. పంచాక్షరియని పలుకువీరబ్రంహ్మాం వెన్నెలాలో ॥ ఈపలుకు ॥

౬౭—రాగం పున్నాగవరాళి - అటతాళం.

ప ల్ల వి.

దగ్గిరయుండదిగో మోక్షము దాపునయుంగదిగో ।

అ ను ప ల్ల వి.

దగ్గిరయున్నదిముగ్గురినడుమను యిద్దరుముగ్గురుయేకంబై తె॥

చ ర ణ ము లు.

తనలోవుందదిగొ అమృతముతరచేఘనులై తె- తనువెభాండువతానవెపెరుగు।తనలోకవ్వముతప్పకతరిచిన ॥దగ్గిర॥ సాలోక్యం పెరుగుతరచగసారూప్యంవెన్న । సామీప్యంబదిపాకముజేయుచు సాయుజ్యంబదిసారమమృతము ॥దగ్గిర ॥ కుడియెడమనుతిరిగేకవ్వముగురుతుగకనుగొంటి।యెడమకుతిరిగెయెడ తెగ కెప్పుడునడినాళములోనాదబ్రహ్మము ॥ దగ్గిర ॥ నాదమనెటిస్తంభం తనమదినాటుకఘనమైతె।నాదమెగోప్యం నాదమెజోప్యం నాదమెవేదాతీతపోతులూరు॥దగ్గిరయుందదిగొ॥

౬౮—రాగం ఆనందభైరవి-చాపుతాళం.

ప ల్ల వి.

చిక్కదయ్యె బ్రహ్మముదక్కదయ్యె ॥

అ ను ప ల్ల వి.

చిక్కదయ్యెబ్రహ్మభేద్యము చక్కనిగురుపాదపద్మము -

నిక్కముగనెగనమ్మువారికి చిక్కనేమొకానిమాయకు॥చి॥

చ ర ణ ము లు.

శాంతయుక్తము దెలియకనుస్వదంతుకవిమాయవాదుల- వింత వింతడంబకాలకు మెంతమాత్రంబైనచేతికి ॥చిక్క॥ కులమువాసనకలిమివాసనకొలిమిలోదిగనూదిమూసన-నిష్కలితులై తెలివొందువారికి తొలగకుండునేమొకాని ॥చిక్క॥ తనువుధనముమనముగురునికి దార బోశియిలనుబోశి - అణగిశాంతసమాది బ్రహ్మము ఆనందముఖ్యులకే మొకాని ॥చిక్క॥ తెలివిలోపల తెలివిగనిగురుదేవుడనిభావించిమదిలో- తలుపుదీరాచోటికినికీలుదెలపిన బ్రహ్మాదిబ్రహ్మం॥ చిక్కదయ్య॥

౧౯—రాగం ఆనందభైరవి అటతాళం.

ప ల్ల వి.

శూరులైనవారు-బ్రహ్మానంద-శూరులైనవారు ।

చ ర ణ ము లు.

అహంకారమిడవలె ఓంకారమిననవలె మమకారములన్ని మానవలెగా । మహిమ తెలియవలెమర్మముకనవలె ధర్మసూత్రమున తగలవలెగా ॥శూ॥ సూత్రలగుడిలోనుపాత్రమెకనవలె నేత్రముతనలోనెవెతుకవలెగా । గురుమాత్మకనవలెగురు తెరిగియుండవలె - గురునిజూపిన గురునిగురు తెరుగవలెగా ॥శూ॥ సంధి తెలియవలెఅందిపొందవలెకుంచర దనజోడుకూడవలెగా । అందిపరంపదంఅందిపొంది ఆనందులైనవారి పొందవలెగా ॥శూ॥ అనలము రేపట్టికనమగాచితానుతనలోనెయున్నాను తత్వకుడు । అనుదినముతానేకమైనచోటకేకవేశితానుతాకవలెగా ॥ శూ॥ వాదమణచియెంతో భేదములేకుండ సాధుగన్నవారెసోధకులు । ఆదిమధ్యమునవాదుకుచంబున పాదుపీరపంచచేరవలెగా ॥శూరు॥

౨౦—రాగము సౌరాష్ట్రము చాపుతాళము.

ప ల్ల వి.

అందరానిమానిపండు-అది-అందిత్రిమూర్తులకళవిగాకుంచు॥అంద॥

చ ర ణ ము లు.

కొమ్మలాకులుపూలుకూడివిత్తుపీగి మదమత్సరముతోనుమహిమ

చేతి । తమ్ముడుకాడుకాయతండ్రిపెనిమిటాయ అమ్మకూతురుచెల్లెలను భవమాయర ॥అంద॥ జ్ఞానుగంగుగారువీనులు ధేనులుమేనుమరచిమేత మెయ్యగను । జాణులైనవారుశోధించి తెలియండి మానులోనెమనమగ్నుడై నాడు ॥అంద॥ వృత్తిమనగయేమివిత్తనమనగేమికొత్తపూర్వము యేమిగురుతుయేమి । సత్తుచిత్తనగేమిసర్వమొక్కడెకాని ఉత్తముడున్నదిక్కునవెలుగుచుండు ॥అంద॥ చిక్కుచీకటిలోనుసివము లేనినాడువక్కడెయున్నాడునాడెవ్వడో । మక్కువగురిగనుమాపాలగలిగుంటె అక్కడమావీరగురుడుతావుండు ॥అందరాని॥

౭౧—రాగం కేదారగౌళ.

పల్లవి.

నట్టిఆచారములుకష్టమేమిటికి । చట్టలోపలముట్టుసమసదెన్నటికి॥

చరణములు

ముట్టైతిననిసతులుమూణాళ్లుకడనుండి - ముట్టరాదనినీళ్లముని గిమునిగి । గుట్టుతెలసితెముట్టుబట్టబైటనెయుంది గట్టిగనీమనసుకట్టి నేరితెను ॥నట్టి॥ ముట్టులోనెబ్రహ్మవిష్ణుజన్మించెను - ముట్టులోనెశివుడు మూలమాయర । ముట్టులోనెజగముమునిగితేలుచునుండు - నట్టినీళ్లమునుగముట్టెడపోయెర ॥నట్టి॥నవమాసములముట్టుకవగూడి దేహంబు-శివమాడబొయ్యేటిజీవులకును।బహువినాశముజేయు బహుళకుంభము నందు - పనిబూనిపోతులురుబ్రహ్మమేసత్యం ॥నట్టిఆచారములు॥

౭౨—రాగం నాట కురంజి ఏకతాళము.

పల్లవి.

ఏలకలుగుముక్తిమార్గము - హరహర । ఏలకలుగువీరశైవము ॥

అనుపల్లవి.

ఏలకలుగుముక్తిమార్గమేలకలుగువీరశైవ ।
క్రమముదెలసి సద్గురుని కరుణజెందలేనివారి॥కేల॥

చరణములు.

మాయలన్నికట్టిపెట్టిమమతలన్నివీడగొట్టి- కాయములోవున్న గురునికరుణజెందలేనివారి ॥కేల॥ అష్టమదములణచిపెట్టి ఆరుగాణము

లుదెలసి - యిష్టమైనప్రాణలింగయీశునంటలేనివారి ॥కేల॥ తమము లేనిబయలుజేరితన్నుతాను తెలుసుకోని- విమలమైనజ్యోతినడుమ నిలుపలేనట్టివారి ॥కేల॥ ఆరుకమలములు దాటిహంసనంటిపరముజేరి-హింసకోర్చినట్టివీరస్వామినిదెలియనివారి॥కేల॥

౭౩—రాగం ఆనందభైరవి అటతాళం.

పల్లవి.

దొరుకునమ్ముక్తిదొరుకున-మనస - దొరుకునపదవిదొరుకున ॥

అనుపల్లవి.

దొరుకునమావీరగురునిగానకపొట్ట -
కొరకై తిరిగేటి తిరిపెజోగుకెల్ల॥దొరు॥

చరణములు.

భాపడమనిగడ్డిచాపలు సంచులుమోపులుగట్టుక మోసుకతిరిగిన ॥దొరు॥ జంగాలమనిరాతిలింగాలుగట్టుక- పొంగుచుబూడిదెపూసుకతిరిగిన ॥దొరు॥ దాసర్లమనికొయ్యపూసలుమెడనేసి - దీసుకనామముపూసుకతిరిగిన ॥దొరు॥ పీర్లనెరుంగకమాయపకీర్లని- వేషమువేసుకదేశముదిరిగిన ॥దొరు॥ యిలలోమహమ్మదుపీరగురుసాంప్రదాయకము-మేలనిమాపోతులూరుగురునిగానకున్న ॥దొరు॥

౭౪—రాగము నాదనామక్రియ - అటతాళం.

పల్లవి.

బ్రాహ్మణులై తెలియుజేసెదనుబ్రహ్మవిలాసంపలుకరయా।

అనుపల్లవి.

బ్రాహ్మణులనగబ్రహ్మధ్యానపరాయణులై భావించరయా॥

చరణములు.

వేదశాస్త్రములుచదువుచువూరికెవాదములెందుకువదలరయా- వేదాంతంబగువెలుగుతానైమె వెలగెటిమర్మముదెలుపరయా॥బ్రాహ్మ॥ అగ్రకులంబనిఅంటిరాయనఆగ్రహమెందుకుఅణచరయా - నిగ్రహించి అధ్యాత్మవిద్యసమగ్రమెశీఘ్రమెజెప్పరయా॥బ్రాహ్మ॥ కాలముతప్పకకర్మ తీర్చుటఘనులమంటిరతాళరయా - కాలమకాలములెండును దెలియగ

శీలముగదయచేయరయ ॥బ్రాహ్మ॥ గాయత్రిజపకర్తలమంటిరేకాదన గాదిదికలుగునయ - గాయత్రిజపమెంతటకలదో గట్టిగమాకదిదెలుపర య ॥బ్రాహ్మ॥ బ్రహ్మజాతమనిఅంటిరాయనబ్రహ్మసృష్టికనుపరచరయ - బ్రహ్మముశ్రీశివపోతులూరుగురువీరబ్రహ్మమెచూడరయ॥బ్రాహ్మణులై॥

౭౫—రాగం ఆనందభైరవి చాపుతాళం.

పల్లవి.

ఏకేవారమూ - దూదేకేవారమూ।

అనుపల్లవి.

ఏకేవారములోకములోపల - పాకమైనదూదేకము జేసుక॥ఏకే॥

చరణములు.

ఇంటిలోపలయిల్లుగట్టుక। విడువకముడి దూదిప్పిగుదిపెట్టా॥ ఏకే॥ ఏకాతురియనెయేకులుచుట్టుక। పాకమైననూలేకముజేసుక॥ఏకే॥ అంగములోప్రాణలింగముదెలసుక - కాయములోనున్నకర్మములుతెగ ॥ఏకే॥ దాస్యధర్మముదూషణజేసే। హాస్యమైనగురుదోషకారుల॥ ఏకే॥ వీరధర్మమువిజివిగానునెడ। వాదుజేసెపరవాదులనెల్ల ॥ఏకే॥

౭౬—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఏటివారనిజెప్పయేమున్నదయ్యా।
వట్టిబూటకముయిదిమహాద్భుతమువినరయ్యా॥

చరణములు.

జలమధ్యమునఅండజములుచేజనియించె - జలమునీజంబాయజె ప్పనేమి। జలమజలములరెంటి జనితమేజీవియని - అలరుదానికి కులం బదియేడదయ్యా ॥ఏటి॥ అయ్యబీజమువలనఅమ్మచేజనియించె-అయ్యా యఅమ్మాయఅన్నితానాయెగా। వెయ్యారుజీవులనువృత్తులనుగల్పించి- అన్నివర్ణములన్నిఅతడాయనయ్యా॥ఏటి॥ధరశాలివాహనుడుతాజేయు భాండములు - దనగయిండ్లిండ్లకునుదయచేయలేదా। అరయఘటము లజలంబన్నిపూర్ణంబాయ - అరసిగంగాకులం బేర్పరచరటరయ్యా॥ ఏటి॥ కోటిసూర్యప్రకాశితబొందియీశుండు - ఘటముగకులములెన

బదినాల్గురానాయర్ణ । కూడస్థుడై యుండి కోర్కెలీడేర్చినా - ఘూట ముగకులములన్నతడాయనయ్యా ॥ఏటి॥ నెట్టుకొని వేదములుదిట్టముగ బలుకగ - గట్టిగపోతులూరయ్యతానాయర్ణ । వట్టిభ్రాంతులెకాని వ సుమతిలోకులమేది - గట్టిగనారాయణుడేజీవకోట్లాయర్ణ ॥ఏటివారని॥

౭౭—రాగం ఆసావేరి అటతాళం.

ప ల్ల వి.

సిద్ధిబొందెనని జెప్పేరు - హరహర - సిద్ధిబొందెననిజెప్పేరు ॥

అ ను ప ల్ల వి.

సిద్ధిపొందెనని జెప్పేరుశివశివసద్గురుని ।
కద్దులేదోయన్నచోటకలగదెలిపెవీరగురుని ॥సిద్ధి॥

చ ర ణ ము లు.

మూడుమొనలుదాటిపిమ్మట మేడనడిమిదిమీదిపేటు । మూడు మూడువక్కలైనమూలబ్రహ్మమైనవారిని॥సి॥ఇంటిఆరింటిపై ఇంటిలోను ఇంటిమూల । అంటిఅంటకఆటలాడే అంటిఆపోజ్యోతైనవారిని॥సి॥రూ పులుఆగమ్యమైనరూపులో తానొక్కరూపై । రూపులో వేరొక్కచూ పై చూపురూపుదాపుగురుని ॥ సి ॥ తనువురోసితన్నుజూచితనువులోనె తానుజూచి । తనువుయెప్పుడుతానెతలచితన్మయతారకమూర్తిని ॥సి॥ లాలితశివపరతత్వలోలుడై తాఘాలమున।నాలలాడుచుక్కై లాస వరదదు మహాత్మదువీరగురుని ॥సిద్ధిపొందె॥

౭౮—రాగం హిందుస్థాని కాఫి ఆదితాళం.

ప ల్లి వి.

ఏలనీమోహమిడజాలవేమె । ఫాలాంతమందుగోవిందగురుడే ॥

అ ను ప ల్ల వి.

ఏలయీలీలవృ బాలమాపాలదయ।చాలగమించిజనజాలిపడకే ॥ఏల॥

చ ర ణ ము లు

లేకయామేకపతిరేకకై మీరు । తలగీకెనూకాకవై నేకమటవే॥ ఏల॥ కన్నుగవసన్నతొలికన్నమిగిలున్న । వెలుగన్నమనిజెప్పగవిన్నవ టవే ॥ఏల॥ పంచశిఖమించిరిపుద్రుంచి హరిగాంచిపురి । పొంచివుండేది

బహుకొంచమటవే ॥పల॥ ఆరుముదమీరమున మేరుసహస్రారమునచే రివిహరించుటదిభారమటవే ॥పల॥ వాటముగబాటలో మేటిశిఖదాటిశి వ। కూటమనెమాటచెవినాటదటవే ॥పల॥ గ్రక్కునిక్కొనముక్కుతునచక్కగ। దిక్కువిహరించుటదియెక్కువటవే ॥పల॥ మెప్పుగపోతులుకుఅప్పుడైగొప్పగురి। జెప్పినాడికమనసొప్పివినవే ॥పలనీమోహ॥

౭౯—రాగం ఆనందభైరవి అటతాళం.

పల్లవి.

పలుకుపలికెవినరా - ప్రణవముపలుకుపలికెవినరా॥

అనుపల్లవి.

పలుకుపలికెదినుపశ్చిమవీధిన-కులుకుచుప్రణవముకూతలుబెట్టుచు ॥ప॥.

చరణములు.

గుండ్లుమూసిపట్టి గుండ్లనుతిరుగకుండబట్టి । గండ్లకుపైగనుగుండ్లకునడుమను - ఉండజూడుమని శంకరించెను ॥ పలు ॥ వింటిమూలమింటి - ఆరిటెజంటబాయకుంటే । అంటిఅంటకయింటిలోయుండెబంటరివాడైవైఫునగనుగొని ॥పలు॥ నెమ్మతిలోచూడు-ముమ్మూల-ముక్తి కమలమండ్ర । ఘుమ్మునప్రణవముఘుమ్మునపలుకుచు । నమ్మదుపీరమహమ్మదుసాక్షిగ ॥పలుకు॥

—*(దూదేకులసిద్దయ్యగారి శిష్యులు పలుగురాళ్లపల్లె)*—

గోవింద బొట్లుగారి కృతులు

౮౦—రాగం - కేదారగౌళ.

పల్లవి.

నన్నుకులమడిగేది న్యాయమతమకు ।
కానికులమేలేదు ఘనులుతామైతే ॥

చరణములు.

నాదబిందుకళలనాశెమగునాకులము - వేదాంతరహస్యమునవెలిగేటికులము । దశవిధంబగునాదుధరణిలోనాకులము-పిపీలికాదిబ్రహ్మపీఠముగుకులము ॥నన్ను ॥ కలదుజీవులయందుకారణంబగుకులము-కల్పవృక్షమురీతి వెలయుకులము । ఏడేడుభువనములు యేకమైనదికుల

ము-ప్రాకటముగగురునిప్రణవంబుకులము॥నన్ను॥ జీవకోటులకెల్లజీవమైనదికులము-జీవుడేదేవుడనితెలసేదికులము। తెలియనిజీవులకు తెలసేదిగురుకులము-కలసితెలియుడిసిద్ధకారణమెకులము॥నన్నుకుల॥

౪౧—రాగం కేదారగౌళ.

పల్లవి.

ఏజాతిబుట్టిన యెక్క-వేగాద - ఆజాతిశివజాతియనిశ్రుతులుబలుకగ॥

చరణములు.

బురదలోపలనెపుడుపుట్టదకమలంబు-మొరపరాళ్లనువజ్రమణిబుట్టలేద। జారకాంతకువశిష్ఠుజన్మించగాలేద- గరిమెవాల్మీకులదిఘనమైనకులమ॥ఏజాతి॥ కట్టెలోపలనగ్నికణగిపుట్టగలేద-మట్టిననుహేమంబుమహిబుట్టలేద। పుట్టడాశమనకుడుభువికుక్క-కడ పునను-గుట్టుదెలసితెగార్గేయకులమేటికులము॥ఏజాతి॥ సాలెపురుగునపట్టుజన్మించగాలేద మేలైనమృగమునకస్తురిబుట్టలేద। చాలశివసిద్ధగురుసంగరంబులచేత-యీలాటిజన్మములుయిలబుట్టలేదా॥ఏజాతిబుట్టిన॥

౪౨—రాగం కేదారగౌళ,

పల్లవి.

అజవగాయత్రిపఠియించు అతడుబ్రాహ్మణుడు।
శివభజననేరనివారుద్విజులైరిగాకగ॥

చరణములు.

ఓంమిత్యేకాక్షరబ్రహ్మమనిశ్రుతులుబలుకగ - అక్షరబ్రహ్మంబుఆత్మలోగనలేక। లక్షచదువులుచదివినందునమోక్షమేమి-లక్షచదువులుచదివిచచ్చిరింతేకాని। అక్షరంబనెప్రణవమోక్షమెరుగకను॥అజ॥ ఆపోవాయుమనెటిశ్రుతులుబలుకగను - ఆపోవాయుమనెటి రూపంబుగనలేక। వాపోయిచదివితెవచ్చునముక్తి-ఆపోవాయుమనెటి దీపంబుగనలేక-వాపోయిపదిరితెవచ్చునఫలము॥ అజ॥ బంధశాస్త్రముచదివిమోదములరుటేకాని - నాదుబిందుకళనాశెమెరుగకను। వేదశాస్త్రములన్నివెతకిచదువగనేల-మాధుర్యమనెగురునిబోధదెలియకను॥అజ॥ మందూకములరీతిమెందుగచదువుకొని-గంతిదొంగలచేతకనలేకపోయి

౭ । పుండరీకమువంటిదండి తేజమునెక్కి - అండబాయకనుండుబ్రాహ్మ ణోత్తముడు॥అజ॥ కులముశ్రేష్టులమనిగునిశమాత్రమెకాని-కులమెం చగఋషులకులమేటికులమో। కలియుగములోయుగ్రకాయపండినరీతి కలగొట్లసిద్ధగురుబ్రాహ్మణుండాయెగా ॥అజపగాయత్రి॥

౫౩—రాగము సౌరాష్ట్రము చాపుతాళము.

పల్లవి.

చక్కరవంటిదిపండు-అది-చిక్కదుయెవరికిచక్కనిపండు॥చక్క॥

చరణములు.

హితవులుయెద్దురువెతకిరిఆపండు - మరిసత్యవాదులమరిగియుం డు। సతులపతులయెంమసమ్మతిగయుండు-జాతి లేనిపండుశరణులకుండు॥ చక్కర ॥ భూమిఆకాశముపుట్టిననాడుచెట్టునైక్కైపుట్టియుండు-నె ట్టనపువ్వులుపిందెలుకాయలు।గట్టిగయాపండుచెట్టునయుండు॥చక్కర॥ చెట్టుమొదలులేదుచుట్టుకావలుండు - బట్టబైలువుండుభావముండు । ధిట్టముగనాల్గుకొమ్మలైదువుండు।పట్టులేనిపండుపైగనెయుండు ॥ చక్క ర॥ఇలలోనయీపండుయింటయింటవుండు-నగులాకుఆరితెనవడకుండు। వలశిబ్రహ్మాదులవైష్ణులయొద్దను - నాట్యమాడుచుండునయమొప్పుచుం డు॥చక్కర॥ఏదులోకములు వెలుగుచుతావుండు-కిళలంకుఆపండుకమ్మి యుండు । ధర్మముజెప్పినదారిమునులవద్ద - ధరలోనుమాసిద్ధగురుడం దెయుండు ॥చక్కర॥

—*(శ్రీపోతులూరు ఈశ్వరమ్మగారిశిష్యులు)*—

తిరువీధిబాబయ్యగారు జెప్పిన కృతులు.

౫౪—రాగం నామనాదక్రియ అటతాళం.

పల్లవి.

బ్రహ్మనిష్ఠుడైనందుకుగురుతు బ్రహ్మస్థానముదెలియవలెగా ।

అనుపల్లవి.

తన్మయమునతాతఅచిఆత్మలోతారకబ్రహ్మమునంటవలెగా ॥

చరణములు.

చిన్మయరూపముతానై వెలిగె శ్రీగురుమూర్తినిజేరవలెగా - జ

న్న దేశమునఉన్నని దెలిసిజాతిభేదములుమానవలెరా । కర్మనివిూగడపం
చధారవలెసొమ్మని మెళ్కుచునుండవలెరా। దిమ్మరిమై తాదిరుగుచునుండక
సొమ్ముసొమ్మునను గలుపవలెరా ॥ బ్రహ్మ॥ నిగ్రహించి తానున్న చోటుకనినీ
లమేఘమును చేరవలెరా - యజ్ఞగుండమున వెలుగుచునుండే హేమతారక
ము దెలియవలెరా । స్వగృహమున తాసూటిగ నెప్పుడు-సూక్ష్మద్వారము
న మెలగవలెరా-ప్రజ్ఞలపొరలక ప్రభువునుగనుగొని నిగ్రహించితానిలువ
వలెరా ॥ బ్రహ్మ ॥ ధర్మమార్గము వెతకిచూచి తా దారికినడుమను జేరవ
లెరా । కర్మములోపలఅణగియుండెటి కాంతనుమననున వెతుకవలెరా। క
ర్మబంధములువిడుచుటకొరకై కారణగురుపదమందవలెరా । నిర్మలపద
మనినిజముగనమ్మక నిర్మలుడై తానుండవలెరా॥ బ్రహ్మ ॥ చూపులనడు
మను వెలుగుచునుండెరూపరిదాపున జేరవలెరా । చూపురూపు తానేక
ము చేసుక సూటిగ నడుమనుచూడవలెరా । పాపలనడుమనుఆడుచునుం
డెప్రణవసూత్రమది తెలియవలెరా । కాపరిగాక నుకన్నులనడుమను క
న్నవానిగురు తెరుగవలెరా ॥ బ్రహ్మ॥ ఆరుచక్రములకావలయుండె మేరు
శిఖరమున జేరవలెరా । తారకబ్రహ్మము తానై వెలిగె వీరగోవిందునిచూ
డవలెరా । సారెసారెకుయీశ్వరిచరణముసద్గురుడనిమదిదలచవలెరా -
సారమైనగురుయీశ్వరిపాదము పరమధర్మమనిపట్టవలెరా॥ బ్రహ్మ॥

రా॥ — రాగనాదనామక్రియ ఆదితాళం

ప ల్ల వి.

శివోహంశివోహంసోహంసోహమనరా సంతతము ।
హంసోహమనరసంతతము ॥

చ ర ణ ము లు.

వింతగజూడవలెర-పంతములన్ని విడర- అంతనీవనిబ్రహ్మమని తె
లియవలెరసంతతము ॥శి॥ పుట్టినపుట్టుకనర- ధిట్టముగనువినర-ఇట్టిబ్ర
హ్మము నేనని తెలియవలెరసంతతము ॥శి ॥ రామంనామమనర-నీమము
తోడగనర- రామబ్రహ్మానందరసము నేనరసంతతము ॥శి॥ శ్రీధరుడితడన
ర-మోదముతోడనర-ఆదిమధ్యాంతరంగమునీవెకదరసంతతము॥శి॥
అంగమునందుగనర-లింగమునీవెకదర-అంగసంయోగలింగమునీవెకద

రసంతతము ||శి || యోగముచేయవలెర-భోగమునందుగనర బాగుగ భ్రూమధ్యపరునిగనవలెరసంతతము ||శి|| వంచనలేకవినర-కొంచముగాదుకనర - పంచభూతములకావల బ్రహ్మమనరసంతపము ||శి|| కోశము జూడవలెర-వాశిగనిల్వవలెర-ఆశలన్నివిడనాడనివదేరసంతతము ||శి|| కంబ్రహ్మమనర-కుంభినిలోనవినర-కంబ్రహ్మమనినీవెకానంగవలెరసంతతము ||శి|| కంటిసేనర - ముక్కంటితడనర - ఒంటిగాడై యున్నవైపెరుగ్గవలెరసంతతము ||శి|| పొందుగనీవువినర - పోతులూరుగనర - యిందుపిరబ్రహ్మంవిధమెరుగవలెరసంతతము ||శి|| ప్రాపునజేరవలెర-దాపునిల్వవలెర | ఇంపైనశ్రీగురుయీశ్వరినిగనరసంతతము||శివో||

౭౬—రాగము మాయామాళవి ఆదితాళము.

పల్లవి.

కాశికిపోవలెనా-తీర్థము మోసుకరావలెనా |

అనుపల్లవి.

కాశితీర్థముకన్నులయున్నది - జేసికన్నుశివకాశై యున్నది||కాశి||

చరణములు.

అంగములోపలనూకూడలిసంగముదాపునను | గంగయమునలురంగుగపారగ - రంగుగనడుమనులింగముండగను ||కాశి|| కోనకుపైగానుతీర్థసోనగురియగాను | మేనుమరచికానకతిరిగేవు - లోనువెతకిశివధ్యానముచేయగ||కాశి||భావములోపలనాజీవునిజావు తెలియవలెను-జీవగుణంబులుచిక్కువిడచితా | జీవబ్రహ్మముతావు దెలిసితే||కాశి||వాసిగధరలోను-కాశినివాసుడుండగాను | చేసినపాపముబాసిపోవునని కాశికిపోదురునివాసునిగానక ||కాశి || పొందుగధరలోను-పిరగోవిందుడుండగాను | అందమైనగురుఈశ్వరిపాదములందిశక్తై లాసమందేయున్నది||

౭౭—రాగము సౌరాష్ట్రము ఏకతాళము.

పల్లవి.

నడిమికంటిలోనునారాయణుడున్నాడునాదులారా |

అనుపల్లవి.

మడుగులోదీపముమలయుచునున్నాడుమనవాలారా ||నడి||

చ ర ణ ము లు.

ఎడమకుడులనడుమ వెలుగుచునున్నాడు వెలదులారా । ముడి బొమ్మలసందుమురియుచునున్నాడుముదితలారా ॥ నడి ॥ ఒడయునిము ఖమూనపొడమినవాడమ్మవనితలారా । పుడమిలోపలయీపుణ్యునిగా నరెపూబోణులారా ॥నడి॥ నీళ్లకుండలకాడని క్షేపముననదినీతులారా। నీళ్లమునిగితనవ్రేళ్లుమొంచినరాదునెలతలారా॥నడి॥ వేళ్లుపారిలోకమం తనిండినాడువెలదులారా । గోళ్లుపెంచుకమెంతో గొనగినదొరకదుగు మ్మలారా ॥నడి॥ జంటనాగస్వరము నంటుకయున్నాడుజాణలారా।అం టితామరనీరంటనియట్లనుఅతివలారా ॥ నడి ॥. మింటినడుమమిథునశే షమైయున్నాడు మగువలారా । కంటిలోపలముక్తి కళలంటిపెనగరె కాంతలారా॥నడి॥ మండలత్రయముననిండియున్నదమ్మమగువలారా। పుండరీకమునందుపొందినఘనుడెబోలతులారా॥నడి॥ నిండివిశ్వమంత నెగడినవాడమ్మనెలతలారా । పండుపండిలోకపక్వమైయున్నాడుపణతు లారా ॥నడి॥ ఉన్నదున్నట్టుగివునికితెలసినవారికువిదలారా । సన్నబి లములోనసాకారమైయుండుసఖియలారా ॥నడి॥ తన్నుతాతెలసిన ధ న్యులకీపండుతరుణులారా ।కిన్నచోటనయుందికినియనుభవించరెకాం తలారా ॥నడి॥ కందిమల్లయపల్లె మందిరమునయుందికాంతలారా । ఇందుధరుడువీరగోవిందబ్రంహ్మముఇంతులారా ॥నడి॥ అందమైనగురు యీశ్వరాంబపాదమతివలారా । చెందినవారికిచేదొరుకు యీపం డుచేడెలారా ॥నడిమికంటిలోను॥

౫౫—రాగము ఆనందభైరవి చాపుతాళం.

ప ల్ల వి.

అందమైనపూలుగోతామా - ఆత్మయెందుయీశ్వరిపూజచేతామా॥

అ ను ప ల్ల వి.

కందర్పజనకునియిందిరశ్రీదేవి । బిందుపీఠమునందుపొందికైయున్నది॥

చ ర ణ ము లు.

భావాభావమునందుజూతామ-భక్తజనులసంతోషముచేతామ సేవజేసిరవ్వజేసియింతటనైన- భావములోపాలయేమారకమన॥మంద॥

శ్రీగురుకతడనిదలుతాము- మనచిత్తమందుతలచిచూతాము । ఓమహి నందన మామహిమ తెలిసియుసామజవరదునిసతికిపూజలుమన॥ మంద॥ కమ్మనిమధురముగ్రోలుచు-మనవును నెమ్మతీగాపూలుగోయుచు । ఉన్నని భావములిమ్మనిమదిలో । నెమ్మతిగపూజనేర్పుగనుమన॥మంద॥ అంగము లోపలజూతాము - భుజంగభూషణుసేవచేతాము । అంగములోపలలిం గముగనుగొని-అంగసంయోగముశృంగారముగమన ॥మంద॥ మూడా రువార్లనుజూతాము- మనమోక్షద్వారముతలుపుదీతాము । వేడుకతో పోతులూరునివాసునియీడపింగళనడుమవీరగోవిందుని॥ అంద ॥ పట్టితి మమ్మమీపాదమురా - బట్టబయిటబ్రహ్మాపూజ చేతుమురా । గట్టిగశ్రీపో తులూరుయీశ్వరిదేవిపట్టిరినన్ను చేపట్టిరక్షింపుమీ ॥అంద॥

౮౯—పున్నాగవరాళి-అటతాళం.

పల్లవి.

బాలనుకృపజూడు-ఈశ్వరి బాలనుకృపజూడు ॥

అనుపల్లవి.

బాలనుకృపజూడుమేలుగయిప్పుడు-పాలజలధిమమ్మేలినయీశ్వరి॥బాల॥

చరణములు.

చిన్నప్రాయముననను-శిష్యకుశిశువునుమీదయను । మన్ననతో డుతచిన్నికొమారునివన్నెమీరగను యొసగినయీశ్వరి ॥బాల॥ గండ దోషములనూ-వేగమెచండివేసిదయనూ । అండపిండబ్రహ్మాండనాయ కి-గండముగడుపులండైయీశ్వరి ॥బాల॥ పాదకమలమందు-నీదయకు పాత్రుడనేనంపు - మోదముతోనామొరలాలకించె వేదగోచరనియెన్ను దుయీశ్వరి॥బాల॥ అంతరంగముననూ-ఆపదచింతనతోడుతనూ।కాం తసంహరునిగన్నతల్లిమా-చింతలుదీర్పుముశ్రీగురుయీశ్వరి ॥బాల॥ నేర ములెన్నకుమీ - శిశువునుపారమైనదయనూ । మేరుశిఖరమునవీరగో విందస్వామియీశ్వరిసాష్టాంగంబులు॥బాలను॥

౯౦—మేలుకొలుపు.

పాలుగొనరేలమ్మలార-పాలుగొనరెయక్కలార । మానకనుసే వించువారికి-మధురమగుపాలూ ॥అమ్మాపాలుకొనరే ॥ జ్ఞానవిరహులై

నవారికికానరాదుత్రికూటపర్వత - సోనదేశమునందుచీకటికోనలోపల నూ। పూనిముప్పైయారుఆవులుపొసగమేయుచుగననసమరస - ఐన జీవన్ముక్తికినిసుఖసంధానమగుపాలూ॥ అమ్మాపాలు ॥ రెండుకొండలనడు మకొంచముగండివయ్యనదూరియాభళి-పండువెన్నెలబైటసమరసభా వమునసమరీ। కండగలజోధాగ్నిశిఖరనుగాచి లెస్సగవడియబోసిన - దండిరుచులనుదెలసినా వేదాంతమగుపాలూ॥ అమ్మాపాలు॥ మొడద భుజగముజాడగ్గైకొనిగడుమటావులుదాటిమెల్లన - చాయకాలువవం కత్రోవలగడచివేడుకల తొడసితొడబడివడశిఆవు - మొడదభుజగ మువేగపంటలు - తొడసితొడబడిపితికితెచ్చినచోద్యమగుపాలూ॥ అ మ్మాపాలు॥సారమగుచుసరస్వతినదిచేరువననొకచంద్రగుండము-తీరము నమధురసన్నుతిధారలుకగనూ। కోరిసద్గురువాక్యపద్ధతిదారితెలసిమ నోజపంబున - చేరినేర్పునపితికితెచ్చినచిక్కనగుపాలూ॥ అమ్మాపాలు॥ సరసమగుభవరోగములకును-అవుపథంబిడిదీనిగ్రోలెటి। పురుషులకు మరిజననమరణము లెరుగరెన్నడునూ - కరుణతోచెంగల్వపురమున గు రుడుయీశ్వరికరుణచేతను సరసపదమునఉద్భవించినసౌఖ్యమగుపాలు॥ అమ్మాపాలుగొనరే॥

తిరివీధిబాబయ్యగారి శిష్యులు పొదిలెతాలూకాలో
చేరిన గుండ్లసముద్రము కాపరస్థులైన
—*(వేమలక్ష్మీపతిఅయ్యగారుచెప్పినకృతులు)*—
౯౧—రాగం పున్నాగవరాళి —చాపుతాళం.

పల్లవి.

అమ్మేవారము - దీను - నమ్మేవారము।

అనుపల్లవి.

అమ్మేవారముయిమ్ముగనెప్పుడు - కమ్ముకున్నమాకొర్కములుతెగ॥

చరణములు.

రాజసతామససాత్వికముల- రమ్యమైనశ్రీరాజుకునుతెగ॥నమ్మే॥
ఆరుగుణములఅమరబట్టుకొని - అలంపూరిలోఅంబకునుతెగ ॥నమ్మే॥
నైశ్యకులములోనైపుతెలసుకొని-నైనుమదంబులవల్లగనుమే ॥నమ్మే॥

దూషణచేశేదోషకారుల-పాషాణముతోపళ్లువిరగతెగ ॥నమ్మె॥ అంటు ముట్టయనెఅమితగుణములను-అంటబట్టిఅరకానుకును తెగ॥నమ్మె॥ చిత్తు యసిమెటిచిల్లరదినుసులు-సత్తుమైనసరిలాభముజూచుక ॥అమ్మె॥ అష్ట మదములుశ్రేష్ఠలెరిగిగురు-నిష్ఠతోనుఆకష్టములన్నిట॥అమ్మె॥ సప్తవ్యస నములసందుతెలసుకొని-సప్తగిరులపైసాకారముకును ॥అమ్మె॥ పంచేం ద్రియములపర్వచేయకను - పొంచిపట్టుకొనిపోతులూరులో ॥ అమ్మె ॥ విత్తనంబుమాపీరగురుడుహరి-విశ్వములోపలవిస్తరించిమే॥ మమ్మె ॥ ఈ శ్వరిపాదముహితవుతెలియక-హాశ్యముజేసేఅంధకారుల॥అమ్మెవారము॥

౯౨.—రాగం ఆనందభైరవి-త్రిపుటతాళం.

పల్లవి.

ఆర్యశ్రీబాపనార్య - శ్రీతురిమెళ్లశౌర్యశ్రీధైర్యవర్య ॥

అనుపల్లవి.

ఆర్యఅంతర్లక్ష్యమెప్పుడు శౌర్యమునుమంటగలిపిధైర్యము
తోబ్రహ్మపదముదారితెలసినిలువెమనస॥ఆర్య॥

చరణములు.

ఇడపింగళలురెండు-జోడుగయెపుడు - జాడనుదిరుగుచుండు- వాడలోపలనైపుదెలుసుక మేడనడుమనిలచినీవు - వేడుకతోసంసార భ్రాంతులకూడియుండకేఘాలమునను ॥ఆర్య॥ హంసలజూచెవిధము-ఘ టములోయున్న - సంశయముడిగెనయము।హంసనెప్పుడుఆత్మలోపల హింసలేకనునాశికాగ్రము - హంసఓంయనెగురునిపాదమునిమిషమైనే మరారకుండవె ॥ఆర్య॥ చక్కగభ్రూమధ్యమూ-మిక్కిలిదృష్టిమక్కువతో జూచెమూ। చొక్కమగువేదాంతసారముగ్రుక్కనునుజిహ్వనుదీసుక- వక్కనైనసోహమునధిక్కరించక కలియుమనస ॥ఆర్య॥ పాతకములు తరిమీ శ్రీపోతులూరు-చేతనుగురునినమ్మి। మాతయీశ్వరిచేతయిప్పు డుఘాతకములోమునిగిపోయను - చేతనైశెంభులింగస్వామినికనుపో వెచెలియ ॥అర్య॥ కరుణించిరక్షించెను-శిష్యులనెల్ల-అరమరలేకుండను। వరములిచ్చెను అజపమార్గము-స్థిరముగశ్రీబాపనార్యులు - వరుసతో హంసలనునెప్పుడునాలలాడుచువుండుమనెను॥ ఆర్యశ్రీబాపనార్య॥

౯౩—రాగము సురట చాపుతాళము.

పల్లవి.

పతిమాటనిగురుసతతమెప్పుడుమతినియున్నది ఆడది।

అనుపల్లవి.

పతిమాటెప్పుడుపరవచేయకనుకసురుకొన్నదొకగాడిది ॥

చరణములు.

గురుమాటెప్పుడుగర్వములేకనుగురిగానున్నది ఆడది।మర్మము దెలియకనిర్మలమెరుగక కర్మమునున్నదిగాడిది ॥పతి॥ అండపిండబ్రహ్మాండములన్నియునిండియున్నదిఆడది। కండలుబెంచుకమొండిమనక్కవలెచెండితిరిగెదొకగాడిది ॥పతి॥ నీమముతోడుతకామము దెలసుకస్వామినిదెలశినదాడది-ఏమిదెలియకనుమోహముపెంచుకొనికామమునున్నదిగాడిది ॥పతి॥ పురుషులచూచితెపొరలకమనసుసరిగయున్నది ఆడది। మరశెమెకపువలెమేనుదిప్పుకొని ఆడుచున్నదిగాడిది ॥పతి॥ పెద్దలచూచితెబుద్ధిగయెప్పుడుసద్దుగనిలచినదాడది। పెద్దగ్రహమువలెరద్దుజేసుకొనిమొద్దుగనున్నదిగాడిది ॥పతి॥ అంగములోపలలింగముకనుగొని సంగతినున్నదిఆడది। చెంగలించుచుపొంగుచునరులను భంగపరచినదిగాడిది ॥పతి॥ గురుదెపతియనిపరము దెలుసుకొనిసరిగనున్నదిఆడది। గురునిమనసునరునిగజూచుకపొరలుచున్నదొకగాడిది ॥ పతి ॥ షడ్గుణములనుసారము తెలసుక భగ్గునిగనుగొనుదాడది। వర్గములోపలవగచికలసుకొనిసిగ్గులేనిదొకగాడిది ॥పతి॥ చతురాక్షరమగుపోతులూరుపీరసతతముదెలసినదాడది- హితవుగఆత్మలోయీశ్వరిపాదము మతినదలువనదిగాడిది ॥పతి॥ మరువకతిరువిధిగురునిమంత్రమేమారకయున్నది ఆడది। కారణగురునిసారము దెలియకమారిపోయినదొకగాడిది॥పతిమా॥

౯౪—రాగము సావేరి చాపుతాళం.

పల్లవి.

శివశివయనియెమంత్రముచెవులకుస్థిరముగదెలసేదెన్నటికో।

అనుపల్లవి.

శివనామమునాజిహ్వాయెందునసిద్ధమునుండేదెన్నటికో ॥

చ ర ణ ము లు.

జాగ్రస్వప్నసుషుప్తులు దెలసి జాగ్రతనుండెదెన్నటికో - అగ్రజన్మమంతు దెలసుకొని స్వగృహమెరిగెదెన్నటికో ॥ శివ ॥ భర్గునిమదిలో బాగుగ నమ్ముక వర్గము దెలసే దెన్నటికో - మొగ్గక కామునియగరగొట్టి నే నిక్క తెలసుటదియెన్నటికో ॥శివ॥ ఆరుగుణములను అరగ నమ్ముకొని మేరువయెక్కే దెన్నటికో ॥శివ॥ కోరిక లేకను కామగృహములో చేరువ తెలసే దెన్నటికో - ధరణిలోపల ధర్మము దెలసుక ధాతనుగూడెదెన్నటికో॥ శివ॥ కుండలిస్థానము నిండుక యుండెకూర్మము దెలసే దెన్నటికో - మంతె టిఆపో జ్యోతి నిజూచుక మరణము దెలసే దెన్నటికో ॥శివ ॥ స్వాతిమెరుపు వలెపోతులూరుగురుఖ్యాతిగ జూచే దెన్నటికో - పాతకములుపోతరిమెయీశ్వరిమాతను తెలసే దెన్నటికో ॥శివ॥ మరువక తిరువిధి బాపనార్యుల నుమనసున దలచే దెన్నటికో - హరహరయని నామనసులోపల విజవిగబలికె దెన్నటికో ॥ శివశివయని యెమంత్రము॥

—*(వేమాలక్ష్మణాచార్యగురుస్వాములవారి శిష్యులు)*—

చుండూరు రాఘవయ్యగారు జెప్పినకృతులు.

౯౫—రాగం పున్నాగవరాళి చాపుతాళం.

ప ల్ల వి.

అంబానను బ్రోవవే- శాంభవి రావె- అంబానను బ్రోవవే।

అ ను ప ల్ల వి.

అంబానను బ్రోవుడింభనుత భక్త ।

బంభాపాలన బింబోదరీ రావె ॥అంబానను॥

చ ర ణ ము లు.

బిందూ-బీజము రెంటి సందు-పొందియున్నా-వందూ-డెందము గనుగొందూ।ఇందుముఖి నిన్నెందు జూడ పర-మందు వెలుగుకృతులందు విందునమ్మ ॥అం॥ వాణీ-విద్యకు మూలవేణీ-నిర్ణయరాల-రాణీ-నిజమె రాజధానీ। సన్నుతించ మొర లెన్న నీకన్న నాకున్న దేమి వేగ విన్నవించితి తల్లి ॥అం॥ శౌరీ-శత్రుసంహారీ-పరముకోరు-వారి - ప్రణవమూలకారీ। దారినీవెసర్వార్థములకుపర-దేవి రావె భక్తదరులు జూపవె తల్లి ॥అం॥క

రుణీ-కారణముక్తాభరణీ-చరమశేష-స్మరణీ-జేర్చవె ధర్మపురినీ। పరమ కల్యాణినీమరుగుజొచ్చినమూల-మెరిగిచి స్వయసుఖమురుదుజూపవమ్మ ॥ అం॥ అంబీ-అంబరవీథిబింబీ-శంభురాల-గంభీ - జయముపలుకుడింభీ। అంబుజనేత్రివిడంబములకీర్తి-గంభీరమగురక్షణంబు జేయవమ్మ॥అం॥ రస నీ-రాజయోగపసనీ-రసికులకెల్ల-వశినీ-రాగాదూలకసినీ।పసనీవెపరమ నివాసదాసహృదయ-రసతీలరాగాదెరాఘువేంద్రుడెుర ॥అంబ॥

౯౬—రాగము నాదనామక్రియ అటతాళం.

పల్లవి.

అన్నపూర్ణరావే - నాదుకన్నతల్లిపీవే ।

అనుపల్లవి.

అన్నపూర్ణనీకన్న ఇతరులెవరున్నరనుచుమదినెన్నిదలంచెద॥అన్న॥

చరణములు.

చిన్నవాడననుచు - నాపైయెన్నవేమి గడుచు । ఎన్నివిధంబు లవేడినందుకా - పన్నతభక్తులనాదరించవే ॥అన్న॥ సర్వరూపివైన - నన్నివుకరుణజూడవైన । వరములనుచునీమరుగుజొచ్చిగురు - పరము జూపుమనిప్రణమిల్లితినే ॥అన్న॥ దుష్టసంహారాది-దేవి సృష్టిపాలమోది । అష్టకమలమందిష్టయోగసదృష్టినిలిపినాకష్టముదీర్చవె ॥అన్న॥కరు ణజూడమనుచు - దేవికోరిమదినిదలతు । ఆరుచక్రముల కావలయుండె - నీరుపీఠముననిండివెలింగెడి ॥అన్న॥ బిందుపీఠమున-దేవి పొందిక మరియున్న । సుందరాంగినీవెందుయున్ననా - హృదయమందుపదమం దిగణించెద ॥అన్న॥ జ్ఞానయోగమున-నీదుగానమమరియున్న । పూని నీదుశరణన్నవారికను - వీణెతుదంబరఘనస్వరములతో ॥అన్న॥ ఏలనే లశమ్మ-తల్లిమూలరూపినమ్మ । లీలవేయుకమలాలరాణిఫల మీాయువి కుంఠపరసుఖమునకై ॥అన్న॥ ఎన్నివేడుకొంటి-తల్లినిన్నువిడువనంటి। ఎన్నిజన్మములకెన్నిదుఃఖములో - ఎన్నియిడుములేనోపజాలనిక॥అన్న॥ ఎంతచిత్రవతివె - నన్నివు చెంతజేర్చవటవె । పంతమేల నిన్నంతరంగ మున - ఎంతుదలంతుభజింతునెప్పుడు ॥అన్న॥ కాశి అన్నపూర్ణ-నీకు దోశిలొగ్గియున్న - దాసుడనుచుపర దేశినైనకృప । జూచిపిలచినను

వాశగి నేలవె ॥అన్న॥ యోగమందిరమున - తల్లిబాగు వెలసియున్న ।
రాఘవేంద్రునికిరాజ్యయోగపదభోగ మొసగినను వేగమెకావవె॥అన్న॥

౯౭—రాగం పున్నాగవరాళి చాపుతాళం.

పల్లవి.

నిను వేడితితల్లిననుబ్రోవవె-అంబరావె-నినువేడితితల్లిననుబ్రోవవే ।

అనుపల్లవి.

నిను వేడితితల్లిననుజూడవైతివి-ఘనపాపిననుచునీ కరుణదూరమేమొ॥ని॥

చరణములు.

పాలనజేసినీభక్తులరక్షించ । జాలము జేశేవులోలాక్షిరోనేడు॥ని॥
చేసినతప్పులురాశిగొప్పదేమొ - చూచికరుణజేశిదాసినేలవమ్మ ॥నిను॥
కొంగలగూడినేతంటజేశినదోష । మంటికాలునిచేవిల్లంటబడగలేను॥
నిను॥ స్త్రీలమోహాములోచిక్కపడుచునాదు । మూలమెరుగలేకము
నిగిపోతినయ్యొ ॥నిను॥ పెద్దలదూషించిబుద్ధిలేనిదోష । మొద్దొయముని
వద్దగుద్దులోర్వలేను ॥నిను॥ పేదలబట్టినేబాధాలుబెట్టిన । వ్యాధులుబ
డలేనుపాదముజేర్చుకొ ॥నిను॥ నమ్మకపలుకుల రమ్మనిసాధుల । సొమ్ము
దొంగిలించిరొమ్ముదట్టినదుష్ట ॥నిను॥ పరులద్రవ్యముకోరినరులకష్టపెట్టి।
కరుణలేనికర్మమరణమేమొతెలియ ॥నిను॥ బాలభావమున లీలదెలియ
నట్టి । బాలులచెవ్వృధకాలముగడిపితి ॥నిను॥ పెక్కుగుణములందు పి
క్కటిల్లువిషయ । సొక్కుదెలియలేక చిక్కుపడితినయ్యొ ॥నిను॥ దార
పుత్రాదులగౌరవంబుజేశి । చేరినిన్నుగొల్వ దారిదెలియనైతి ॥నిను॥
ఎన్నితప్పులున్నమన్ననజేశినీ । కన్నబుడతబేగినన్నినీజేర్చుకొ ॥నిను॥ని
గమవేదిరావెయోగపదముజూపి - రాఘవేంద్రుమొర వేగరక్షింపవె॥

౯౮—రాగం ఆనందభైరవి అటతాళం.

పల్లవి.

దేవినిన్ను విడువజాలనె - అతివేగరావె
భావమందు వదలజాలనె ।

అనుపల్లవి.

దేవినిన్నువిడువజాలకావదేమికరుణబాల ।

రావదేమినిలువజాల-భావమేమొదెలియ[్రమోల ॥దేవి॥

చ ర ణ ము లు.

సతిపతులన్యాయమందెగతినిమనముపొందఁ ట్లు । రతినినీదుది వ్యపదము[్రతినిజేసినిలుపవమ్మ ॥దేవి॥ రేయుపగలునీను సేవ- జేయుచుం డనాకువరము।లీయకుండువిధము యేమొ చెయ్యివదఁబోకువమ్మ ॥దేవి॥ యుక్తియూహలనుబుధులురక్తిజేసినీదుదివ్య । ముక్తిపదముపొందిరట్టి యుక్తినాకుజూపగదవె ॥దేవి॥ నీను చింతనాదుహృదయ పాదుచేసుకొన్న వేద । వేదిరావెమోదమేదెవేదసారరూపిగదవె ॥దేవి॥ చంద్రవదన మునులుమోగనందమందుబిందుకన్య । పొందుజేసిగొందిమోక్షమందిరందునిలుపగదవె ॥దేవి॥ కాళినాదుబిందుకళలలీలలమితములునుజేయు । మూలతల్లికల్పవల్లియేలరాదెకరుణలేదె ॥దేవి॥ తారకాద్రిశిఖరమునధారజారియేరుబార । చేరిజలకమాడినీదు-పరమదరిశనమునుజేతు ॥దేవి॥ కొండబిలమునందునీనునిండుకళను తెలుసుకోని । పండువెన్నెలాదుపరమబండనమునయుందునమ్మ ॥దేవి॥ రండముండలందుకొలువు నుండచేయమనములేమ। చెండినీదుఅండజేరిమెండుసుఖముగొందునమ్మ ॥దేవి॥ వేయుకంబములమేడబాయరానిదేవకన్య । జేయుకొలువుకూటమునజేర్చిబ్రహ్మవిద్యనొసగు ॥దేవి॥ హృదయకర్ణికాంతమధ్యచదరుచేశిమిగిలిమనము । కదసిప్రణవరవములందుకుదురుజేశినిలుపవమ్మ॥దేవి॥ పంచభూతములనుబట్టిఎంచినొకటిజేసినట్టి । పంచధారనొసగినీదు పంచజేర్చియుంచవమ్మ ॥ దేవి ॥ రావెసర్వలోకజననిరాఘవేంద్రుమొరను చూచి । బ్రోవకున్నదిక్కులేదెభావమందుమరువలేనె ॥దేవినిన్ను॥

౭౭—రాగం కేదారగౌళ.

ప ల్ల వి.

గురుకరుణచే గగనకుంభకంబుననిలచి ।
గురిలేనిహేమపదగుహ్యమునతొరతుర ॥

చ ర ణ ము లు.

చిరునవ్వుముఖముచేచినేత్రమధ్యమున - పరమగురునుజ్యోతి ప్రజ్వరిల్లగను । అరుదుగురువీక్షణముఅంతరాళముచించి - అరసికైవ

ల్యాపకమమితమై మెరతుగా ॥గురు॥ కోట్యార్కులనుమీరికోమలంబైన త్రికూటమధ్యమునందుదివ్యలింగమునన్ । పాటించిబ్రహ్మపదపరమహంసనేను - ఘటియించినిర్మైట్యటకదసివెలుగుదునూ ॥గురు॥ అసిపదంబగునిర్మలానందపదమునై - భసితనేత్రమునందుపరమాత్మయగుచున్ । వచియించరానిచిదవహ్నిజ్వాలకుమధ్య - దశలక్ష్మణార్యగురుధర్మమునమెరతుగా ॥గురుకరుణ॥

౧౦౦—రాగం - కేదారగౌళ.

పల్లవి.

సహస్రదళములనుమీరి వెలయుసహస్రారమున ।
మహాలింగరూపమై మహిమ మెరయుదునూ ॥

చరణములు.

దేవాదులకునెల్లప్రకాశమైనట్టి- దేవాంతమునయెపుడు తేజరిల్లుదునూ । భావించిబ్రహ్మబీజముపైనికెలుగిందు- గావించిసత్పదముఘనమునై మెరసిగా ॥సహ॥ ఆద్యంతములు లేనియమితమాహాజ్యోతి - నాద్యంతములునిండినదియెపరమగుచున్ । అధ్యాత్ముడగుగురుని ఆదిప్రణవాంతమున-వేద్యమైనలీలయెపుడువెలుగుదునూ ॥సహ॥ మండలత్రయములకుమహానీయపరమగుచు - మండుచుండెడిజ్యోతిమధ్యప్రదేశమునన్ । మెండుకొనివెలిగెడివెలుగులక్ష్మణగురుని అండగాయకచిదానందమునమెరతుగా ॥సహస్రదళములను॥

౧౦౧—రాగం కేదారగౌళ

పల్లవి

మలినమింతయులేక మస్తకసిద్ధపచేత ।
అలగుజగములకల్ల అతిపతియునైతిగా ॥

చరణములు.

సూర్యచంద్రులమధ్యసరినీటిభావమున - చర్యవశ్యములైననూటిదెలసితిని। శిరముద్వారముదూరిశిఖశశినుగలసిఓం-అరయప్రణవమునైయ్యుహాయిజెందితిని ॥మలి॥ త్రిగుణభావముమీరిదీపస్వరూపమున-గగనముద్రలోయుణువుకారణంబాయన్ । భాగ్యలక్ష్మీనిగూఢభోగదా

ముడనేను- నాజ్ఞద్వయమధ్యమునసొంపు మెరయుచుండగా ॥ మలి ॥ పరగ నామృతమైనపోతులూరీశ్వరి- పురబాపనార్యులు పుణ్యమిప్పై మెరయుచు ।వ రవేమలక్ష్మణులవాక్యంబునమరినే- పాంసనందముచ సుధవాలలాడితిని॥

౧౦౭ — రాగము కేదారగౌళ.

పల్లవి.

శ్రీగురుమహిమనెచిత్రాసనమునందు ।
యోగప్రణవజ్యోతి వెలయుచుండుదును

చరణములు

పంచముద్రయులను జేరి ధ్యానసనము చేసి - పరమ శివ స్వర్ణభాసము నం దమరి । పద్మానయనాగ్రమున ప్రజ్ఞతో దీపించి- పరమభక్తుల కెల్లపదవి యొసగుచుండగా ।శ్రీగు॥ జలజమధ్యమున సంగజయ భేరిమ్రోవగను-మలయు సుషుమ్న స్థానమే మహానియమ గుదురా । అలరుపూర్ణజ్యోతిఅంబరంబనువీధి చెలగి మోక్షజ్యోతి చక్రమున మెరతురా ॥శ్రీగు॥ అగ్ని తేజంబైనయమిత పోతులూరి- భద్రమై నేత్రపద్మమున పావనముచేయరా । పద్మముల పైదళము విలసిల్లతగురుని-స్వర్గ సింహాసనమున మెరతురా ॥శ్రీగు॥

౧౦౮—రాగం కేదారగౌళ.

పల్లవి.

సుఖరాజయోగంబు సుందరంబై నర్త- ప్రకాశమైన ఆనంద తేజమునరా॥

చరణములు

ముక్తికాంతను యేను ముంగిటను వుంచుకొని - భక్తియోగము దాల్చిపొంపుతా చేసి । ముక్తిగముగా నిచె మెరయు సహస్రారమున - రత్నప్రణవజ్యోతిరమ్యమై మెరతురా ॥సుఖ॥ బ్రహ్మరుద్రాదులు భ్రమజెంది కనలేని - సిద్ధలాపోత జ్యోతి నేత్రమధ్యమునరా । హంసమ్మను చు హంస ఊర్ధ్వముచేచి నిల్చెటు - బ్రహ్మపదమునందు ప్రజ్వరిల్లుదునురా ॥సుఖ॥ సురరాజ ఘనమైనశక్తిపోతులూరి స్థిరనాదజ్యోతిసారము బాబు మెరయురా । పంచమనేత్రజ్యోతి లక్ష్మణ గురుని - పరమమైనటు నిరాపరమునై మెరతురా ॥సుఖ॥

౧౦౪—రాగం కేదారగౌళ.

ప ల్ల వి.

ఇదియెపరమానందమింపుతోజూడశివ ।
పదవికైవల్యమున ప్రబలుచుండుదును ॥

చ ర ణ ము లు.

కన్నుదెరచియుగురునికరవీర్యముననిలచి - ఎన్నశివపదమునందెపుడు వెలుగుదునూ । పన్నగంబునులేపి షట్కుండలితుదను సన్నుతించగ సర్వశూన్యమునమెరతునే॥ఇది॥ జోడుహంసలబట్టిజాడనెపోనగ - నిండుపున్నమబయలుదండితేజమునే । అండకానిపరమాత్మునతితుర్యపదమునను-మెండుసుఖవార్ధినై మెలగుచుందుదునూ ॥ఇది॥ శృంగాటమున నెపుడునువర్ణబీజముకడను-మంగళప్రదమైనమహితతేజమునే । సంగతినిదెలసినేసారాంశపీఠమున-సింగైనలక్ష్యసాధ్యాంగమునమెరతునే॥

౧౦౫—రాగం ఆనందభైరవి ఆటతాళం.

ప ల్ల వి.

ఎందులకుగురునిపాదమెఱుకనుండవే - మనస।

అ ను ప ల్ల వి.

బంధిలకులోనుగాకపరముగోరవే ॥

చ ర ణ ము లు.

సుందరాంగిజాడజూచిచొక్కియుండవే-మనస-కందువతోబ్రహ్మపదముక్రమముదెలియవె॥ఎందు॥జాతిభేదములుమానిజన్మమెరుగవే-మనస-పాతకములుద్రోలిగురునిపంచజారవే ॥ఎందు॥ నాళముననమరియున్ననాదమెరుగవే-మనస-చాలువేయుస్తంభములచపికెదూరవే॥ఎందు॥ అష్టదళపీఠమునమరియుండవే-మనస- నిష్ఠతోగైకొన్నగురునిదృష్టినదలకే॥ఎందు॥ కుంకుమపువ్వుచాయకుదుసగురుతుదెలియవె-మనస-శంకలేకపరమబైటచేరితిరుగవే ॥ఎందు॥ కోలనుగలను మెళుకు వతొకళను దెలియవె-మనస-అలశినచిత్సుఖరసమనుభవించవే॥ఎందు॥ చక్కనిచోక్కందుతనువుచిక్కమరువవే-మనస-మిక్కిలికైవల్యపదముమెక్కుచుండవె ॥ఎందు॥ జాడపోతులూరుయీశ్వరిమేడజేరవె- మనస-వేడుకతోతి

రువిధిబాబువెంటనుండవే॥ ఎం॥ అసిపదబోధందు మోక్షమమరియుండ వే-మనస-విశదపరచులక్ష్మణార్యుల వేడుకొనవే ॥ ౨దు ॥ రాఘవేంద్రు మొరనుకొనిరాజినొందవె-మనస- యోగమార్గమున జేరిభోగమందవే॥

౧౦౬—రాగం పున్నాగవరాళి రూపకతాళం

పల్లవి.

బ్రహ్మబోధ తెలుసుకొనవోయి-శ్రీయోగిచంద్ర-సద్గురు చేపరముగినవోయి

అనుపల్లవి.

బ్రహ్మబోధతెలసుకొని నస్మకచేపరముగనుట -
నెమ్మతినసోహముస్నది - ఇమ్మునమంట ॥ బ్రహ్మ ॥

చరణములు.

అందముసువర్ణకమల - మందుబింబుపీఠమున - సుందరిపర కన్యయున్నది - పొందీనవారి - కందిసుఖము చెందియున్నది। చిద్బిందుగాదె - మందబుద్ధిలేకయున్నదీ - పొందినఘనులె - బం ధమువిడనడినాళిమందిరమునజేరుకొని - జెందినసద్బోధవినవోయి - అందమెకాదా॥ బ్రహ్మ॥ ముప్పూరిముమ్మూలకోన- నొప్పిగొప్పసర్పమొక టి- తెప్పనపశ్చమవీధిని-ఘుప్పునలేచి - అప్పసహస్రారకుండలిసీ - మెప్పగమంచి-అప్పడుండెప్రణవవీధినీ-జెప్పినబోధ - కుప్పించివేదసార- చొప్పనజిహ్వానుగ్రోలి-కప్పినమైకాముజెందోయి-ఆరెప్పవిడక॥ బ్రహ్మ॥ ఆరిటిమూడిటిదాటి - కారుబాలలనుమీటి - ఏరులుమూడేకమనవో యి-పరమార్థమందు-జేరిబ్రహ్మకలుకువినవోయీ-ఆరెంటిమధ్య - ఎ ఱుకమూలమెరుగరాదోయి-ధరపోతులూరు-శేరిబాబులక్ష్మణార్య-దా రిదెలసిరాఘవేంద్రు-దూరిపల్కి-నట్టిపరమూనూ-ఆరూఢమిదే॥ బ్రహ్మ॥

౧౦౭—రాగ కాంబోగి ఆదితాళం

పల్లవి.

పలుకూ ప్రణవమెస్వరములులుకూ-దశవిధనాదం।
పలుకూప్రణవమెస్వరములులుకూ॥

అనుపల్లవి.

పలుకుబలుకుగురుతళుకునేత్రమున - లులుకుచిదంబర

కళను దెలసిన - ద్విదళమునందు ఘనసారము వెలసిన ||పలు||

చ ర ణ ము లు.

ఆశా-పాశాములనురోసి - దేశికుకుండె-దాస్యాధర్మమును దిని దెల [illegible] | వాసుదై నపరమేశుదరిశనము- శ్రీశ్రీత్రికూటము-రాశినున్న పగ దేశ కుంకుకళాభాసితరసమది ||పలు | గంగాత్రయమూలు వెలసినట్టి - గం [illegible] న [illegible] - శృంగాటమందుకలసినట్టి - లి [illegible] పుర [illegible] నయింగిత మే [illegible] - సంగిపలుకులునుత్రిజ్వరిల్లుచు - అంగలింగమధ్యసుఖము వెలసిన ||పలు|| చాలూసంసారమూలో నేలూ- పోలతున్న [illegible] | కీలూ దెలసీనసుఖము రాదూ - అలగినుషుమ్నాధారము బట్టుక | వెల యుప్రళయకాలాంతపదముగుని - డలగుసోహమదిహంసప్రకాశము|| యోంగామూలాముపోతులూరు- భగ్గుడై వెలుగు - యోగీతిరుపీధిశాప నాస్య - సొగసుమీరశ్రీలక్ష్మణగురువరు - సాగరాంతమునసమాగసహము సగిన - రాఘవేంద్రమునికిరకిణపదమది||

౧౦౮—రాగం ఆనందభైరవి అటతాళం.

ప ల్ల వి.

బ్రహ్మకులమువారిచిన్నది [illegible]

అ ను ప ల్ల వి.

ఇమ్మునకుండలిముమ్మూలలోన [illegible]

చ ర ణ ము లు.

సాధుసజ్జనులకుచిన్నది - మంచినేరసారము [illegible] | ఆధారములు దాటి ఆనందవార్ధిలో అమితిస్వయముకలిసియున్నది || బ్రహ్మ|| సుందరమైయ్యున్నచిన్నది - మంచిచూపుమధ్యను వెలుగుచున్నది|బిందుపీఠమునపొందిన [illegible] అందము వెలుగుచునున్న [illegible]|బ్రహ్మ|| రూపులోరూపైనచిన్నది-మంచిప్రాపుగన్నవారికన్నది | [illegible] ధ్యేయేకాంతస్థలమునవెలసేనిదీపమునున్నది|| బ్రహ్మ|| సూక్ష్మద్వారము నందుచిన్నది-మంచిసుఖరూపమై వెలుగుచున్నది | సాక్షిభోధగిన్న [illegible] జ్ఞులయెంచు-సర్వముతాననియున్నది ||బ్రహ్మ|| ఎంచికమూలమైనచిన్న ది-మంచివేరులేక వెలుగుచున్నది | [illegible] త్రికూటసామ్రాజ్యపదము

న-సారధారనైయున్నది- ||బ్రహ్మ|| అతిరబ్రహ్మము న్నది- మంచిఅ క్షిస్వరూపమైయున్నది । దీక్షత్రయముమీరిదివ్యజ్ఞా నలకు- మోక్షప దిమెనేనన్నది ||బ్రహ్మ|| జ్యోతిరూపమైనచిన్నది-మంచిపోతులూరీశ్వరి నన్నది । ఖ్యాతిగతిరువీధిబాలుత్రి సాఖ్య-కారణపద మెనేనన్నది|| బ్ర హ్మ|| సంగీతమైయున్నచిన్నది - మంచిశృంగాటవనములోయున్నది । అంగలింగసంగిబంగారుకోలనులో - గాఘవేంద్రుగూడియున్నది||బ్ర||

౧౦౯—రాగం నాదనామక్రియ- ఆదితాళ

పల్లవి.

గురునిభజించవెతుమ్మెద - గురుపరముచేకొందు వతుమ్మెద ।

అనుపల్లవి.

సుందళిమునమండితుమ్మెద - నీవుసూటిదప్పకజూడుతుమ్మెద ||

చరణములు.

గురుసేవజేయగతుమ్మెద - నీకుగురుతుదెలుపుగదెతుమ్మెద । ప రమపదముత్రోవతుమ్మెద - మూలప్రణవమంత్రమెకదెతుమ్మెద ||గురు|| మనసునిలిపి తేనితుమ్మెద యోగిమార్గదేశమునందుతుమ్మెద । దినకరు ప్రబలునెతుమ్మెద - దివ్యతేజమందున్నదెతుమ్మెద ||గురు|| రుద్రవీర్యము దితుమ్మెద - బుద్ధివద్దికళ చూడుతుమ్మెద । చిద్రూపమున వెలుగుతుమ్మె ద - సర్వభద్రమైయున్నదెతుమ్మెద ||గురు|| అనిలమార్గమునతుమ్మెద - హంసఆటలాడుచునుండుతుమ్మెద । పూనికోటలీలతుమ్మెద - దివ్యపుం జమైప్రబలునెతుమ్మెద ||గురు|| ఇడపింగళిమాధ్యతుమ్మెద - బ్రహ్మనాడిప్ర బలుచుండుతుమ్మెద । కుండలిశక్తితుమ్మెద - అంకుశముమిజేసినిలు పుతుమ్మెద || గురు || ఇష్టవార్ధినుండితుమ్మెద - తేనెఅష్టరేకులజారు తు మ్మెద|సృష్టిభావముదోలితుమ్మెద-జిహ్వాగ్రశ్లేష్మమైగోలవెతుమ్మెద ||గురు|| గురుకళయరెకదతుమ్మెద - వేరెగురుతులేక వెలుగుతుమ్మెద । తుర్యమై యున్నదెతుమ్మెద - సర్వపరిపూర్ణమున నిండుతుమ్మెద ||గురు|| పంచకో శములతుమ్మెద - తుదమించివెలుగుచుండుతుమ్మెద । ఎంచి త్రికూట ముతుమ్మెద - నీవువంచనచేయకెతుమ్మెద ||గురు|| జన్మదేశమున తుమ్మె ద - నీవుచరియించుచుండవెతుమ్మెద । తన్మయమరెకదతుమ్మెద - నీకు

తనివితీరనబోధతుమ్మెద ॥గురు॥ సిరిమించుయీశ్వరితుమ్మెద - చెలగిచే
రితిరువిరబాబుతుమ్మెద । కరుణబోధించిన తుమ్మెద - లక్ష్మణార్యులపద
మందుసుమ్మెద ॥గురు॥ రాఘవేంద్రుమొరతుమ్మెద - అదిరాణించిచూ
డవేతుమ్మెద । యఘములుబాపునెతుమ్మెద - రాజయోగమార్గమునం
దుతుమ్మెద ॥గురు॥

౧౧౦—రాగం కమాస్ - ఆదితాళం.

పల్లవి.

తరుణీగురుసెంతటివాఁడే ।

అనుపల్లవి.

ఎంతటివాఁడేయెంతటివాఁడూ ॥తరుణీ॥

చరణములు.

గురుపాదములమ్రొక్కబెట్టితీ - గురుసేవపూజలుజేసితీ । హరుని
వరములియ్యకోరితీ - వెఱపులేనిపదవిజెందితీ ॥తరు॥ తీర్థప్రసాదములి
చ్చెనే - తెలివితోననుదయజూచెనే । భూతిబూసిజోకొట్టెనే - పుణ్య
స్థానమునందునిలిపెనే ॥తరు॥ మంత్రపిండమునను జేసెనే - మాయపిం
డముమంటగల్పెనే । తంత్రవాదితలద్రుంచెనే - ధర్మబయలందుంచె
నే ॥తరు॥ జున్నుతేనెలపంచధారకూ - ఎన్నశక్యముగానిరుచులకూ ।
కన్నచోటనుండుధారకు - కలిగిమాగురుడిచ్చినందుకూ ॥తరు॥ పున్న
పువెన్నెలచెంతకూ - పుడమివిలక్షణబోధకు । సన్నదీక్షదూరినందుకు -
సంతోషమరయుటనందుకూ ॥తరు॥ అఖిలస్వరూపప్రదీపము - ఆత్మ
రామునికొలుపుజేసెము । వికసితయీశ్వరిపాదము - విఱివినమ్మియున్న
వారము ॥తరు॥ పాలనజేసీసధర్మము - బాబులక్ష్మణులయోగము - మే
లుతెలసిమదిజూచెము - మెఱగురాఘవేంద్రువాక్యమూ ॥తరు॥

౧౧౧—రాగం కమాస్ ఆదితాళం.

పల్లవి.

తరుణీసద్గురుబోధే ।

అనుపల్లవి.

సద్గురుబోధసద్గురుబోధ ॥తరు॥

చ ర ణ ము లు.

కలికిముద్దులగుమ్మకోరినన్ - కనుచూపులో మేలుదెలసినన్ । సులకనసుక్షేత్రమార్గమున్ - సూటిదప్పకజూచుచుండినన్ ॥తరు॥ పండువెన్నెలబైలుపంజరం - బల్ సుందరము చిలుకపల్కులుం । గండుతుమ్మెదలరోదనం - కడువిచిత్రమైనచోటునన్ ॥తరు॥ కప్పుకోడికూతకూశినన్ - కరకంఠునెళవెరిగియుండినన్ । అప్పుడుం సుప్రణవస్థానమున్ - అలరుచుండ సుఖమందినన్ ॥తరు॥ పాలతిచెయ్యివ్యక్తయుండినన్ - పొందుజేసినమేలుదెలసినన్ ।వలపుమరుపులేకయుండినన్ - వాడె వరయోగనుడుండినన్ ॥తరు॥ దర్శనుండు ధర్మమార్గమున్ - తనలో మెలగుగురుసూత్రమున్ । చెరువులేనిశుద్ధతీర్థమున్ - చేరిజిహ్వాగ్రోలమోదమున్॥ తరు॥ సకలకృత్యులుజేయుచుండినన్ - నాగసర్పముబట్టియుండినన్ । కుక్కనుగురిబట్టిజూచినన్ - కులుకులాడిమెదుటనిలచినన్ ॥తరు॥ ఆలనపాలనజేసినన్ - అఖిలస్వరూపముదెలసినన్ । కాలమందు దృష్టినిలిపినన్ - పరబ్రహ్మమునుచాయపొందినన్ ॥తరు॥ బాలకన్నెరసముతాగినన్ - బల్ కైపులో చొక్కుచుండినన్ । లీలపోతులూగుతెలసినన్ - లాలితంబగుస్వయమందినన్ ॥తరు॥ పరమబాబు లక్ష్మణార్యులే - పదవులిచ్చినసుఖరూపులే । అరయ రాఘవేంద్రునిపల్కులే - ఆనందమగుముద్దుధారలే ॥తరుణిసన్గురు॥

౧౧౨—రాగం భైరవి అటతాళం.

ప ల్ల వి.

మొరచిన్నదొకటుందిమోదించివననలె మొరచిత్రమవునురరామా -

అ ను ప ల్ల వి.

కరుణనిదయవుండకంటిమధ్యనుమేలు కనుగొంటినుకటిరరామా ॥

చ ర ణ ము లు.

చిత్రకూటంబదియుచిద్విలాసంబులును చోద్యమైయుందిరరామా । పాత్రమునపైనుండుసూత్రమెరిగినవారి గాయత్రిమాలమదిరామా ॥మొర॥ ముదితవిహారములకుమూలబీజముపైని మెలగుచున్నదిసౌజ్ఞరామా । సదమలంబెనట్టి సాయుజ్యపదమునది సారమైయుందిర

రామా మొర॥ బ్రహ్మాదులకునెల్ల భేదింపరానట్టి బ్రహ్మసూత్రంబదియు రామా ఆముకొనిసర్వలోకమ్ములనునిండితా - నెమ్మతిని వెలుగురరా మా ॥మొర॥ ప్రకృతిబీజంబునదిప్రజ్వరిల్లుచుశక్తి బ్రహ్మాండములునిండి రామా । వికృతివ్యాకులములనువిజ్ఞప్తిగుచుకామవిషయసుఖములనొసగురావరా ॥మొర॥ మాయమర్మముదెలక మగ్నులైపామరులు మరిచిక్కులన చిగిలి రామా । హాయిలేనట్టిసముదాయనరకములంది - అలసటగుయిలనురామా ॥మొర॥ పరమవిలక్షణంబమరిపదమునపురుషనీజమై కలుందిరరామా । అరియనుజ్యోతి బయలానందస్వయమయము ఈ పరివెలుగుచునుందిరామా ॥మొర॥ రాజమైరమ్యమురాజిల్లుచునురాజయోగిమైయుండిరరామా । భవియింపరానట్టిపరమాత్మసూర్య రిపవమువై వెలుగురరామా ॥మొర॥ ధీరులునుశూరులునుదివ్యజ్ఞానులు పరమ దేశమునజేరికొనిరామా । హారిమగుఆనందసరిసమగుసుఖవార్ధి వగమునమునిగి రామా ॥మొర॥ అమితమైలమిలమ్ము ఆనందపదము నామరియున్నదిదేలురామా । హేమతారకబిందువెలయుసహస్రారమునదేనుగనుగొంటిరారామా ॥మొర॥ అగ్నిసూర్యులమైనట్టియమితపోతులూరు అలరుచున్నదిసుఖము రామా । పతితపావనులైనపరమయోగిపథిశాలుపదలక్ష్మణుల్వేరామా ॥మొరచిన్న॥

౧౧౩—రాగం అసావేరి అటతాళం

పల్లవి.

రసముచిల్కురా - రామరసముచిల్కురా ।

అనుపల్లవి.

రసముచిలికిరుచిని దెలసి - మసలుచున్నమహిమనొంది॥రస॥

చరణములు

రెంటిమధ్యనూ - కమలనుంటిజూడనూ । జంటతేజరీతినున్న జంటబాయకనుప్రణవ - ఘంటనాదమందుకళలు మింటిపగటిశాలల్లోన ॥రస॥ పుండరీకమూ - నందుదండితేజమూ । అండబాయకను ప్రచండభాస్కరులుకోటి - నుండుతేజనుమరికంపందువెన్నెలబైలులోన॥ రస॥ నాడిద్వయములు - మూలనాడిప్రాడలూ । నాడిద్వయములను

బ్రహ్మ - నాళముం మనమరజేసికోడె తానుపడిగెలేచి సన్ను నెరచికమలము ధ్య ॥౧౬॥ అనలఅనిలమూ - గూర్చిఅమలయోగము । ప్రాణమునుబట్టికశ్చిమూసదిశనులేపిసహస్ర - స్థానమునసోహపట ము సారమమరియున్నగృహాలో ॥౧౭॥ అమృతబీజముల్ - రెండు ఆ[illegible]రూపముల్ । సమరసైక్యశోఘనొందసారమండలముజెంది - యమిత[illegible]యపదమునంది యలబ్రహ్మకమలమందు ॥౧౮॥ జయమునున్నదీ - ధర్మ స్వాయమున న్నదీ । నయనభాగమునవెలుగు - మయముబాబ లమ్మణాఖ్య - జయి లులోనమోహ[illegible]విబయిలుపరచినట్టిబ్రహ్మ ॥౧౯॥

౧౧౪—రాగము సౌరాష్ట్రము ఏకతాళము.

పల్లవి.

గురువుణేయున్నదిగ[illegible]తెలియమనసకూడియుండనూ ।

అనుపల్లవి.

కరుణవహించినభక్తులకుయిదిమూలకలిమియుండెను ॥

చరణములు.

కల్పవృక్షమూఘనసునులకుధర్మముకలిగియున్నది । అల్పమతులకెల్లయసుధ[illegible]యున్నది ॥గురు॥ పరముజేరచోర పడియున్నమార్గముచూచుకొండి । [illegible]గురుమూర్తిసెలవుతీసుకొనిజేరుకొండి ॥ గురు[illegible]పుణ్యము[illegible]యునచిలకపలుకులందుచిత్రమున్నది । సరకెనెలియదానిసా[illegible]లోమేలుసోహమున్నది ॥గురు॥ కమలమధ్యమునందు ఘనసత్రమి[illegible]యుడి । అమలపరంజ్యోతి ఆనందరూపమై ఆడుకొం[illegible] ॥గురు॥ యల[illegible]వెలుగుయేగుమక్కున్నది వెతుకుకొండి । అల్లమూర్ధ్ర[illegible]యుడి[illegible]మునఅమరుకొండి ॥గురు॥ సుఖమున్నచోటునసూర్యప్రభనుమీరుజూచుకొండి । యఘములుబాపిన యోత్తరామునికొలువుమెరుగుకొండి ॥గురు॥ చింతమానిలోనుచీకటిమధ్యనుసిరిని యున్నది । వత్తిలేనిజ్యోతివెలుగు ప్రబలమైనసత్తుయున్నది ॥గురు॥ నదులుమూడుజేరినాళమందునపరమునమరియున్నది । బుధులకెల్లకోటి పుణ్యనదులఫలముపొందియున్నది ॥గురు॥ ఆదిపోతులూరు నమరియీశ్వరిపదమునధికమున్నది । బోధించుతిరువీధిబాపనార్యులయొద్దబోధై

యున్న ౧ ॥గురు॥ యోగీంద్రులైన శ్రీవేమలక్ష్మణార్యు లొద్దియున్నది ।
రాఘవేంద్రునికి రాజిచ్చిన రాజయోగమన్నది ॥గురుమణి॥

౧౧౫—రాగం కల్యాణి చాపుతాళం.

పల్లవి.

పరమగిరిమార్గంబుపట్టుక పరుగులెత్తుచునుండెరా ।

అనుపల్లవి.

క్రూరసర్పము నెదురుకొని స్పైఘనవిషంబులు విసరెరా ॥

చరణములు.

గరుడనవృషభమిచ్చి వేగమె కాలునికడ నమ్మెరా । పరమునిడుకొని ప్రపంచముల శ్రీగురులక్ష్మణార్య దయానిధే ॥౧॥ కలుగుదూరిన యెలుకను ... స్పర్శము కెలుకుచునుండెరా । పలుకునమరిన బ్రహ్మరాయుడు ... పధించెరా । సులకననుసుఖవార్ధిలోవగ చెలగమనుగోలుండెరా । ... కునలుగునవే శ్రీగురు లక్ష్మణార్య దయానిధే ॥౨॥ ... శమానుసం ... వృగునునప ... లుసుమనుండెరా । కొంగగ్రుస్సైన ... న్యలుకోలు పోవుచునుండెరా । యెంగిలమ్ములముయెలుక తెలిసిన యోగసిద్ధులజాడలూ । మంగళప్రదమైన శ్రీగురు లక్ష్మణార్య దయానిధే ॥౩॥ ... కపంచమ్మ గములజగతిదిప్పుచునుండెరా । ... ... పుసముజేరెరా । ఆ యమనం ... లుతే ... ... మునుండెరా । భవునరింగిన ... శ్రీగురులక్ష్మణార్య దయానిధే ॥౪॥ ... నడిమీనమొక్కటిమకరిశిరమునుద్రుంచెరా । ... కొండలొ ... టిఅయిదుపాములబ్రమించెరా । యెంచిపోంచు ... దివ్యాగ్రమునుమును దిగభ్రమించెరా । మంచిమర్గము తెలియ శ్రీగురు లక్ష్మణార్య దయానిధే ॥౫॥ కుముటుకున్నది పేనుమేసువృక్షదళీనిమునవాడురా । ... నిగ్గుత్రిగిచంద్రగిరికబళించెరా । కదసిపస్తక మ ... ము ... సినసీరులూ । పదపడికై వల్యమునగురులక్ష్మణార్య దయానిధే॥

౧౧౬—రాగం ఆనందభైరవి ఆటతాళం.

పల్లవి.

కొట్టరా-భేరికొట్టరా-గురుమండలిలో-కొట్టరా భేరికొట్టరా ।

అనుపల్లవి.

కొట్టరఅంతస్సులోపలకట్టరయీమనసు నపుడు ।
పట్టరపద్మంబులోపలపట్టితిబ్రహ్మాంబుననుచు ॥కొట్ట॥

చరణములు.

మూటిమీాదనుముక్తికాంతను భాటదప్పకభక్తిచేతను । నూటిగనురులంతజేరినచోటుదెలసినాటెదనుచు ॥కొట్ట॥ ఎళిములారిటమీారి యీావలకళినుదెలసిబిలములోపల । వెలయుసహస్రారబిందువువెలుగుచుండెనాదజ్యోతని ॥కొట్ట॥ హాయికినిగాయత్రిమంత్రము స్థాయిజేసుక రెంటిమధ్యను । బోయిఆపోజ్యోతిబ్రహ్మాకాయమె స్థిరమనుచునెప్పుడు॥ కొట్ట॥ అండపిండబ్రహ్మాండములుతా నిండుకొనియేకంబుచిత్కళి । పండువెన్నెలబయిలుగనినేనండబాయకనుంటిననుచు ॥కొట్ట॥ జయము పోతులూరియీశ్వరిమయముబాబులక్ష్మణార్యుల । నయముదీసుక రాఘవేంద్రుడుస్వయమునందానందమందెని ॥కొట్ట॥

౧౧౭—రాగము మోహన ఆదితాళము.

పల్లవి.

సురదాగివలెరా - సుస్థిరమతులై - సురదాగివలెరా ॥

అనుపల్లవి.

సురదాగవలెంసారము దెలియవలెర -
ధారణయోగులకునెల్లధర్మమైనపదవి ॥సు॥

చరణములు.

కోనయున్నదిరా - కోనకునడుమవనయున్నదిరా - వనముమధ్యనువిమలముగువరజ్ఞానజ్యోతివెలుగుచున్నది - మేనుమరచిమూటిదెలసితానుతరచిధర్మపదవి ॥సుర॥ ముయ్యేటిలోనూ-ముచ్చటైన - తియ్యనిజలమూ- వేయురేకులపీఠినుండివెలయుచునుదిగజారమధ్య - అయ్యలందరుదృష్టిచదరకసయ్యనీపానంబుజేసె ॥సుర॥ కోటయున్నదిరా -కోటకులోన - పేటయున్నదిరా - పేటలోపలపుట్టతేనెలుబట్టవానిదిట్టనెరిగి - పట్టుగనందున్నయీాగలుఘట్టిగకాటందకనుతా ॥సుర॥ వృక్షమున్నదిరా-వృక్షమునందు- పక్షులున్నవిరా । పక్షులురెండేకమైతెరచికి

రైవేంపేనాడు - చక్షుస్థానమునందుమరిప్రత్యేక్షమై ప్రవహించునట్టి ॥ సుర॥ రామరామనుమీ-పృథివినందు-ప్రేమతోవినుమీ । సామజంబులుమెరిమిదింటిసోమసూత్రమునందుగట్టి-ప్రేమతోభుజియించినట్టి రామమైనముజెందినట్టి ॥సుర॥ అందమైనదిరా-నాశమునందు- ఆసోజ్యోతియుగం । బృందనాదముఘోషచేమరిజెందిపశ్చిమవీధికెగసి- పొందిసహస్రారమంచునందమగుహంసోహమనెడి ॥సుర॥ భక్తికైనదిరా- భావమునందు - ముక్తికైనదిరా । భక్తిముక్తులుపరముతానైశక్తితోవెలుగొందుచుండె - రక్తిమార్గముచేతజిహ్వాలిరక్తిధారనుజుర్రినట్టి॥సుర॥ పోతులూరుసురా-ప్రాభవమైన-మాతయీశ్వరిరా- జ్ఞాతలగువరబాబులక్ష్మణునీతిదెలసినధన్యులకుమరిపాతకములుపడగ జిమ్మిపరమపదమును జేర్చినట్టి॥ సురదా ॥

౧౧౮—రాగము తోడి అటతాళం.

పల్లవి.

అంతనీవుబ్రహ్మమయమెగ-సద్గురుమూర్తి - వింతలాయమదికిజూడగ॥

అనుపల్లవి.

అంతనీవుబ్రహ్మమయమె- అమగికమలమంటజ్యోతి -
విమలమైనదృష్టికుదిరివిధముతెలసుకొన్నవారి ॥కంత॥

చరణములు.

వాచబ్రహ్మమనుటయేమివదగదదియువస్తుగాదు - వాశిదశమనేత్రములోవనరుబాలతెలసువారి ॥కంత॥ జాలిచోటులన్నిమదినిసర్వదృష్టినొకటిజేసి - మేరుపదమునంటుకొనిమెలగుసుఖముగన్నవారి ॥కం॥ కామమునుబట్టినిష్కాములైనవారునాభి-కమలమధ్యవెలుగుచున్న కళను దెలసుకొన్నవారి॥ కంత॥ భక్తియోగముననిలచిరక్తిమార్గమునదలచి-ముక్తికన్యపొందుజేసిముదముజెందియున్నవారి ॥కంత॥ ఆరుచక్రముల హంసజేరితిరుగుదారిదెలసి - మేరుకుండలినిహంసమలయుసోహమనువారెవారి॥కంత॥ వెలుగుపోతులూరుపదమువెలుగు యీశ్వరాంబకళలు-వెలుగుబాబులక్ష్మణార్య వెలుగుజూచుకున్నవారి॥కంత॥

౧౧౯—రాగం భైరవి అటతాళం.

పల్లవి.

రసముపానముశాయువలెనూ-మనసుంచి తెలసిమరి సుండవలెనూ

అనుపల్లవి.

రసముపానము జేసి రామధ్యానము యెపుడ -
పొసగిముమ్మూలలో ముసుకుదీసియమృత ॥ రస॥

చరణములు.

అంటిఅంటనిపదవికోగి - ఆరెంటినడుమనుగ్రుష్టికుదిరి - కోం కుగాంళినుబట్టికోటి మధించి మదివెంటదిసుగుచు యెపుడు యేకాపుర ముగూడి ॥రస॥ గండిలోపలగండిజెందీ - అఖండభా: ముచాలపొంది - మొండుగి వెలిగేటిమేటిసద్గురుపదము - అండబాయక యెపుడుఆనందసా గిలగా ॥రస॥ స్త్రీలుపురుషులుగూడుకోనీ- నడుమస్వ్రకర్తను దెలసుకో నీ - చల్లమీాదనుసిగ్గుసఖియదీసినయట్లు - మెల్లనేయాకీతిమెలగుచును మతియెంచు ॥రస॥ పోతులూరిలోనీతిపొంది । ఆమాతయీశ్వరి పాద మందు-పతితపావనులై నవాబులక్ష్మణపదవి - మతిరాఘవేంద్రుడుమరి గ్రోలుచున్నట్టి ॥రసము॥

౧౨౦—రాగం ఆనందభైరవి అటతాళం.

పల్లవి.

ఏటికేజన్మమేటికే-కాటికిగాక-ఏటికేజన్మమేటికే ॥

చరణములు.

కోటిపాతకములదూరికాటుబడుటెగాక శ్రీ - మేటి సద్గురునిపద మ్ముపాటబాడలేనిజన్మ॥మేటి॥గాలమునజిక్కినట్లు కాలయముని చేతిపట్ల- జాలమందునబ్రహ్మసూత్రము మేలు దెలియలేనిజన్మ ॥మేటి॥ బ్రహ్మవేత్త లమనుచులోకభ్రాంతులువిడువంగలేక - నిర్మలనుజ్యోతిపాక నిలకడలే నట్టిజన్మ ॥మేటి॥ కుమతుబుద్ధులుచాతబట్టుకకులముగురుకులవారమను చు - నమరినాగెనయనసూత్రము నాణెము దెలియనిజన్మ ॥మేటి॥ అం గిలింగముమర్మ్యవెలిగెయమితమాహాజ్యోతి దెలియక- దొంగముచ్చుల వేషములబింగిపలుకులబలుకుజన్మ॥మేటి॥ సాధుసజ్జనపలుకులుకడుమో

దము తెలియంగలేక-వాదభేదములచేతవదురుచుదిరిగేటిజన్మ ॥మేటి॥ స
త్యాపో తులూరుయీశ్వరిసారముతిరుపతిబాల - నీతిదలిపెలత్మ్యగా
సిద్ధ లియలేనిజన్మ ॥మేటికేజన్మమేటికే॥

౧౨౧—రాగం ధన్యాసి-అటతాళం.

పల్లవి.

శరణుజొచ్చినవాడగుడనామొవినువాడపెక్ష్మిగాకి ।

అనుపల్లవి.

పరమపావనభక్తవరపద్మధరనుత వెలుగుచెలికిబ్రోవవె ॥

చరణములు.

శిరిరాజసుదనన్నరమరజేశవు - శిగిరాజూపమయ్యా శలిగినధ
య ఎమి ॥శ॥ జారపోంగుణధాముడై నెకాలమెరిగెలిరుగినైతేనో - గు
ప్త స్థమొగికె తులలగూపించినగర్వాంధ్యుమైనలగిత - అరవిందనే
త్రినన్నాదరించుటకు - పరముపలకినపపాలిచ్చనీత్రా ॥శ॥ పూవగి
నగధపుణ్యశేషమైనపూజశాయ్యనిలినో- పిరమించుమైనవల్యశ్రీలక్ష్మి
తోడుండసేవించమగిచితినో - కిరణమాలినవాసిగాచిరతించుట పర
మగ్గిగాంధవ్యప్రతాపమ్మా ॥శ॥ సుందరకాంచిపండనములయివిగో
లెంటమునునుప్రేపవే - బంధనముగుయోగశింగుంటమునవండితనను
కావవ-రట్టుచేలనీవోకరినపగమద్దొకొల్లనుజేసింగుచల్లించవే॥శ॥అర
యవోతు యారుయీశ్వరిగురుదేవ వరశాపనాశ్యలైకీ । వరయోగు
లైన ప్రేమమలక్ష్మ శాశ్యకిరుణచేసనుబిలచిరీ - పరమపావనమూర్తిపా
లించినను వేగ పరమపదమెసుఖబ్రహ్మమెవెలసిరి॥శరణుజొచ్చినవాడ॥

౧౨౨—రాగం నామనాదక్రియ అటతాళం.

పల్లవి.

ఏవూరయ్యామీదేవూరు ।

అనుపల్లవి.

అల్లతావునయున్నదిమావూరు ॥

చరణములు.

సంధిసందులకుమావూరు । అదిజెందిచేకొన్నాది మావూరు ॥ఏవూర॥

కోటిసూర్యకాంతిమాపూరు । అదికొమరొప్పుచున్నదిమాపూరు॥ఏపూ॥
సన్నబిలములోనమాపూరు । అదివున్నతమైయ్యుండిమాపూరు॥ఏపూ॥
ధారపాత్రమయ్యమాపూరు । అదిధర్మముదెలిసేరుమాపూరు ॥ఏపూ॥
కుక్కగుణములకుమాపూరు । అదికొక్కరించునయ్యమాపూరు॥ఏపూ॥
రెండుఇండ్లనడుమమాపూరు । అదిమెండుగవెలిగేదిమాపూరు॥ఏపూ॥
చిన్నచిఱుతలకుమాపూరు । అదిచిక్కేదికాదయ్యమాపూరు ॥ఏపూ॥
పుణ్యతీర్థమయ్యమాపూరు । అదిధన్యులుయెరిగేరుమాపూరు ॥ఏపూ॥
అంటిఅంటకుండుమాపూరు । అదిఅంటితెముక్తిచ్చుమాపూరు ॥ఏపూ॥
సాటిపోటిలేకుమాపూరు । అదివోకెఱుగరాదయ్యమాపూరు ॥ఏపూ॥
అగ్నిగుండమయ్యమాపూరు । అదిఆర్యులుదెలిపిందిమాపూరు ॥ఏపూ॥
నిష్ఠలేనివారిమాపూరు । అదిభ్రష్టుజేసునయ్యమాపూరు ॥ఏపూర॥
సోమసూర్యులనడుమమాపూరు । అదిసోమరసమొకదమాపూరు॥ఏపూ॥
మింటిమంటినడుమమాపూరు। అదివొంటుగవెలిగేదిమాపూరు ॥ఏపూ॥
మునులసంగమయ్యమాపూరు । అదిమొనసివిస్తరిల్లుమాపూరు॥ఏపూ॥
దీక్షత్రయములకుమాపూరు। అదిమోక్షపదమెనయ్యమాపూరు ॥ఏపూ॥
హరిహరాదులకెల్లమాపూరు। అదిఆధారమైయ్యుండిమాపూరు ॥ఏపూ॥
యెండనీడలేనిమాపూరు । అదియేగుదెలియరయ్య మాపూరు ॥ఏపూ॥
వర్తిలేనిజ్యోతిమాపూరు । అదియెత్తునయున్నదిమాపూరు ॥ ఏపూర ॥
యక్కడయున్నదిమాపూరు। అదిదిక్కుదెలియరాదుమాపూరు ॥ఏపూ॥
వేదసారమయ్యమాపూరు । అదివేద్యులుయెరిగేరు మాపూరు ॥ఏపూ॥
నదులుమూడుచేరిమాపూరు । అదినాశమైయున్నదిమాపూరు ॥ఏపూ॥
ఏమియెఱుగదయ్యమాపూరు । అదిఎఱుకకుతెలియదుమాపూరు॥ఏపూ॥
చిక్కుకోనలోనమాపూరు। అదియెక్కువైయున్నదిమాపూరు ॥ఏపూ॥
రక్కసులకెల్లమాపూరు । అదిచిక్కనిపదమయ్యమాపూరు ॥ఏపూర॥
రాజహంసలురెండుమాపూరు । అదిరాజీనదిరుగునుమాపూరు ॥ఏపూ॥
కాలసర్పమయ్యమాపూరు । అదిఘనులుబట్టేరయ్యమాపూరు ॥ఏపూ॥
బిందుపీఠమునమాపూరు । అదిపొందికయున్నదిమాపూరు ॥ ఏపూర ॥
బయిలూకుబయలైనమాపూరు । అదిబయలెబ్రహ్మమయ్యమాపూరు॥

పారపోతులూరుమావూరు। అదికార్యణబాబయ్యమావూరు ॥ఏవూరు॥
రక్షణపదమదిమావూరు । అదిలక్ష్మణగురుడయ్యామావూరు॥ఏవూరు॥
రాఘవేంద్రునికిమావూరు । అదిరమ్యమైయున్నదిమావూరు ॥ఏవూ॥

౧౨౩—యాలలు.

నాకన్నవాడనినిన్ను నే-చేకొన్నసద్గురుపదము । ఆకొన్ననిర్మల జ్యోతినీ - ఓలక్ష్మణార్య - నీకన్నజేగ్భవారెవరురా ॥౧॥ రెంటిమధ్య వెలుగుచున్నదంటినాపాజ్యోతిజూడ । మింటిగాయత్రిస్థానమురా-ఓలక్ష్మణార్య - అంటిసోహమందెసిలిచేరా ॥౨॥ తెల్లనికొంగనొక్కటివుల్ల మలగికోలనుజేరి । అల్లమేసువెక్కిజూచెరా - ఓలక్ష్మణార్య - కొల్లలు గనుగముజెందెరా ॥౩॥ గురుమల్లెతోటలోపలమాయిమల్లెహంసలురెండు। సారమల్లెవాసనదెలిశెరా - ఓలక్ష్మణార్య-పరమామల్లెసదిమెనిలిచేరా॥౪॥ సద్దులేనిపెద్దయేటివద్దనుందిసర్పమొకటి । బుద్ధిమంతులైనబట్టేరూ ఓలక్ష్మణార్య - కస్తురిర్వముండె నిలచేర॥ ౫ ॥ పారవారమని యేటి స్వరముజేరి పరమునైట । నీరుకోడినిండి ప్రబలేరా - ఓలక్ష్మణార్య-అరయపూర్ణ భావమిదియేరా ॥ ౬॥ ధర్మపురిలో బయిలున్నదిమర్మమె వరికిళవిగాదు । ధర్మరాజు దారిజూపెనూ - ఓలక్ష్మణార్య - నిర్మల మెనీలజ్యోతిరా ॥౭॥ శునకమొకటిపరుగుబారీ - మణికేశ్వరిరావుజేరి-సోనగురి యస్థానమమరెరా - ఓలక్ష్మణార్య - తానులింగమయమైప్రబలెరా ॥౮॥ ఆకులేని మాకుమీంద సూకరము ఊర్ధ్వమెరిగి । ప్రకట భక్తిని నిలచెరా - ఓలక్ష్మణార్య - రాకపోకలందెగబైరా ॥౯॥ వాడ గజము మహిమమీరి - సుదతిపొందుశాయగాను - ఉదితమాపజ్యోతిప్రబలేరా । ఓలక్ష్మణార్య - వేదవేద్యులని బలెరా ॥౧౦॥ పుట్టుగిట్టులేనిచోట పుట్టినబ్రహ్మాండమంత । పట్టుకోతె పసయేలేదురా - ఓలక్ష్మణార్య - ఇట్టిమహిమ లెన్నపశమెరా ॥౧౧॥ సాటిలేని మర్రిమీంద కోటిసింహములున్నావి । మూటిబట్టనన్ని నిలచేగా - ఓలక్ష్మణార్య-పేటుపైన నేనేమెరిశెరా ॥౧౨॥ పండుపండిపమిడిభరిణలుండగా దన జేరి । పండురసము పానమందెరా - ఓలక్ష్మణార్య - యుండుజగము న్నిమరిశారా ॥౧౩॥ అన్నరాత్రిపోతులూరు - విన్నారపీరగురుని-కన్నా

రయీశ్వరిపదమునూ - ఓలక్ష్మణార్య - నున్నార ప్రకూటభావమూ ॥ ౧౪ ॥ మూలాధారమూనబాబు । కీలుదెలిపె లక్ష్మణగురుడు । గీలబయిలై పరమూదెలిసెరా । ఓలక్ష్మణార్య । యూలలునీ వ్నవించెరా ॥౧౫॥

౧౨౪—మంగళహారతి.

అంబనీకుయిదుగో మంగళం - శంభునిరాణి దేవినీకుయిదుగో మంగళం ॥ అంబనీకు మంగళముడింభను పరివేయు కమల- రాంబుబ్రహ్మపదము నందాంబ ఆనందశోభి ॥ అంబ ॥ సుందరాంగి చూడశోద్యమూ-శతవరషమూలు - బిందురాంతరాళ మధ్యమము-పొందలేకనిన్ను బ్రహ్మానంద తపము నరసిమూల । మంపునాభి కవ లమునజెందిజూచె నీప్రకాశ ॥అంబ॥ రెంటిమధ్య వెలుగుచున్నవు - నడినాళమందు నంటి బిందు ప్రబలుచున్నవు । జంటనాగ స్వరముతోడ బంటిపరమ హంసనా - రెంటిచక్రదళములను నంటిప్రజ్వరిల్లుదేవి ॥అంబ॥ రూపములో రూపమైనవు - నిరూపమంపు - రూప సర్వశూన్యమైనవు - రూపనాదజీజకిం రూపకళలు విస్తరిల్లి । రూపసర్వలోకములకు రూపదీపమైవెలంగు ॥అంబ॥ అగ్నిబీజమ మరియున్నవు - గురుపోతులూరు- భర్గోనిగమసారమన్నవు - భర్గుబాబు సహస్రయోగ నిష్ఠణుండు లక్ష్మణార్య । మమురుండు పరముదెలిపె - స్వర్గసారనాక్షియనగ ॥ అంబనీకు యిదుగో మంగళం ॥

౧౨౫—లాలిపాట

లాలిమస్గురు వర్యలాలి జగదార్య - లాలి శ్రీలక్ష్మణార్యలపదివినెల్లా ॥ లాలి ॥ చూడశోద్యంబైన సుందరపుమేడ - గండిలోపలకమలమధ్యమునజూడ । పండువెన్నెల బయిలుపరము రంజిల్ల - పొగడుచుంపరె భక్తవరులుల్లసిల్లా ॥లాలి॥ సీతాంశుపీఠమున శ్రీలక్ష్మితోను - ఖ్యాతిగ గురుమూర్తికలసియుండగను - పీతవర్ణంబుననుప్రజ్వరిల్లగను - ప్రియముతో చెలులెల్లచేరి కొల్వగనూ ॥లాలి॥ సురలోకముని వర్యసూక్ష్మరూపమున - సర్వమును వెలుగుదువె సాక్షిరూపమున - మొరసేయు శృతులందు మొదటి రూపమునా - మెలగుచుందువెబ్రహ్మనాళ పరిపూర్ణ ॥లాలి ॥ నాడిత్రయములమధ్య నాటకనిజూ

చి - నాడుచుండగ హంసలీలనుతెలసీ - పడియున్నకుండలినిపై కెత్తి నొత్తి - పరము సుజ్యోతిరసపదవి జుర్రాడీ ||లాలి|| దేవాదులకునెల్ల దేవ మయ్యున్న | దేవియాశ్వారి పదము తేజమైయ్యున్న - భావింపతిరుపతి బాపనార్యన్నా - పదవిలక్ష్మీగురుడుప్రబలమైయ్యున్నా||లాలి||

౧౨౭—మేలుకొలుపు.

జీవనీవచ్చినతావు తెలసుకొన్న జీవబ్రహ్మైక్యమునీవెకా - జీవచిహ్నలేని దేవభావమందు జీవితేశ్వరుడ వీవెకా ||జీవనీవెకా|| ఆనందజలధిలో వాలలాడుచున్న - ఆపోజ్యోతికళనీవెకా - జ్ఞానాంజనముచేత కనుగొన్నవారికి - కుండలిస్థానమునీవెకా ||జీవనీవెకా || ఇడపింగళమధ్య విరివిగ వెలుగొన్న - జాడనీవెయని అంటిగా - యేడుమేడలమీద యేకమైయున్నట్టి కోడెతానుమీద వీవెకా || జీవనీవెకా || కొండలేడు దాటమండలత్రయమున మండుచుండెటి జ్యోతినీవెకా - అండజేసువారి కానందనాగ్గిలో అంబరవీథిని వీవెకా ||జీవనీవెకా || సర్వధర్మముల సారమైయ్యున్నట్టి - సర్వేశయాబ్రహ్మనీవెకా - కరుణచే భక్తులగాచి రక్షించిన కరకిరత్రపాణివీవెకా ||జీవనీవెకా|| పండువెన్నెల బైటపరముసై వెలిగేటి - భానుమండలపతినీవెకా - మెండుగ త్రికోణబ్రహ్మమండలమందు - నిండుకొన్న వెలుగువీవెకా ||జీవనీవెకా|| సాధనములకెల్ల సాధనమైయ్యున్న సాధుసజ్యోతి వినీవెకా|భేదమెరుగనట్టి బ్రహ్మవేత్తలకు బ్రహ్మానంద పదవివీవెకా ||జీవనీవెకా||అందుయింపు చాలయెందుజూచినను పొందికైయున్నాది నీవెకా - మందారపీఠము మహిమనుండుబిందు - మర్మదెలసిన వీవెకా||జీవనీవెకా సాహసమునజూడ సన్నబిలములోన - సోహపదమైయ్యున్ననీవెకా - మోహములేనట్టి మోహజ్ఞానులకు మురలీడుచున్నట్టివీవెకా || జీవనీవెకా|| యజ్ఞగుండమందు | సజ్ఞాన బ్రహ్మము సుజ్ఞానమైయ్యున్ననీవెకా - భర్గోదేవశ్యని పలుకువేదములు | పరమైనవారికి వీవెకా|| జీవనీవెకా|| ఆదిపోతులూరు యీశ్వరిపదమున - అమితమైయ్యున్నాదినీవెకా - భేదించిబోధించుబాబులక్ష్మణార్య బ్రహ్మబోధయెందువీవెకా||

౧౨౭—మేలుకొలుపు.

మేలుకొను సురలోకవర్య - మేలుకొను శ్రీలక్ష్మణార్య - మేలుకొను నాదివ్యదృష్టిని మేలుకొనవయ్యా ॥గురుపతీ మేలుకొనవే॥ బ్రహ్మమూలమునంటి కమలము ప్రజ్వరిల్లగ నూర్ధ్వవాకిట - యిమ్మునను శతకోటిభాస్కరువిధమునను వెలుగుచు । హుమ్ముకొని జలవార్ధిమధ్యప్రపన్నులు దయముచిత్రచోద్యము - సన్మతిని గైకొన్న ప్రమథులసారమండలమూ ॥గురుపతీ మేలుకొనవె॥ చూడఘనపది చంద్రమండలమండి సోకమార్గంబు జేరుక - నుండుగిరిపై మొండుగ వములునిండి మ్రోవగనూ - అండకొని ఆరెంటి మధ్యను పుండరీకమునందు హంసము-దంష్ట్ర ప్రణవజ్యోతి వెలిగే తారమండలమూ ॥గురుపతి మేలుకొనవే ॥ పరమజ్యోతై ప్రజ్వరిల్లెడి పదమునందమరాది మునివరుల రిపజలములనేత్రధారలు యమితమును గురియుచు । వరుసపంచాక్షరికి మూలము వేదవేద్యంబైన సూక్ష్మద్వారమున ముదమంది చెలగెధారమండలమూ గురుపతి మేలుకొనవే ॥ తారకాద్రిశిఖరమున కళతరుచువురుములు మెరుపుచిత్కళ - లరుదుఘనచిత్పదమునందు నయమితమై మండుచు-పరమసుఖరసభరితమగు ప్రానూన్యపదమై నిండి వెలగెడు గురుకులోత్తముల మరియుండిన జ్ఞానమండలమూ ॥గురుపతి మేలుకొనవే॥ అలరుగు పపదమలరు సద్బిలములరు నిర్బయిలందు వెలిగే। కులుకు ప్రణవజ్యోతి [illegible]కిలికి వికసించెను - తళుకుబెళుకులు తారతమ్యము లులుకుచు [illegible] మెళుకువను గైకొన్న సిద్ధులమహిమమండలమూ॥ గురుపతి మేలుకొనవే ॥ సన్నదిడ్డి వున్నతంబగు పున్నపేన్నెలనందుగు [illegible] చిద్బిందు ఛిన్నయమన్ని తానిండెను - యన్న శివపదమున్న చోట ప్రపన్నుల ద్వయభావమదిచే । కొన్న తన్మయ మోక్షమగు [illegible]కోనమండలమూ ॥గురుపతి మేలుకొనవే॥ అంతరంగమునందు వెలిగేయమితపోతులూపుయీశ్వరి - ఖ్యాతిగ వెలుగొందుతిరువిధిభావనా [illegible] - మతముమూలము మహిమదెలిపిన మద్గురుండగులక్ష్మణార్యుల - వ్రతముచే విహరించు నిర్మలయోగమండలమూ ॥గురుపతి॥

—*(చుండూరు రాఘవయ్యగారి శిష్యులు)*—

పూర్ణానందస్వామి జెప్పినకృతులు.

౧౭౭—రాగం నాదనామక్రియ అటతాళం.

పల్లవి.

కనుగొంటినయ్యా - మద్గురుపాదం - కనుగొంటినయ్యా॥

అనుపల్లవి.

కనుగొంటినయ్యా యాకమలనాభునినాదు -
హృదయకమలమందువుప్పొంగుచున్నట్టి ॥కను॥

చరణములు.

ఆదిఅంత్యములేని ఆకాశమునుజేరి - మోదమలరుచున మున్కిస్థానమునందు ॥ కను ॥ చంద్రసూర్యనాడుల్ సహజముతో దిగుగ-అంచుజేరినే నానందమునుపొంది ॥కను॥ సోహంభావమొంది సోలయగ పవనుని - కుంభకస్థానానగూడి తన్మయమందు ॥ కను ॥ ఆరుమెట్లు దాటి అంబరమునుజేరి - ముగురుమూర్తులకు మూలమైనప్రణవం ॥ కను॥ సగుణనిర్గుణములకు సాక్షితోనున్నట్టి - నిగమాంతవేద్యమునిండినచోటనే ॥కను॥ అవస్థలమూడిటికందకవేరునై సహస్రరేకులఘనశిఖరముననిలచినే॥కను॥రూపునామక్రియలురూపింపరానట్టి-విశ్వమంతయు నిండి వెలగిచిన్మయమొంది ॥కను॥ సుందరమగు పోతులూరులో వెలసినయిందిర యీశ్వరియినుకోటితేజము ॥కను॥ ఫాలభాగమునందుశోబులక్ష్మణపదవి - రాఘవేంద్ర గురురాయుడుండినచోటు ॥కను॥.

౧౭౮—రాగం మోహన త్రిపుటచాపుతాళం.

పల్లవి.

యోగినేపరమయోగినే - అద్వైతవైభవ। యోగినేపరమయోగినే।

అనుపల్లవి.

యోగినేనాధారకమలమునన్నియునుదాటుకొని -
వేయురేకులవీధియందువెలగుసోహముగన్ననిర్గుణ ॥యోగి॥

చరణములు.

చెందితీ నాలోపొందితీ - చిన్మయబ్రహ్మము - జెందితి-నాలో

పొందితి । జెందిచిదాకాశమునచిన్మయరూపమునం(బు - నిండివెలిగె
ప్రణవముననేనండజేరియేకమైన॥యోగి॥ఉంటినీ-నాలోనేకంటినీ-ఆనం
దమయుని-వింటినీ-నాలోనేకంటినీ । వుంటినిఆకాశమునవిర్విషయమైన
మాయదాటి - అంటిఆపోజ్యోతికిళనే నంమనైక్యముగన్నచిన్మయ ॥
యోగి॥ అందమూ-చిదానందమూ-పరిపూర్ణబోధ -అందమూ-చిదా
నందమూ । అందముయిందందులేకనన్నిదిక్కులుయేకమైతా - పొంది
వెన్నెలలోనయీశ్వరిబాలనుకనుగొన్నకేవల ॥యోగి॥ ఏకమూ - బ్ర
హ్మావలోకమూ-అద్వైతమందు-యేకమూ-బ్రహ్మావలోకమూ । ఏకము
తనలోనెప్రకాశమైవెలుగొందుకుండలి - పాకమెరిగిబాలులక్ష్మణపదవి
నందానందమొందిన॥యోగి॥ ఆయనే-తనలోతానాయనే-స్వయంజ్యో
తి-ఆయనే-తనలోతానాయనే । ఆయనేపరమాంతరంగస్థాయనే గురు
రాఘవేంద్రు - డాయనేపరమార్థమిదినాకాయనేయానందమొదవిన॥
—(చుండూరురాఘవయ్యగారిశిష్యులు రంగమ్మగారుజెప్పిన కృతులు)—

౧౩౦—రాగం కాంభోది త్రిపుటతాళం.

ప ల్ల వి.

ద్వారకపురమందుఘోరనై వెలింగేటిరాఘవేంద్రా ।

అ ను ప ల్ల వి.

దారిజూపినన్నుదరిజేర్చరతండ్రిరాఘవేంద్రా ॥

చ ర ణ ము లు.

మోహపాశములమోసపోయిమునిగితిరాఘవేంద్రా । మోహ
పాశమూలుమొదలంటద్రుంచర రాఘవేంద్రా ॥౧॥ సంసారమునజిక్కి
చాలకష్టించేనురాఘవేంద్రా । కంసవిభంజనకరుణనాపైనుంచు రాఘ
వేంద్రా ॥౨॥ కుదురుజేసినమనసుకూడుండమంటెనురాఘవేంద్రా । పా
దలుచుదుర్గుణభావమూలదిరుగురాఘవేంద్రా ॥౩॥ నీరజనేత్రుడ నీరూ
పుగనుపెట్టురాఘవేంద్రా । కరుణదయానిధేకాచిరక్షించవె రాఘవేం
ద్రా ॥౪॥ సారములేనిసంసారమీదలేనురాఘవేంద్రా । హంసరూప న
న్నుఆదరించవయ్యరాఘవేంద్రా ॥౫॥ అల్పభావములుఆరువర్గమ్ములురా

